సూర్య 18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం | 13 ఆగస్టు 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 293

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం బహుల చవితి ఉ.8.16 వరకు, ఉత్తరాభాద్ర మ.1.05 వరకు వర్జ్యం రా.12.23 నుంచి 1.54 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.40 నుంచి 12.31 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- 368 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్, 80,235 వద్ద ముగింపు
- 97 పాయింట్లు పడిపోయి 24,487 వద్ద స్థిరపడిన నిఫ్టీ
- ద్రవ్యోల్బణం భయాలు

## హెచ్1బీ వీసా నిబంధనలు కఠినం!



6లో

- రెన్యూవల్ కోసం సొంత దేశానికి వెళ్లాల్సిందే
- సిలికాన్ వ్యాలీ కంపెనీలపైనా తీవ్ర ప్రభావం

హెచ్1బీ సహా నాన్- ఇమ్మిగ్రెంట్ వీసాలపై అమెరికాలో ఉంటున్న వారు.. రెన్యూవల్ కోసం ఇప్పుడు తిరిగి సొంత దేశాలకు వెళ్లాల్సిందే! అక్కడ పర్సనల్ ఇంటర్వ్యూకు హాజరవ్వాలి.



# ఏపీలో కొత్త సెమీ కండక్టర్

- ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల్లో ఏర్పాటు
- రూ. 4,594 కోట్ల పెట్టుబడితో నాలుగు కొత్త ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం
- భారతదేశ సాంకేతిక సామర్థ్యాన్ని పెంచి, ఉపాధిని సృష్టించడమే లక్ష్యం
- డిజిటల్ ఇండియాను మరింత బలోపేతం చేసే దిశగా కృషి
- కేంద్ర కేబినెట్ వివరాలు వెల్లడించిన కేంద్ర సమాచార, ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్



6లో

దేశంలో సెమీకండక్టర్ తయారీని ప్రోత్సహించడానికి కేంద్ర మంత్రివర్గం ఒక పెద్ద ముందడుగు వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో నాలుగు కొత్త ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ తోపాటు ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల్లో ఏర్పాటు చేయనుంది.

## పౌరసత్వానికి ఆధార్ చెల్లదు

- దానిని పరిగణనలో తీసుకోలేమన్న ఈసీ వ్యాఖ్యలు సహేతుకం
- ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టే అధికారం ఈసీఐ ఉందా? అని నిర్ణయించాలి
- అలాంటి అధికారం లేనట్టయితే ఈ అంశం ఇక్కడితో ముగుస్తుంది
- ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియపై ఎలాంటి అభ్యంతరాలుండాల్సిన అవసరంలేదు
- సుప్రీం జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు

ఆధార్ సేవలను కీలకమైన గుర్తింపు డాక్యుమెంట్గానే పరిగణనలోకి తీసుకుంటున్నామని, భారతదేశ పౌరసత్వానికి అది కచ్చితమైన ప్రూఫ్ కాదని, సరైన వెరిఫికేషన్ తప్పనిసరని ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న వైఖరిని సుప్రీంకోర్టు సమర్థించింది. బిహార్ ప్రత్యేక సమగ్ర సవరణ కు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది.





6లో

## శిక్ష పూర్తయిన ఖైదీలను వెంటనే విడుదల చేయండి

- రాష్ట్రాలకు సుప్రీం కీలక ఆదేశాలు
- శిక్షా కాలం పూర్తయినా ఇంకా శిక్ష అనుభవిస్తున్న జీవిత ఖైదీలు
- ఇలానే కొనసాగితే దోషి జైల్లోనే మరణిస్తారన్న సర్వోన్నత న్యాయస్థానం

వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిర్ణీత శిక్ష వ్యవధిని పూర్తి చేసుకున్న ఖైదీలను వెంటనే విడిచిపెట్టాలని మంగళవారం పేర్కొంది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. శిక్షాకాలం పూర్తి చేసుకున్న ఖైదీలు ఇంకా జైల్లోనే ఉండటంపై సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది.



6లో

## బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఉగ్ర సంస్థ

- అధికారికంగా ప్రకటించిన అగ్రరాజ్యం అమెరికా
- దాని అనుబంధ సంస్థ 'ది మజీద్ బ్రిగేడ్'



6లో

## భారత్ దౌత్యవేత్తలకు గ్యాస్, వాటర్ కట్!

కఠినంగా వ్యవహరించాలని పాక్ ప్రభుత్వ నిర్ణయం



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# రికార్డు టైమ్‌లో రాజధాని నిర్మాణాలు

- బెస్ట్ లివబుల్ సిటీగా అమరావతి
- రియల్ టైమ్‌లో రాజధాని పనుల పర్యవేక్షణ
- గత ప్రభుత్వంలో నిర్మాణాలకు తెచ్చిన ఇసుకను కూడా ఎత్తుకెళ్లారని కాంట్రాక్టర్ల ఫిర్యాదు
- రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

రికార్డు టైమ్‌లో రాజధాని అమరావతి నిర్మాణ పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువు కంటే ఆరు నెలల ముందే పనుల్ని పూర్తి చేసి నగర నిర్మాణం పూర్తవ్వాలని సూచించారు.



2లో

## స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష పాత్రపై పోటీలు



- రాష్ట్రంలోని 10వ తరగతి ఉర్దూ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు
- 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 13,14తేదీలలో నిర్వహణకు ఏర్పాట్లు
- రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

వివరాలు-3లో

## ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ

- ఆగష్టు 15 నుండి ఏపీ సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం
- ప్లాస్టిక్‌కు బదులుగా స్టెయిన్ లెస్ స్టీల్, గాజు గ్లాసులు ద్వారా తాగునీరు
- 18 నుండి ఏపీ సచివాలయంలో గాజు, స్టీల్ బాటిళ్లతోనే తాగునీరు : సీఎస్

రాష్ట్రాన్ని2026 జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యంగా నిర్ణయించారు.అందుకు అనుగుణంగా ఈనెల 15వ తేదీన నుండి ఎపి సచివాలయంలో " సే నో సింగిల్ యూజ్ ప్లాస్టిక్" అనే నినాదంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.



3లో

## నూతన హస్టల్స్ నిర్మాణాలకు రూ.300 కోట్లు

- సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హస్టల్స్‌లో వినూత్న మార్పులు తీసుకువస్తున్నాము
- హస్టల్స్ మెనూలో నాణ్యమైన బియ్యం అందజేత
- సాంఘిక సంక్షేమ వసతి గృహాలపై తల్లితండ్రుల్లో నమ్మకం పెంచుతాం



3లో

సాంఘిక శాఖలో వినూత్న మార్పులు తీసుకువస్తున్నామని, హస్టల్స్ లో తమ పిల్లలను చేర్పించే విద్యార్థుల తల్లితండ్రుల్లో భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని సాంఘిక సంక్షేమ, వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్ సంక్షేమం, సచివాలయం, గ్రామ వాలంటీర్ల వ్యవహారాల శాఖామాత్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

## అంతా ఇంతే!





నాయకులకు పంద్రాగస్టు కానుక సార్

## సీఎం షెడ్యూల్ ప్రకారమే పోలవరం పనులు



- 500 మీటర్లు పూర్తి అయిన గ్యాప్-2 డయాఫ్రం వాల్ నిర్మాణం
- మూడు ట్రెంచ్ కట్టర్లు, గ్రాబర్లతో పనులు
- 2025 డిసెంబర్‌కి పూర్తి చేసేలా జరుగుతొన్న పనులు
- మంత్రి నిమ్మల

వివరాలు-2లో

# జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

- పులివెందులలో హైటెన్షన్, పలు చోట్ల స్వల్ప ఘర్షణలు
- తెల్లవారు జామునే కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అరెస్టు
- ఎర్రగుంట్లకు తరలింపు, అడ్డుకున్న వైసీపీ శ్రేణులు
- ఒంటిమిట్టలోను టీడీపీ - వైసీపీ మధ్య దాడులు
- పోలింగ్ సరళిని పరిశీలించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

చెదురుముదురు ఘటనలు మినహా కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.







3లో

## మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి సిద్ధం



2లో

- ఆగస్ట్ 15న ప్రారంభించనున్న సీఎం
- రద్దీ నిర్వహణ, మర్యాదపూర్వక ప్రవర్తన, భద్రత ముఖ్యం
- ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడండి
- ఆటో డ్రైవర్లకు సాయంపైనా సమగ్ర అధ్యయనం
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



# సీఎంకు కానుక ఇస్తున్నాం! : రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

కడప సూర్య ప్రతినిధి: ఉమ్మడి కడప జిల్లాలో పోలింగ్ జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసి స్థానాలను టిడిపి కైవసం చేసుకుంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం కడప హోటల్ మానస ఇన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికల ఇన్చార్జిగా తనను నియమించారని పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని తాము ప్రజలను కోరామని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలం తెలంగాణకు వెళితే, ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. రెండు జెడ్పీటిసి స్థానాలు గెలిచి సీఎంకు కానుకగా ఇస్తామని పేర్కొన్నారు. కొన్ని మీడియా ఛానళ్లలో మంత్రి రౌడీయిజం చేస్తున్నాడని ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. టిడిపి కార్యకర్తకు ఆపద వస్తే పార్టీ తరఫున తాము ఆదుకుంటామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఉంది కాబట్టే వైసిపి అభ్యర్థులు నామినేషన్ వేశారని గుర్తుపెట్టుకోవాలన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో మూడు కోట్లకు పైగా ఓటు హక్కు ఉన్న స్థానాలను ప్రత్యర్థులను భయపెట్టి ఏకగ్రీవం చేశారని, ప్రస్తుతం 35 వేల ఓట్లు ఉన్న స్థానానికి మాత్రమే ఇక్కడ ఎన్నికలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఎవరి హయాంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారో దీనిని బట్టి స్పష్టమవుతుందని తెలిపారు. అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయించలేదని చెప్పారు. ప్రేమ, అనురాగాలతో ఓటు అడిగాము తప్ప, ఎక్కడ రాజి, లాలూచీ తాము పడలేదని పేర్కొన్నారు.

# రికార్డు టైమ్‌లో రాజధాని నిర్మాణాలు

**● బెస్ట్ లివబుల్ సిటీగా అమరావతి ● రియల్ టైమ్‌లో రాజధాని పనుల పర్యవేక్షణ ● ప్లాట్ల బదిలీలపై రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చూడండి ● గత ప్రభుత్వంలో నిర్మాణాలకు తెచ్చిన ఇసుకను కూడా ఎత్తుకెళ్లారని కాంట్రాక్టర్ల ఫిర్యాదు ● రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రికార్డు టైమ్ లో రాజధాని అమరావతి నిర్మాణ పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువు కంటే ఆరు నెలల ముందే పనుల్ని పూర్తి చేసి నగర నిర్మాణం పూర్తవ్వాలని సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాజధాని నిర్మాణ పనుల పురోగతి సహా, వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు తదితర అంశాలపై ముఖ్యమంత్రి సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి పి.నారాయణ, పురపాలక, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో పాటు రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టు సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచంలో అత్యుత్తమ నివాస నగరంగా అమరావతి నిర్మాణం జరగాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానిలో ఎల్పీఎస్ లే అవుట్లలో అభివృద్ధి పనుల పురోగతి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఉద్యోగులు, న్యాయమూర్తుల నివాస భవనాలు, రహదారులు, డక్ట్ లు లాంటి ట్రంక్ ఇన్ఫ్రా, వరద నియంత్రణ పనులు జరుగుతున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాజధానిలో ప్రస్తుతం ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని 74 పనులు ప్రారంభమయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. కాంట్రాక్టు సంస్థలు ఆయా పనుల్ని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చి చెప్పారు. రాజధానిలో చేపడుతున్న నిర్మాణ పనుల ప్రగతి ప్రజలకు కనిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతీ నెలా అమరావతి పనుల పురోగతిపై సమీక్ష చేస్తానని సీఎం అన్నారు. సమయం ప్రకారం పనులు పూర్తి కాకపోతే ఎందుకు కాలేదన్న అంశంపై సదరు కాంట్రాక్టు సంస్థతో పాటు అధికారులు కూడా బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. దీంతో పాటు రియల్ టైమ్ లో పనుల పురోగతిని కూడా పర్యవేక్షిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఆటో పైలట్ మోడ్ లో పనులు జరగాలని సూచించారు.

**రైతులకు ఇబ్బంది లేని రీతిలో ప్లాట్ల బదిలీ**

రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో రైతుల విజ్ఞప్తులను పరిశీలించి మాస్టర్ ప్లాన్ కూడా ప్రభావితం కాకుండా ఆయా సమస్యల్ని పరిష్కరించాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ వారం రోజుల్లోగా ఈ అంశాన్ని కొలిక్కి తెస్తామని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని పనులు జరగక పోవటంతో నిర్మాణానికి తెచ్చిన ఇనుము, సామాగ్రి తుప్పు పట్టి పోయిందని కాంట్రాక్టర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నిర్మాణం కోసం సేకరించిన ఇసుక నిల్వల్ని కూడా గత పాలకులు ఎత్తుకెళ్లారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ఇసుకను భర్తీ చేయాల్సిందిగా మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

**భూములిచ్చిన సంస్థలకు వేగంగా అనుమతులు**

రాజధాని అమరావతిలో కార్యాలయాల నిర్మాణాలు చేపట్టనున్న వివిధ సంస్థలకు వేగంగా అనుమతులు ఇవ్వాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. బిట్స్ పిలానీ, ఎక్స్ ఎల్ఆర్ఐ తదితర సంస్థలకు త్వరితగతిన భూమిని కేటాయించాలని సూచించారు. అలాగే ఇప్పటి వరకూ రాజధాని ప్రాంతంలో భూములిచ్చిన 72 సంస్థలు ఏమేరకు నిర్మాణాలు చేపడుతున్నాయో నిరంతరం పర్యవేక్షించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సంస్థలకు స్థలం ఇచ్చేస్తేనే పని పూర్తి కాదని వీటికి అనుసంధానంగా పెట్టుబడులు, వెంచర్లు కూడా రావాలన్నారు. ఒక్కో ఇటుకా పేరిస్తేనే రాజధాని నిర్మాణం పూర్తి అవుతుందని సీఎం అన్నారు. రాజధాని నగరంలో పెట్టుబడులతో పాటు నగరాభివృద్ధి కూడా జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. పెద్ద ప్రాజెక్టులను సీబీఎన్ మాత్రమే సమర్ధంగా చేయగలుగుతారని ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీ కూడా చెప్పారని.. ఈ క్రెడిబిలిటికి నష్టం కలగకుండా చూడాలన్నారు. అమరావతిలో స్పోర్ట్ సిటీ, పర్యాటక ప్రాజెక్టులు, ఎయిర్ పోర్ట్, బయోటెక్నాలజీ, విద్యాసంస్థలు, ఆస్పత్రులు ఇలా వివిధ రంగాల్లో పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు.

**ఎకానమీ, ఎంప్లాయిబిలిటీ, లివబులిటీ లక్ష్యం**

కేవలం భవనాల అభివృద్ధితో మాత్రమే రాజధాని నగరం పూర్తి కాదని ఆర్థిక కార్యకలాపాలు కూడా పెద్ద ఎత్తున రావాల్సి ఉందని తెలిపారు. నిర్మాణాలను పూర్తి చేసి రాజధాని నగరంగా విజిబిలిటీ వస్తే పెట్టుబడిదారులు వచ్చి ఆర్థికంగా పరిపుష్టం అవుతుందన్నారు.

తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగటంతో పాటు నివాస యోగ్యమైన నగరంగా అమరావతి మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నాలెడ్జి ఎకానమీ, స్టార్టప్స్ లాంటి ఎకో సిస్టం కూడా రాజధాని నగరంలో కల్పించాలని సూచించారు. దేశంలోని అత్యుత్తమ పది రియల్ ఎస్టేట్ కంపెనీలను కూడా ఆహ్వానించి ఇక్కడ ప్రాజెక్టులు చేపట్టేందుకు అవకాశం కల్పించాలని సీఎం పేర్కొన్నారు.

రాజధాని నగరాన్ని గ్రీన్ ఎనర్జీ కారిడార్ గా మార్చేందుకు ఈవీ వాహనాలను ప్రోత్సహించాలన్నారు. సీడ్ కేపిటల్,క్యాపిటల్ సిటీ, కేపిటల్ ఏరియా ప్రాంతాల్లో గాలి నాణ్యత ఎలా ఉందో కూడా నమోదు చేసి వివరాలు ప్రదర్శించాలని అధికారులకు సూచించారు.

# మహిళల ఉచిత బస్సు ప్రయాణంకి సిద్ధం

**● ఆగస్ట్ 15న ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు ● రద్దీ నిర్వహణ, మర్యాదపూర్వక ప్రవర్తన, భద్రత ముఖ్యం ● ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడండి ● ఆటో డ్రైవర్లకు సాయంపైనా సమగ్ర అధ్యయనం ● అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి ఆదేశం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం స్త్రీశక్తి సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సీఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్థంగా చేయాలని, అందుకు తగ్గట్టు సామర్థ్యం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు పరచాలని సీఎం నిర్దేశించారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు.

**సమస్యలు వెంటనే పరిష్కరించేలా**

ఈపోస్ మిషన్లకు జీపీఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్ధంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలిగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. అవసరమైన చోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటు చేయాలి. ప్యాసింజర్లకు సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్‌లో అందుబాటులో ఉండాలి.

**బ్రేక్ డౌన్‌లు తలెత్తకుండా**

రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఆగస్ట్ 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయ్యిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి ఈనెల 15న మధ్యాహ్నం విజయవాడలోని పండింట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ప్రారంభిస్తారు. మరోవైపు సమీక్షలో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అందించే సాయంపైనా అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో కలిపి... కొత్త పథకం రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు.

# సీఎం రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం పోలవరం పనులు

**● 500 మీటర్లు పూర్తైన గ్యాప్-2 డయాఫ్రం వాల్ నిర్మాణం ● మూడు ట్రెంచ్ కట్టర్లు, గ్రాబర్లతో పనులు ● 2025 డిసెంబర్‌కి పూర్తి చేసేలా జరుగుతొన్న పనులు ● మంత్రి నిమ్మల**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత ప్రభుత్వం వదిలివేసిన పోలవరం ప్రాజెక్టు పనులను గాడిలో పెట్టి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు షెడ్యూల్ విడుదల చేశారని, ఆయన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.తెలిపారు. ప్రాజెక్టు పనుల్లో కీలకమైన గ్యాప్–2 డయా ఫ్రంవాల్ ను 1396 మీటర్ల పొడవున నిర్మించాల్సి ఉండగా మంగళవారం నాటికి 500 మీటర్ల పొడవున నిర్మాణ పనులు పూర్తి చేశామని స్పష్టం చేశారు. మూడు ట్రెంచ్ కట్టర్లు, మూడు గ్రాబర్లతో గ్యాప్–2 డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేసేలా, అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. వరదల సమయంలో సైతం డివాటరింగ్ చేస్తూ శరవేగంగా పనులు జరుగుతున్నాయని, ఎగువ కాఫర్ డ్యాంను బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యాం నిర్మాణ పనులు సైతం 90శాతంకు పైగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదాన్ని చక్క దిద్దామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకొచ్చేలా చురుకుగా పనులు జరుగుతున్నాయని తెలిపారు.

# 31 నామినేటెడ్ పోస్టుల భర్తీ

## ఉత్తర్వులు విడుదల చేసిన ప్రభుత్వం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం మంగళవారం 31 పదవులు భర్తీ చేసింది. ఈ మేరకు జాబితాను విడుదల చేసింది. 31 పదవుల్లో ఓసీలకు – 6, బీసీలకు– 17, ఎస్సిలకు – 4, ఎస్టీలకు– 1, మైనార్టీలకు – 2 పదవులను కేటాయించింది. వాటి వివరాలు ఇవి

**1. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కాస్ట్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆకేపోగు ప్రభాకర్ కొడుమూరు (ఎస్సీ) టిడిపి**

**2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు బల కొట్టయ్య నందిగామ (ఎస్సీ) బహుజన జేఏసీ**

**3. ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ బ్రహ్మం చౌదరి గురజాల టిడిపి**

**4. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ లిమిటెడ్ బుచ్చి రామ్ ప్రసాద్ గుంటూరు వెస్ట్ టిడిపి**

5. ఆంధ్రప్రదేశ్ ముదలియార్ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ సి. ఎస్. త్యాగరాజన్ చిత్తూరు టిడిపి

6. ఆంధ్రప్రదేశ్ బొందిలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డి. విక్రమ్ సింగ్ కర్నూలు టిడిపి

7. హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ (గ్రా) దాసరి శ్రీనివాసులు తిరుపతి బిజెపి

8. ఆంధ్ర ప్రదేశ్ వడ్డీ అభివృద్ధి కార్పొరేషన్ గుంటసల వెంకట లక్ష్మి దెందులూరు జెఎస్పి

9. ఆంధ్ర ప్రదేశ్ ఆరెకటిక / కటిక / ఆరే– సూర్యవంశీ సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం హరికృష్ణరావు హనుమంతకరి తాడిపత్రి టిడిపి

10. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ కమ్మరి పార్వతి పాణ్యం టిడిపి

11. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటి వక్కలిగ, వక్కలిగర, కుంచిటిగ సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం లక్ష్మీనారాయణ మడకశిర (ఎస్సీ) టిడిపి

12. ఆంధ్రప్రదేశ్ నగరాలు సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ మరుపిల్ల తిరుమలేశ్వరరావు విజయవాడ వెస్ట్ టిడిపి

13. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాల – ఏకరి, ఏకిల, వ్యాకుల, ఏకిరి, నాయనివారు, పాలెగారు, తోలగారి, కవలి సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం నాగేశ్వర నాయుడు కందూరి రాయచోటి టిడిపి

14. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్బాష / దుదేకుల కార్పొరేషన్ నాగుల్ మీరా కాసునూరి విజయవాడ వెస్ట్ టిడిపి

15. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురకుల, పొందర సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం నరసింహులు దామోదర నరసన్నపేట టిడిపి

16. ఆంధ్రప్రదేశ్ వికలాంగులు మరియు వృద్ధ పౌరుల సహాయ కార్పొరేషన్ నారాయణ స్వామి రాప్తాడు టిడిపి

17. ఆంధ్రప్రదేశ్ కనీస వేతన సలహా బోర్డు పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి కోవూరు టిడిపి

18. మాంసం అభివృద్ధి కార్పొరేషన్ ప్రకాశ్ నాయుడు సింగనమల () టిడిపి

19. తెలుగు మరియు సంస్కృత అకాడమీ ఆర్. డి. విల్సన్ నెల్లూరు సిటీ బిజెపి

20. ఆంధ్రప్రదేశ్ సగర / ఉప్పర సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఆర్. వెంకటరమణప్ప పెనుకొండ టిడిపి

21. ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ రామనారాయణ రావు ఎరుబోతు విజయవాడ సెంట్రల్ టిడిపి

22. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాళింగ కోమటి/ కాళింగ వైశ్య సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం రమేష్ మొదలవలస ఆమదాలవలస టిడిపి

23. సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ రవి మందలపు రాజమండ్ర సిటీ టిడిపి

24. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక కార్పొరేషన్ రెడ్డి అనంత కుమారి కొత్తపేట టిడిపి

25. ఆంధ్రప్రదేశ్ బెస్తా సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ శ్రీధర్ బొమ్మన సుల్లూరుపేట (ఎస్సీ) టిడిపి

26. ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ షేక్ రియాజ్ ఒంగోలు జెఎస్పి

27. జానపద కళలు సృజనాత్మకత అకాడమీ (శ్రీ వంపూరు గంగులయ్య పాడేరు ఎస్ టీ ) జెఎస్పి

28. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత, లింగబలిజ సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం స్వప్న అనంతపూర్ అర్బన్ టిడిపి

29. ఆంధ్రప్రదేశ్ కృష్ణ బాలిజ / పూసల సహకార ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్ త్రిమూర్తులు గంట భీమవరం టిడిపి

30. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జంగం సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం వి. చంద్రశేఖర్ పీలేరు టిడిపి

31. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం వెంకట రత్నాజీ పొత్తూరు శృంగవరపుకోట టిడిపి

## ప్రజా సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : క్షేత్ర స్థాయి ప్రజల నుంచి వచ్చే సమస్యలు, వినతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టు బడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.. నేటి మధ్యాహ్నం బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రత్యక్షంగా స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి ఆయా సమస్యలకు పరిష్కరించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సంతోషం వ్యక్తమైంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## సీఎంని కలిసిన ఎంఎల్సీ సోము వీర్రాజు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిసి, తూర్పు గోదావరి జిల్లాలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలో నీటి పారుదల సదుపాయాల మెరుగుదల, జాతీయ రహదారుల విస్తరణ, పర్యాటక రంగ అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల అభివృద్ధి, అలాగే గండి పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధి వంటి అంశాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లారు. సమావేశం అనంతరం ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు గండి పోచమ్మ తల్లి చిత్ర పటాన్ని అందజేశారు.

## విద్యుత్ లేని ఊరు నుంచి వచ్చాను విద్యుత్ సంస్కరణలు తెచ్చాను



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విద్యుత్ లేని ఊరు నుంచి వచ్చాను.. ఉమ్మడి రాష్ట్రంలోనే విద్యుత్ సంస్కరణలు తెచ్చానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. నిత్య విద్యార్థిగా ఉంటూ.. అభివృద్ధి గురించి నిరంతరం ఆలోచించడం వల్లే ఇది సాధ్యమైందని ముఖ్యమంత్రి వివరించారు. నియోజకవర్గాల వారీ సమగ్రాభివృద్ధిపై దృష్టి సారించిన ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి పీజీ చేసిన ఒక యంగ్ ప్రొఫెషనల్ ను నియమించింది. స్వర్ణాంధ్ర విజన్–2047లో భాగంగా రూపొందించిన నియోజకవర్గాల వారీ విజన్ డాక్యుమెంట్లకు అనుగుణంగా పనిచేసేందుకు నియమితులైన ఈ యంగ్ ప్రొఫెషనల్స్ కు ప్రణాళిక శాఖ వారం రోజుల పాటు శిక్షణ ఇచ్చింది. మంగళవారం సచివాలయంలోని ఐదో బ్లాకులో శిక్షణ ముగించుకున్న యంగ్ ప్రొఫెషనల్స్ తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో యంగ్ ప్రొఫెషనల్స్ కు సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..నియోజకవర్గానికో యంగ్ ప్రొఫెషనల్ నియమించడం కొత్త విధానం. నేను తొలిసారి సీఎం కాగానే ప్రాధాన్యతాంశాలను గుర్తించి.. దానికి అనుగుణంగా ప్లానింగ్ చేసుకున్నాను. యంగ్ ప్రొఫెషనల్స్ కూడా వారికి కేటాయించిన నియోజకవర్గాల అభివృద్ధికి ప్రాధాన్యతాంశాలను గుర్తించాలి. స్థానికంగా ఉండే ఎమ్మెల్యే సహా మిగిలిన వారితో సంప్రదింపులు జరిపి నియోజకవర్గాల అభివృద్ధికి కచ్చితంగా ప్లానింగ్ చేసుకోవాలి. నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికకు అనుగుణంగా పనిచేస్తే... సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజలకు ఏది మంచిదో చెప్పాలి.. సరైన విధానాలు అవలంభించకపోతే ఎలాంటి పరిణామాలు వస్తాయో ప్రజలకు యంగ్ ప్రొఫెషనల్స్ వివరించాలి. ఎక్కడెక్కడ ఏయే సమస్యలు వస్తాయనే అంశంపైనా ముందుగా అంచనాలు వేయగలగాలి. ఈ ఏడాది వర్షపాతం చాలా తక్కువగా ఉంది.. అయినా ముందు చూపుతో నీటిని సద్వినియోగం చేసుకుని రిజర్వాయర్లను నింపాం. రికార్డు సమయంలో హంద్రీ–నీవా కాల్వల వెడల్పు పనులు పూర్తి చేసి.. నీటిని విడుదల చేశాం. ఫలితంగా రాయలసీమ సహా అన్ని ప్రాజెక్టుల్లో నీళ్లు సమృద్ధిగా ఉన్నాయి. రాష్ట్రంలోని మొత్తం ప్రాజెక్టులకున్న కెపాసిటీలో 80 శాతం మేర నీటిని నిల్వ చేసుకోగలిగాం. దీని వల్ల భూగర్భ జలాలు పెరిగాయి. అని సీఎం చెప్పారు.

**నియోజకవర్గ బలాలను గుర్తించండి**

ప్రతి నియోజకవర్గానికీ ఓ బలం ఉంటుంది. అభివృద్ధికి దోహదపడే సహజ వనరులు ఉంటాయి. అలాంటి వాటిని యంగ్ ప్రొఫెషనల్స్ గుర్తించి.. అధ్యయనం చేయాలి. ఆ వనరుల ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కావాల్సిన చర్యలన్నీ మేం చేపడుతున్నాం. రాష్ట్రంలోని రోడ్ల నిర్మాణం కోసం పెద్ద ఎత్తున ఖర్చు పెడుతున్నాం.. పాత్ హోల్స్ నిమిత్తమే రూ.1000 కోట్లు ఖర్చు పెట్టాం. జాతీయ రహదారులను పెద్ద ఎత్తున నిర్మిస్తున్నాం.. ఏపీలో రోడ్లు అమెరికా స్థాయిలో ఉంటాయని నితిన్ గడ్కరీ కూడా చెప్పారు. విద్యుత్ రంగంలో గ్రీన్ ఎనర్జీకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. టెక్నాలజీని అన్ని రంగాల్లో వినియోగించుకుంటున్నాం. రాష్ట్ర సమగ్ర, సుస్థిరాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం. ఇలా జరుగుతున్న అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలను యంగ్ ప్రొఫెషనల్స్ నిరంతరం చూసుకుంటూ ఉండాలి. యంగ్ ప్రొఫెషనల్సుకు ఇదో అద్భుతమైన అవకాశం.. మంచి అనుభవం కూడా వస్తుంది. ఇన్నాళ్లు సీఎంగా పని చేసిన నాకు ఎంత అనుభవం వచ్చిందో... మీకూ అంతే అనుభవం వస్తుంది. యంగ్ ప్రొఫెషనల్స్ గా విధులు చేరాక.. ఇబ్బందులూ ఎదురవుతాయి.. ప్రజాప్రతినిధులను అధికారులను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. సరైన సమాచారం మీ దగ్గర లేకుంటే.. మిమ్మల్ని పరిగణనలోకి తీసుకోరు. అందుకే ప్రతి అంశాన్ని అధ్యయనం చేయండి.. అప్డేట్ అవ్వండి. మిమ్మల్ని మీరు నిరూపించుకునేందుకు... అభివృద్ధి కోసం మీరు చేసే ఆలోచనలను అమలు చేయడానికి ఆకాశమే హద్దు అని యంగ్ ప్రొఫెషనల్స్ గుర్తించాలి. అని ముఖ్యమంత్రి అన్నారు.

**మనసు పెట్టి పని చేయండి... విజయం మీతోనే ఉంటుంది**

ప్రతి ఒక్కరూ నిత్య విద్యార్థిగా ఉండాలి. వినూత్నంగా ఆలోచనలు చేయాలి. ఏదో ఉద్యోగం మాదిరిగా విధులు నిర్వహించవద్దు. మనసు పెట్టి పనిచేస్తే మీకూ ఉపయోగం... నియోజకవర్గానికి ఉపయోగం. 1995లో సంస్కరణలు వచ్చినప్పుడు నేర్చుకుని.. తెలుసుకుని.. అధ్యయనం చేసి.. మనకు అన్వయించుకున్నాం కాబట్టే అభివృద్ధి సాధించగలిగాం.

## ఆశా వర్కర్లకు వరాలు ప్రకటించిన ప్రభుత్వం

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : ఆశా వర్కర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం మంగళవారం మూడు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు కూడా జారీ చేసింది. పూర్తి జీతంతో ప్రసూతి సెలవులు ప్రకటించారు మొదటి రెండు ప్రసవాల కోసం 180 రోజులు (6 నెలలు) పూర్తి జీతంతో ప్రసూతి సెలవులు ఇస్తారు. వయోపరిమితి కూడా పెంచారు. ఆశా వర్కర్ గా పనిచేయడానికి గరిష్ట వయసు 62 సంవత్సరాలు గా నిర్ణయించారు. గ్రాచ్యుటీ (సేవా విరమణ చెల్లింపు) కూడా ప్రకటించారు. సంవత్సరానికి నెలవారీ గౌరవ వేతనం 50% అంటే ₹5,000 చెల్లిస్తారు. గరిష్టంగా మొత్తంరూ.1,50 లక్షల వరకు ఇస్తారు. ఇది రిటైర్మెంట్ తరువాత ఆర్థిక భద్రత అందించడమే లక్ష్యం. అని ప్రభుత్వం ప్రకటించింది.



## బీజేపీ ఎన్నికల కమిషన్ ఏజెంట్‌గా మారింది

● బీజేపీపై ధ్వజమెత్తిన పీసిసి అధ్యక్షురాలు షర్మిల
● ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు అది గుర్తించాలి

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : సమానత్వం ప్రస్ఫుటంగా కనిపించేది ఒక ఓటు విషయంలోనే అని ఏపీ సి సి వైయస్ షర్మిలా రెడ్డి అన్నారు. మంగళవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఒక పూట కూడా తిండి దొరకని పేదవాడికైనా, లక్షల కోట్లు ఉన్న ధనవంతుడికైనా ఓటు దగ్గర సమానమే అన్నారు రాజ్యాంగం మనకిచ్చిన వజ్రాయుధం లాంటి పవిత్రమైన ఓటు బీజేపీ అధికార దాహానికి దుర్వినియోగం అవుతోందని చెప్పారు దొంగ ఓట్ల చేరికతో వ్యవస్థ భ్రష్టుపట్టింది. దొడ్డిదారిలో బీజేపీ గెలుపు కోసం ఎన్నికల కమిషన్ నే కలుషితం చేసిందన్నారు ప్రజాస్వామ్యానికి కాపు కాయాల్సిన ఈసీ.. మోడీ కాపు కాస్తోంది. ఎన్నికల కమిషన్ తీరు చూస్తే మేడిపండు చందంగా ఉంది. స్వతంత్ర వ్యవస్థ కాస్త బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారింది. ఆర్ఎస్ఎస్ లాంటి అనుబంధ సంస్థల జాబితాలో ఈసీకూడా భాగమైంది అన్నారు. ఇవ్వాళ దేశంలో ఎన్నికల కమిషన్ అంటే "ఎలక్షన్ చోర్ కమిషన్ అని ఆమె ఎద్దేవా చేశారు..మోడీ ఓట్ల దొంగ కాబట్టే ఈ మౌనం. మోడీ కి జీ హుజూర్ అనకపోతే.. రాహుల్ గాంధీ సంధించిన 5 ప్రశ్నలపై ఈసీఎల్ వెంటనే సమాధానం చెప్పాలని ఆమె నిలదీశారు.డిజిటల్ ఓటర్ జాబితా ఎందుకు ఇవ్వడం లేదు అని షర్మిలా రెడ్డి ప్రశ్నించారు -సీసీటీవీ ఆధారాలు ఎందుకు నాశనం చేశారు ? నకిలీ ఓటర్ల జాబితా ఎందుకు తారుమారు అయింది ? ప్రతిపక్ష నేతలను ఎందుకు బెదిరిస్తున్నారు ? అని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు.బీజేపీకి ఎన్నికల సంఘం ఏజెంట్ గా మారిందా ? -ఈసీఎల్ స్వతంత్ర వ్యవస్థే అయితే, ప్రజాస్వామ్యం ఈసీకికి ముఖ్యం అనుకుంటే, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తిన సందేహాలకు బదులు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ ప్రారంభించిన ఓట్ చోర్ క్యాంపెయిన్ ను .ఆంధ్రప్రదేశ్ లో సైతం కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రతి గడపకు చేరుస్తాం అని స్పష్టం చేశారు.ఓట్ల దొంగ మోడీ తీరును, బీజేపీ కోసం అధికార దుర్వినియోగం చేసిన ఎన్నికల కమిషన్ వైఖరిని ఎండగడతాం. అని షర్మిలా రెడ్డి చెప్పారు.



## స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష పాత్ర" పై పోటీలు

● రాష్ట్రంలోని 10వ తరగతి ఉర్దూ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు ● 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 13,14తేదీలలో నిర్వహణకు ఏర్పాట్లు ● రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : "భారత స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష పాత్ర" అనే అంశంపై రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో వ్యాస రచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఆగస్టు 15వ తేదీ 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తున్నట్లు మంగళవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు.

ఏపీ ఉర్దూ అకాడమీ నేతృత్వంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ, విద్యా శాఖల సంయుక్త నిర్వహణలో భారత స్వాతంత్ర పోరాటంలో ఉర్దూ భాష పాత్ర అంశంపై పోటీలను 13,14 వ తేదీలలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా జిల్లాల మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులను నోడల్ అధికారులుగా నియమించి పర్యవేక్షణకు ఏర్పాట్లు చేశామన్నారు.

రాష్ట్ర రెండవ అధికారిక భాష ఉర్దూను ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి మైనారిటీ సంక్షేమ శాఖ అమలు చేస్తున్న కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల నిర్వహణతో భాష అభివృద్ధి చెందడమే కాకుండా, ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులలో దేశభక్తి భావాలు కూడా పెంపొందుతాయని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

కుల, మత, ప్రాంతీయ, భాషా భేదాలకు అతీతంగా నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛను స్వాతంత్రోద్యమంలో భారతీయుల ఐక్యతతో కూడిన పోరాటాలే మనందరికీ స్వతంత్ర ఫలాలను అందించాయన్నారు. ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో ఉర్దూ భాష పాత్ర పై వ్యాసరచన, వక్తృత్వపోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మొదటి, రెండవ, మూడవ బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## ఢిల్లీలో రైల్వే మంత్రి సోమన్నను కలిసిన

ఎమ్మెల్యే దగ్గుపాటి , ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : దేశ రాజధాని ఢిల్లీలో రైల్వే శాఖ మంత్రి సోమన్నను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మంగళవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నగరంలోని రామ్ నగర్, నాయక్ నగర్ రైల్వే క్రాస్ ల వద్ద అండర్ పాస్ బ్రిడ్జి కోసం అభ్యర్థన చేశారు. రామ్ నగర్ బ్రిడ్జిపై ట్రాఫిక్ సమస్య వలన వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నడిచి వెళ్లే వారికి చాలా కష్టతరంగా మారింది అని కేంద్ర మంత్రి కి వారు తెలియజేశారు. నాయక్ నగర్ రైల్వే క్రాస్ వద్ద బ్రిడ్జి లేక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రెండు చోట్ల అండర్ పాస్, బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తే ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. రైల్వే మంత్రి సోమన్నకు పరిస్థితిని వివరించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి.. అన్ని అంశాలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

## హస్టల్స్ నిర్వహణ, నూతన హస్టల్స్ నిర్మాణాలకు రూ. 300 కోట్లు విడుదల

● సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హస్టల్స్‌లో వినూత్న మార్పులు తీసుకువస్తున్నాము ● కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో నూతన హస్టల్ భవన నిర్మాణాలు చేపట్టాము ● ఈ ఏడాది నుంచి పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు కూడా టవల్, బ్లాంకెట్, కార్పెట్ అందిస్తున్నాము ● హస్టల్స్ మెనూలో నాణ్యమైన బియ్యం అందజేత ● సాంఘిక సంక్షేమ వసతి గృహాలపై తల్లితండ్రుల్లో నమ్మకం పెంచుతాం : మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సాంఘిక శాఖలో వినూత్న మార్పులు తీసుకువస్తున్నామని, హస్టల్స్ లో తమ పిల్లలను చేర్పించే విద్యార్థుల తల్లితండ్రుల్లో భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని సాంఘిక సంక్షేమ, వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్ సంక్షేమం, సచివాలయం, గ్రామ వాలంటీర్ల వ్యవహారాల శాఖామాత్యులు డోలా శ్రీ. బాల వీరాంజనేయ స్వామి అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రీజనల్ కాన్ఫరెన్స్ ను మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ వసతి గృహాల మరమత్తుల నిమిత్తం రూ. 143 కోట్లు, నూతనంగా నిర్మించే హస్టల్ భవనాలకు రూ. 100 కోట్లకు పైగా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి దాదాపు రూ. 50 కోట్లు విడుదల చేయడం జరిందన్నారు. మొత్తంగా దాదాపు రూ. 300 కోట్లు హస్టల్స్ కు కేటాయించామని తెలిపారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే వసతుల మెరుగుపై దృష్టి సారించామని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో అహ్లాదకరంగా ఉంటూ చదువు పై దృష్టి నిలిపేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో నూతనంగా హస్టల్ భవనాలు నిర్మాణాలు చేపడుతున్నామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో మెనూలో నాణ్యమైన బియ్యం అందిస్తున్నాము. ఈ ఏడాది నుండి పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు కార్పెట్, టవల్స్, బెడ్ షీట్స్ కూడా అందిస్తున్నామన్నారు. ఇంటర్ లో, పదవ తరగతిలో గణనీయమైన మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించుకున్న విషయం విదితమే అని అన్నారు.

మెరుగైన మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సత్కరించుకోవడం వల్ల విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీతత్వం అలవడటంతో పాటు ఉత్తీర్ణత శాతం పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయికి చేర్చడానికి రీజనల్ వర్క్ షాపు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్ అందిస్తామన్న నమ్మకం తల్లితండ్రుల్లో కల్పించడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. హస్టల్ లో ఉంటున్న విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, మంచి భోజనం ఏర్పాటు చేయాలని, వసతి సౌకర్యాలు బాగుండాలని ఆదేశించారు. రీజనల్ కాన్ఫరెన్స్ ల ఏర్పాటు లో భాగంగా మొదటగా విజయవాడలో, అటుపై విశాఖపట్నం, తిరుపతి లలో కూడా రీజనల్ వర్క్ షాపు లు త్వరలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. వర్క్ షాపులో వార్డెన్లు తెలిపిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సెక్రటరీ ఎంఎం నాయక్, డైరక్టర్ లావణ్య వేణి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్ టీ ఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు చెందిన హస్టల్ వార్డెన్లు, అధికారులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపి

● ఆగష్టు 15 నుండి ఎపి సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం ● "సే నో సింగిల్ యూజ్ ప్లాస్టిక్" నినాదంతో ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు ● ప్లాస్టిక్‌కు బదులుగా స్టెయిన్ లెస్ స్టీల్,గాజు గాసులు ద్వారా తాగునీరు ● ఎపి సచివాలయంలో 4 అర్వో ప్లాంట్లు, 32 బాటిల్ డిస్పెన్సింగ్ యూనిట్లు ఏర్పాటు ● ఈనెల 18 నుండి ఎపి సచివాలయంలో గాజు,స్టీల్ బాటిళ్ళతోనే తాగునీరు ● వచ్చేనెల నుండి సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకై ఇండెంట్ పెటొద్దు

● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని2026 జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యంగా నిర్ణయించారు.అందుకు అనుగుణంగా ఈనెల 15వ తేదీన నుండి ఎపి సచివాలయంలో " సే నో సింగిల్ యూజ్ ప్లాస్టిక్" అనే నినాదంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి మరీ ముఖ్యంగా మానవాళికి కలుగుతున్న నష్టం వర్ణణాతీతం.ఈనేపధ్యంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టడం జరిగింది.దానిలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన రాష్ట్ర సచివాలయం నుండే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధానికి శ్రీకారం చుట్టడం ద్వారా రాష్ట్రానికే ఆదర్శంగా నిలవనుంది.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వివిధ శాఖల కార్యదర్శులతో సమావేశమై ఆగష్టు 15 నుండి ఎపి సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కార్యదర్శులతో విస్తృతంగా చర్చించారు.ముఖ్యంగా పర్యావరణానికి హాని కలిగిస్తున్న ఒకసారి వాడి పడేసే వస్తువులకు సంబంధించి వివిధ క్యారీ బ్యాగులు,ప్లాస్టిక్ మం చినీటి సీసాలు,గ్లాసులు,ప్లేట్లు,కప్పులు,స్పూన్లు,పోర్కులు, ఫినాయిల్ సీసాలు,డబ్బాలు తదితర వస్తువులను పూర్తిగా నిషేధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సిఎస్ విజయానంద్ కార్యదర్శులతో చర్చించారు.

ఆగష్టు 15 నుండి రాష్ట్ర సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధ కార్యక్రమాన్ని సిఆర్డిఏ,మెప్మా,స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్ర విభాగాలు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా అమలు జరిగేలా చూడాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.ఈనెల 18 నుండి ఎపి సచివాలయంలో గాజు గ్లాసులు,స్టెయిన్ లెస్ స్టీల్ బాటిళ్ళనే మంచినీరు తాగేందుకు వినియోగించాలని అన్ని శాఖల అధికారులు,ఉద్యోగులకు ఆయన స్పష్టం చేశారు.అన్ని శాఖల కార్యదర్శులతోపాటు ఆయా శాఖాధిపతులు కూడా వారి సిబ్బందికి సింగిల్ యూజ్ ప్లాస్టిస్ నిషేధంపై తగిన ఆదేశాలు జారీ చేసి సక్రమంగా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.రాష్ట్ర సచివాలయంలో పనిచేసే అధికారులు, ఉద్యోగులతోపాటు సందర్శకులు కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్నిపాటించాలని చెప్పారు.ఇందుకు సంబంధించి సందర్శకులకు కొద్ది రోజులపాటు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు సిఎస్ విజాయనంద్ సూచించారు.

ఈసమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ రావత్,పిసిబి చైర్మన్ కృష్ణయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.అలాగే ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఆర్పి సిసోడియా,కృష్ణబాబు,సిసిఎల్ఏ జయలక్ష్మి,జిఏడి ముఖ్య కార్యదర్శి ఎంకె మీనా,హెూం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్,ముఖ్య కార్యదర్శి సునీత,సిఆర్డిడిఏ కమీషనర్ కె.కన్నబాబు తదితరులు వర్చువల్ గా పాల్గొన్నారు.

## జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

● పులివెందులలో హైటెన్షన్.. పలు చోట్ల స్వల్ప ఘర్షణలు ● తెల్లవారుజామునే కడప ఎంపీ వైయస్. అవినాష్ రెడ్డి అరెస్టు ● ఎర్రగుంట్లకు తరలింపు.. అడ్డుకున్న వైసీపీ శ్రేణులు ● నల్లపురెడ్డిపల్లి, తుమ్మలపల్లి, కొత్తపల్లిలో ఘర్షణ పోలీసుల కాళ్లు పట్టుకున్న పులివెందుల ఓటర్లు ● ఒంటిమిట్టలోను టీడీపీ - వైసీపీ మధ్య దాడులు పోలింగ్ సరళిని పరిశీలించిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి




కడప సూర్యప్రతినిధి :చెదురుముదురు ఘటనలు మినహా కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గత రెండు రోజులుగా నెలకొన్ని ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. వైసీపీ, టీడీపీ నేతలను ముందస్తు అరెస్టు చేశారు. అదే గ్రామాల్లోని వందల మందిపై బైండవర్ కేసులు నమోదు చేసి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ మంగళవారం ఉదయం 7 గంటలకే ప్రారంభమైంది. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి పులివెందులలో టెన్షన్ వాతావరణం చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఇంటి బయటే ఆయన బైఠాయించగా.. ఈ విషయం తెలిసి అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీగా అక్కడికి చేరుకున్నారు. అవినాష్ అరెస్టును అడ్డుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు వాళ్లనూ లాగి పడేశారు. ఈ క్రమంలో ఆయన ఇంటి ఆవరణలో తీవ్ర ఉద్రికత్తత చోటుచేసుకుంది. ఆపై చెప్పులు కూడా వేసుకోనివ్వకుండా అవినాష్ రెడ్డిని బలవంతంగా పోలీస్ వాహనంలో ఎక్కించారు. అరెస్ట్ సమయంలో అక్కడే ఉన్న మీడియాతో ఆయన మాట్లాడారు.. ఎన్నికలు జరిపే విధానం ఇదేనా?.కేవలం వైఎస్సార్సీపీ ఏజెంట్లను టార్గెట్ చేసి టీడీపీ వాళ్లు దాడులు చేస్తున్నారు. పులివెందులలో టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. తనపై ఎటువంటి పోలీస్ రికార్డు లేదని, కేసులు లేవని ఎందుకు అరెస్టు చేస్తున్నారని ఎమ్మెల్సీ పోలీసులను ప్రశ్నించారు.ఇక ఈ.

కొత్తపల్లిలో రెండు పోలింగ్ బూత్లలో వివాదం చోటుచేసుకుంది. ఈ దాడిలో టీడీపీ వారికి చెందిన కారు ధ్వంసమైంది. ఇలా స్వల్ప ఘటనల మధ్య పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పులివెందుల జడ్పీటీసీ స్థానానికి 11 మంది, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానానికి 11 మంది బరిలో ఉన్నారు. ఈ రెండు స్థానాలను టీడీపీ -వైసీపీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. పులివెందులలో 80 శాతం, ఒంటిమిట్టలో 70 శాతంపైగా పోలింగ్ నమోదైనట్లు తెలుస్తోంది.పోలీసుల కాళ్లు పట్టుకున్న పులివెందుల ఓటర్లు పులివెందుల మండలం కనంపల్లిలో గ్రామస్తులను పోలీసులు అడ్డుకోవడంతో తమను ఓటు వేయనివ్వండంటూ ఓటర్లు పోలీసుల కాళ్లు పట్టుకుంటున్నారు. మమ్మల్ని ఆపకండయ్యా.. మా ఓటు మమ్మల్ని వేయనీయండయ్యా.. అంటూ అభ్యర్థించారు. అయినా పోలీసులు కనికరించలేదు. ఈ క్రమంలో ఇతర గ్రామాల వ్యక్తులు వచ్చి ఓట్లు వేస్తున్నారని.. దగ్గరుండి పోలీసులే రిగ్గింగ్ చేయిస్తున్నారంటూ స్థానికులు మండిపడ్డారు. అదే క్రమంలో తమనూ ఓటేయకుండాఅడ్డుకుంటున్నారంటూ పులివెందుల మండలంలోని నల్లపురెడ్డిపల్లి, కొత్తపల్లి, తుమ్మలపల్లి, యర్రబల్లి వంటి గ్రామాల్లో పలువురు మహిళా ఓటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లలోకి దూరి కొందరు పోలీసులే మమ్మల్ని బెదిరించారు. మీ ఇంట్లో మగవారు ఎటు వెళ్లారు?.. అంటూ గదమాయించారు. మా చేతుల్లోని ఓటర్ స్లిప్పులను లాక్కున్నారు. కర్రలు, రాడ్లతో ఓటర్లను భయపెడుతున్నారు.ఏజెంట్లను పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లనీయడం లేదు" అంటూ హేమంత్రెడ్డి నిప్పులు చెరిగారు.ఒంటిమిట్టలోనూ..ఒంటిమిట్ట మండలం జడ్పీటీసీ పోలింగ్ బూత్ నం.4లో టీడీపీ - వైసీపీ శ్రేణుల మధ్య తీవ్రస్థాయి తోపులాట జరిగింది. అక్కడున్న టీడీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి నల్ల వెంకట సుబ్బయ్య పై దారుణంగా దాడి చేశారు. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. ఎన్నికల ప్రక్రియను భంగపరచడానికి, భయాందోళనలు సృష్టించడానికి వైసీపీ నేతలు ప్రణాళికాబద్ధంగా ఈ దాడి జరిపారని టీడీపీ నేతలు చెప్పారు.

వైసీపీ అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి దౌర్జన్యం చేస్తున్నారని టీడీపీ శ్రేణులు ఆరోపించడంతో మంత్రి మండిపల్లి రాంప్రసాదొడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరుగా ఆయనే పోలింగ్ బూతుల్లోకి వెళ్ళి టీడీపీ ఏజెంట్లకు ధైర్యం చెప్పారు.చింతరాజుపల్లె, కొత్తపల్లి, మంటపంపల్లె, రాచపల్లిలో టీడీపీ -వైసీపీ నేతల మధ్య ఘర్షణలు జరిగాయి. ఏజెంట్లను బయటకు పంపేందుకు ఎవరి ఆధిపత్యం ఉన్నచోట వారు ప్రయత్నించారు. అదేవిధంగా చిన్నకొత్తపల్లి పోలింగ్ కేంద్రంలో రెండు పార్టీ మధ్య గొడవ జరిగింది.

## AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

**అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి**

**"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది.** అయితే, దిగువ సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)** యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 22660001143674, వేల్పుల అరుణ, వేల్పుల ప్రభుదాసు | 27-మార్చి-25 Rs. 4,73,351/- 26-మార్చి-25 నాటికి నాలుగు లక్షల డెబ్బై మూడు వేల మూడు వందల ఒక్క రూపాయలు మాత్రమే | 07-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 105.0 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం యొక్క స్థిరాస్తి మరియు పార్శిల్ యొక్క మొత్తం భాగం, R.S.No.193, Asst.No.498, బేరింగ్ డోర్ నెం.4-496 లో ఉంది. ఇది ఆదివిరావులపాడు గ్రామం, ఆదివిరావులపాడు గ్రామ పంచాయతీ ప్రాంతం, నందిగామ మండలం, నందిగామసబ్-రిజిస్ట్రీ, N.T.R జిల్లా వద్ద ఉంది. దీని సరిహద్దు: **తూర్పు: రోడ్డు, పశ్చిమం: మారం మార్కెనేశ్వర రావు విక్రయించిన దాని నిష్పత్తి, ఉత్తరం: కుమ్మవరపు రాఘవులు నిష్పత్తి, దక్షిణం: వేల్పుల సీతా రాములు ఆస్తి** | | |
| (Loan A/C No.) 22630000023178, పలపాటి ఆంజనేయులు, పలపాటి వెంకట లక్ష్మీ | 18-జూలై-24 Rs. 10,36,184/- 17 జూలై-24 నాటికి పది లక్షల ముప్పై ఆరు వేల నూట ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే | 08-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** నర్సరావుపేట R.D., పల్నాడు జిల్లా, నకరికల్లు మండలం, చల్లగుండ్ల గ్రామపంచాయతీ మరియు ఆరేపల్లి గ్రామం, సర్వే D. No-422/586, అసెస్‌మెంట్ నంబర్-761, డోర్ నంబర్ హో4/161, ఉత్తర ప్రాంతం-104-42 చదరపు పోర్ట్‌లో ఖాళీగా ఉంది. చ.గజాలు. **తూర్పు: వజ్రాల అంజిరెడ్డి ఇల్లు 20 అడుగులు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు 20 అడుగులు, ఉత్తరం: దేవళ్ళ పిచ్చమ్మ ఇల్లు 47 అడుగులు, దక్షిణం: పాలపాటి ఆంజనేయుళ్ల ఇల్లు 47 అడుగులు** | | |
| (Loan A/C No.) 23660000765459, బొక్కా శ్యాం బాబు, బొక్కా నాగ మల్లీశ్వరి | 19-11-2024 Rs. 5,75,936/-23-అక్టోబర్-24 నాటికి ఐదు లక్షల డెబ్బై ఐదు వేల తొమ్మిది వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే | 08-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** పల్నాడు జిల్లా నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట ఉప జిల్లా, నెకరికల్లు మండలంలో చీమలమర్రి గ్రామ పంచాయతీ పరిధిలో, చీమలమర్రి గ్రామంలో S.No.176-F విస్తీర్ణంలో 72-6 చదరపు గజాల స్థలంలో 200 చదరపు అడుగుల ప్లింత్ ప్రాంతంలో RCC పైకప్పు గల డాబా ఇల్లు నిర్మించబడింది. దానికి సంబంధించిన అన్ని అనుబంధాలతో డో.నం.2- 3/1, అసెస్‌మెంట్ నంబర్ 235, అన్ని సంపూర్ణ రిగ్తలతో (తేదీ ప్రకారం గిఫ్ట్ షెడ్యూల్డ్ ఆస్తి మరియు సరిహద్దులు: తూర్పు: పంచాయిత్ రోడ్, పశ్చిమం: చిటిరాల నవీన్ ఆస్తి, ఉత్తరం: కాకి సుకుమార్ ఆస్తి, దక్షిణం: బొక్కా అశోక్ ఆస్తి | | |
| (Loan A/C No.) 22660001023781 & 23660001950473, దేవరకొండ నాగయ్య, దేవరకొండ వెంకటనరసమ్మ | 16-ఆగస్టు-24 Rs. 9,93,973/-13-ఆగస్టు-24 నాటికి తొమ్మిది లక్షల తొంభై మూడు వేల తొమ్మిది వందల డెబ్బై మూడురూపాయలు మాత్రమే | 08-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** నర్సరావుపేట ఆర్.డి. పల్నాడు జిల్లా నర్సరావుపేట ఉపజిల్లా, నెకరికల్లు మండలం కుంకలగుంట గ్రామపంచాయతీ కుంకలగుంట గ్రామకాంతం సర్వే డి. నెం. 389 డోర్ నంబర్ 10-83 అసెస్‌మెంట్ నంబర్ 1883 విస్తీర్ణం 192 చ. గజాలు Rcc ధాబా 618 చ. అడుగులు సరిహద్దు: తూర్పు: పంచాయతీ బజార్ 27 అడుగులు, పశ్చిమం: వర్ల వెంకటేశ్వర్లు భూమి 27 అడుగులు, ఉత్తరం: దేవరకొండ వెంకటస్వామి భూమి 64 అడుగులు, దక్షిణం: మొగిలి చిన్నయ్య భూమి 64 అడుగులు. | | |
| (Loan A/C No.) 23660000593502, ఆవల శ్రీనివాసరావు, ఆవల మెహర్ లత | 03-ఫిబ్రవరి-25 Rs. 7,80,582/- 16-జనవరి-25 నాటికి ఏడు లక్షల ఎనభై వేల ఐదు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే | 08-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** డాక్యుమెంట్ నెం 9346/2019 నరసరావుపేట సరో జిల్లా 01-07-2019 నరసరావుపేట రోడ్డు నరసరావుపేట ఉప జిల్లా నరసరావుపేట మునిసిపల్ ఏరియా బరంపేట వినాయక ఆలయం వెనుక నరసరావుపేట పాత వార్డు నెం 1 కొత్త వార్డు నెం 1 Ts నెం 172/1 బ్లాక్ 1/1 మునిసిపల్ అసెస్‌మెంట్ నంబర్ 1024021154 మునిసిపల్ డోర్ నెం 1-19-85/1 విస్తీర్ణం 48-26 చదరపు గజాల టైల్డ్ ఇల్లు (ప్రస్తుతం RCC ధాబా) మరియు **తూర్పున సరిహద్దు: సి-షెడ్యూల్ అయల ప్రసాద్ ఇల్లు 24 అడుగులు, పశ్చిమం: షేక్ వలి ఇల్లు 26 అడుగులు, ఉత్తరం: షేక్ మస్తానమ్మ ఇల్లు 17-9 అడుగులు, దక్షిణం: మునిసిపల్ రోడ్డు 17 అడుగులు** | | |
| (Loan A/C No.) 24250000004185, ఉప్పు కోటేశ్వర రావు, ఉప్పు కృష్ణవేణి | 07-మార్చి-25 Rs. 16,94,504/- 24-ఫిబ్రవరి-25 నాటికి పదహారు లక్షల తొంభై నాలుగు వేల ఐదు వందల నాలుగు రూపాయలు మాత్రమే | 08-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** పల్నాడు జిల్లా, నరసరావుపేట ఆర్.డి, నరసరావుపేట సరోవరం, నకరికల్లు మండలం, చేజర్ల గ్రామ పంచాయతీ, చేజర్ల గ్రామం సై.నెం. -255-సి, అసెస్‌మెంట్ నెం. -25, డోర్ నెం. -1-13 ఎక్స్‌టెండ్ సైట్ 91.66 చదరపు గజాలు లేదా 76.63 చదరపు మీటర్లు, 600 & 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన నివాస RCC రూఫ్డ్ హౌస్ గ్రౌండ్ & మొదటి అంతస్తు. అన్ని ఫర్నిచర్ మరియు ఫిక్చర్‌లు మరియు ఎలక్ట్రికల్స్‌తో సహా ప్రస్తుతం ఉన్న స్థలం బంధించబడింది **తూర్పు: రోడ్డు 15 అడుగులు, పడమర: రుద్ర నాగేశ్వరరావు ఇంటి ఎగ్జిక్యూట్ సొంత గోడ 15 అడుగులు, ఉత్తరం: నాదెండ్ల నాగమ్మ ఇంటి ఎగ్జిక్యూట్ సొంత గోడ 55 అడుగులు, దక్షిణం: ముప్పిపల్లి కబ్బమ్మ గొట్టం ఎగ్జిక్యూట్ సొంత గోడ 55 అడుగులు.** | | |
| (Loan A/C No.) 22630000027911, బత్తుల కొండల రావు, బత్తుల మంగమ్మ | 24-డిసెంబర్-24 Rs. 7,48,583/- 12-డిసెంబర్-24 నాటికి ఏడు లక్షల నలభై ఎనిమిది వేల ఐదు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే | 08-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** నర్సరావుపేట R.D, నర్సరావుపేట సబ్-జిల్లా, రొంపిచెర్ల మండలం, దాసరిపాలెం కర్లకుంట గ్రామపంచాయతీ, కర్లకుంట గ్రామం, సర్వే D.No.11/1, ఇంటి సంఖ్య:2/11 అసెస్‌మెంట్ నంబర్ : 350, విస్తీర్ణం : 145 -2 చదరపు. గజాల Rcc దాబా సరిహద్దు: **తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: బత్తుల అనాథరావు సైట్ , ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: బత్తుల గురప్ప సైట్** | | |
| (Loan A/C No.) 23660002401731, మహమ్మద్ లతీఫున్నీసా, మహమ్మద్ అబు బకర్ | 29-మార్చి-25 Rs. 8,48,270/- 26-మార్చి-25 నాటికి ఎనిమిది లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల డెబ్బై రూపాయలు మాత్రమే | 09-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** కృష్ణా జిల్లాలో - బంటుమిల్లి SRO — బంటమిల్ల మండలం, మల్లేశ్వరం గ్రామం, R.S.No.163-6, 291 చదరపు గజాల విస్తీర్ణంలో, RCC భవనంతో పాటు అన్ని సౌలభ్య హక్కులతో సరిహద్దులుగా ఉన్నాయి: - **తూర్పు: అబ్దుల్ సత్తార్ నిష్పత్తి, పశ్చిమం: ఖాళీ భూమి, ఉత్తరం: ఈడే కృష్ణ ము స్థలం, దక్షిణం: పంచాయతీ బజార్** | | |
| (Loan A/C No.) 22660001440305, పెయ్యల దుర్గారావు, పెయ్యల సీతా మహా లక్ష్మీ | 16-ఆగస్టు-24 Rs. 6,36,659/- 12-ఆగస్టు-24 నాటికి ఆరు లక్షల ముప్పై ఆరు వేల ఆరు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే | 09-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** కృష్ణా జిల్లా- గుడివాడ SRO - నందివాడ మండలం తమిరిస గ్రామంలో స్థిరాస్తి, ఆర్.ఎస్.నెం.319, 99.66 చదరపు గజాల విస్తీర్ణంలో, అన్ని సౌలభ్య హక్కులు తూర్పున సరిహద్దులుగా ఉన్న BRCC భవనంతో పాటు: పంచాయితీ రోడ్డు, పశ్చిమం: పెయ్యల నాగేశ్వర స్థలం, ఉత్తరం: చర్చి, దక్షిణం: మార్గం | | |
| (Loan A/C No.) 23660000764991, రెడ్డి లక్ష్మణ రావు, రెడ్డి రామ కుమారి | 24-డిసెంబర్-24 Rs. 10,31,860/- 12-డిసెంబర్-24 నాటికి పది లక్షల ముప్పై ఒక్క వేల ఎనిమిది వందల అరవై రూపాయలు మాత్రమే | 09-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివర** కృష్ణ జిల్లా-ముదినేపల్లి సరోవరంలో ఐటెం నంబర్-1 ఉన్న ఆస్తి మొత్తం మరియు పార్శిల్ - ముదినేపల్లి మండలం అల్లూరు గ్రామం, R.S నెం-34, 96.5556 చదరపు గజాల ఆస్తి విస్తీర్ణం. కృష్ణ జిల్లా-ముదినేపల్లి సరోవరంలో ఐటెం నంబర్-2 - ముదినేపల్లి మండలం అల్లూరు గ్రామం, R.S నెం-34, 96.5556 చదరపు గజాల ఆస్తి విస్తీర్ణం. తూర్పు: 1.Cc రోడ్డు మరియు 2-Cc రోడ్డు, పశ్చిమం: 1-రెడ్డి లక్ష్మణరావు భూమి మరియు 2-రెడ్డి లక్ష్మణరావు భూమి, ఉత్తరం: 1-రెడ్డి రంగారావు మరియు 2-రెడ్డి రంగారావు, దక్షిణం: 1-రెడ్డి శరత్ బాబు మరియు ఇతరుల భూమి మరియు 2-రెడ్డి శరత్ బాబు మరియు ఇతరుల భూమి | | |
| (Loan A/C No.) 22660001084954, కురక పద్మా, తురక షడక్ | 21-జనవరి-25 Rs. 5,90,168/- 16-జనవరి-25 నాటికి ఐదు లక్షల తొంభై వేల నూట అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే | 09-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** R.S.No.285/3, Asst.No.606, బేరింగ్ డోర్ నెం.3-212/Bలో 205.0 చ.గజాల స్థలంలో Rcc భవనం యొక్క ఆస్తి పొట్టిపాడు శివారు ఆనందపురం గ్రామం, పొట్టిపాడు గ్రామపంచాయతీ ప్రాంతం, ఉంగుటూరు మండలం, గన్నవరం సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా సరిహద్దులో ఉంది: తూర్పు: మేడేపల్లి విజయమ్మ ఆస్తి, పశ్చిమం: మేడేపల్లి జోజి ఆస్తి, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: సరిహద్దు ఆస్తి ఆశీర్వాదం | | |
| (Loan A/C No.) 23660002166892, దుర్గాప్రసాద్ పరస, పరస రామసీత | 31-జనవరి-25 Rs. 6,71,938/-16-జనవరి-25 నాటికి ఆరు లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే | 09-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** కృష్ణా జిల్లా కంకిపాడు Sro కంకిపాడు మండలం ఏడుపుగల్లు ప్రాంతంలో R S నెం. 410/21లో 50 చ.మీ. యార్డ్‌ల ఆస్తితో పాటుగా ఏసీ రూఫ్డ్ షెడ్‌లో అన్ని సౌలభ్యం హక్కులు ఉంటాయి. తూర్పు: కామేశ్వరరావు ఇల్లు, పడమర: పోగోలు కృష్ణ ఇల్లు మరియు 5 అడుగుల వెడల్పు పరసా దుర్గా ప్రసాద్ మార్గం, ఉత్తరం: ఉప్పల సాంబశివరావు ఇల్లు, దక్షిణం: ఇల్లు పోగోలు ఆంజనేయులు | | |
| (Loan A/C No.) 23660001543480, ఇంటూరి సీతా, ఇంటూరి వెంకటేశ్వర రావు | 03-ఫిబ్రవరి-25 Rs. 6,05,848/- 16-జనవరి-25 నాటికి ఆరు లక్షల ఐదు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే | 09-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** కృష్ణా జిల్లా వుయ్యూరు స్రో తోట్లవల్లూరు మండలం గరికపర్రు పంచాయతీ పరిధిలోని ఆర్.ఎస్.నెం.131/3లో 120 చ.కి. యార్డ్‌ల ఆస్తితో పాటు ఏసీ రూఫ్డ్ హౌస్‌తో పాటు అన్ని సౌలభ్యం హక్కులు ఉన్నాయి. **తూర్పు: ఇంటూరి జనార్దనరావు స్థలం 33.4 అడుగులు, పశ్చిమం: జుజ్జువరపు ధనరాజ్ స్థలం 33.3 అడుగులు, ఉత్తరం: తేళ్ల వెంకటేశ్వరరావు స్థలం 32.3 అడుగులు, దక్షిణం: పంచాయతీ సిమెంట్ రోడ్డు** | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)** ఛార్జీకి లోబడి ఉంటాయి.

సం/-

తేదీ : 12/08/2025 స్థలం : ఆంధ్రప్రదేశ్ అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# ప్రజాభివృద్ధే ప్రజాప్రతినిధుల లక్ష్యం కావాలి!

భారత పార్లమెంట్ సమావేశాలు దేశ ప్రజల ఆశలు, అభివృద్ధి లక్ష్యాలను సాకారం చేసుకునే కీలక వేదిక. ప్రతి సమావేశంలో దేశ అభివృద్ధికి తగి న విధానాలపై చర్చలు, చట్టాల రూపకల్పన జరుగుతుంది. అయితే, ఇటీ వల పార్లమెంట్ సమావేశాల్లో జరుగు తున్న చర్చలపై సమీక్షిస్తే, కొన్ని సమస్యలు స్పష్టమవుతాయి. ముఖ్యంగా ప్రజల జీవితాల ను మెరుగుపరచే విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి అంశాలపై దృష్టి పెట్టకుం డా, రాజకీయ వ్యతిరేకతలతో సంబంధం ఉన్న విషయాలు ఎక్కువగా ప్రాధాన్యం పొందడం జరుగు తోంది. ప్రస్తుతం జరిగిన సమావేశాల్లో ముఖ్యం గా రాహుల్ గాంధీ బిహార్ వోటర్ల సమస్యపై అధిక ప్రాధాన్యం ఇచ్చిన విషయం గమనార్హం. ఈ సమస్యలు ఇప్పటికే ఎన్నికల కమిషన్ (ఈసీ) అనే స్వతంత్ర సంస్థ పరిధిలో ఉన్నాయి. ఈసీ స్వతంత్ర సంస్థగా ప్రభుత్వ, పార్లమెంట్ లతో సంబంధం లేకుండా ఈ బాధ్యతలను నిర్వహిస్తుంది. అందువల్ల, ఈ సమస్యలపై పార్లమెంట్ సమావేశాల్లో ఎక్కువ చర్చ చేయడం సమయ వ్యర్థం మాత్రమే కాకుండా, వ్యవస్థాపక సమయాన్ని ప్రజాభివృద్ధికి ఉపయోగించకుండా వృథా చేయడం అని చెప్పవచ్చు.

దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, ప్రత్యేకించి విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాలపై దేశ నాయకులు మరింత దృష్టిపెట్టాలి. యువతకు నైపుణ్యాల పరిచయం, మంచి విద్యా అవకాశాలు కల్పించడం, అందరికీ సమర్థవంతమైన ఆరోగ్య సేవలు అందించడం, ప్రతి వర్గానికి తగిన ఉద్యోగాలు సృష్టించడం భారత అభివృద్ధికి కీలకం. పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాలపై కేంద్రీకృతంగా చర్చలు జరిపి, వాటికి సంబంధించిన చట్టాలు, విధానాలు వేగంగా అమలు చేయడం దేశ అభివృద్ధికి దోహదపడుతుంది.

రాజకీయ వ్యతిరేకతలు, వ్యక్తిగత అభిప్రాయ వేరుబాట్ల కోసం పార్లమెంట్ సమయాన్ని వృథా చేయడం తగదు. ప్రజల కాలాన్ని, శ్రమను వృథా చేసే ఈ వర్గాల వ్యూహాలు దాని ఫలితంగా సమాజం కూడా నష్టపోతుం ది. ప్రజాభివృద్ధిని ముందు పెట్టిన సమయాన్ని తప్పకుండా వినియోగించి, ఆచరణాత్మక ఫలితాలు సాధించాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యంలో ఉన్న ప్రతి సభ్యుడిపై ఉంటుంది. విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు పునఃరూపకల్పన జరగాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యా, ఆరోగ్య సదుపాయాలు పెంచడం, యువతకు నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా నిరుద్యోగ సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. పార్లమెంట్ నుండి వచ్చే చట్టాలు, పథకాలు ప్రజల జీవితాలను మెరుగుపరచే విధంగా రూపకల్పన చేయబడాలి.

పార్లమెంట్ సమావేశాల్లో సమయ వృథా జరిగే మరో ముఖ్య కారణం పక్షాల మధ్య గందరగోళం, అశాంతి. తరచుగా చర్చలు, ప్రసంగాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేయడమే ప్రధాన లక్ష్యం అయ్యిపోతాయి. ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కీలక సమస్యలు తక్కువ ప్రాధాన్యం పొందుతూ, రాజకీయ వ్యతిరేకతల పోరాటాలకు వేదికగా మారిపోతాయి. దీనివల్ల చట్టాల ఆమోదం ఆలస్యం అవుతుంది, దేశ అభివృద్ధి రేఖాపై నెమ్మదిగా కదలుతుంది. పార్లమెంట్ సమావేశాల్లో సమయాన్ని వృథా చేయడం వల్ల ప్రజలలో కూడా నిరాశ పెరుగుతుంది. ప్రజలు తమ ప్రతినిధులు తమ సమస్యలకు పరిష్కారాలు కనుగొనలేదనే భావన ఏర్పడుతుంది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని తగ్గిస్తుంది. ప్రజలు రాజకీయ వ్యవస్థలో దూరంగా పెరుగుతారు, రాజకీయ చురుకుదనం తగ్గిపోతుంది. ఇకపోతే, సమయం వృథా కాకుండా, పార్లమెంట్ సమావేశాలు ప్రజల అభివృద్ధి రంగాలపై దృష్టి పెట్టితేనే దేశం సుదీర్ఘ కాలం ఉజ్వల భవిష్యత్తును ఏర్పరుస్తుంది. విద్యా రంగంలో నూతన నైపుణ్య శిక్షణా విధానాలు, ఆరోగ్య రంగంలో ప్రాథమిక సేవల పటిష్టీకరణ, ఉపాధి రంగంలో కొత్త అవకాశాల సృష్టి వంటి అంశాలు చర్చింపబడాలి. ఈ విధంగా, దేశంలో సామాజిక న్యాయం, ఆర్థిక సమతుల్యత సాధించవచ్చు.

ప్రస్తుతం రాజకీయ సమస్యలపై సమయం వృథా కావటం వల్ల సామాజిక సమస్యలు, ఆర్థిక అసమతుల్యతలు పెరుగుతున్నాయి. దారిద్ర్యం, విద్యా సమస్యలు పరిష్కార దిశలో వెళ్ళడం ఆలస్యం అవుతుంది. ఇది దేశ సామర్థ్యాన్ని తగ్గించి, అంతర్జాతీయ రంగంలో మన స్థానాన్ని ప్రభావితం చేస్తుంది. ఇవి తగ్గించేందుకు పార్లమెంట్ సభ్యులు తమ విధులకు మరింత కట్టుబడి, వ్యవహారాలలో నిర్మాణాత్మక దృష్టితో పాల్గొనాలి. రాజకీయ వివాదాలను పక్కన పెట్టి, ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యం చేసుకోవాలి. చట్టాలను సమయానికి ఆమోదించి, అమలు దిశగా వేగవంతం చేయాలి. కావాల్సింది ప్రజల సంక్షేమం కాంక్షించే నాయకత్వం, సమయాన్ని విలువైనదిగా భావించే పార్లమెంట్ సమావేశాలు. ఇలానే కొనసాగితేనే భారతదేశం సమగ్ర అభివృద్ధి వైపు మరింత వేగంగా ముందుకు సాగుతుంది.

పార్లమెంట్ సమావేశాలు ప్రజల సంక్షేమం కోసం నిష్టతో ఉపయోగించాలి. అవాంతర రాజకీయ వ్యవహారాలతో కాలాన్ని వృథా చేయకుండా, సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయడం ద్వారా దేశం వేగంగా ఎదుగుతుంది. ఇలాంటి ప్రభావవంతమైన సమావేశాల వలన ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందూ, దేశంలో సామాజిక, ఆర్థిక రంగాల్లో దృఢమైన మార్పులు చోటుచేసుకుంటాయి.

ప్రజలు తమ ప్రతినిధులు వృథా రాజకీయాలకు గడిపే సమయం కంటే వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి పనిచేయాలని కోరుకుంటారు. ప్రజల సమస్యల పరిష్కారం లేకపోవడంతో, వారు రాజకీయాల్లో అసంతృప్తి వ్యక్తం చేస్తారు. ఇది రాజకీయ వ్యవస్థలో అవిశ్వాసాన్ని పెంచి, సామాజిక అసంతృప్తిని పెంపొందిస్తుంది.

పార్లమెంట్ సభ్యులు తమ బాధ్యతను గణనీయంగా అర్థం చేసుకుని, రాజకీయ వ్యతిరేకతలకు మించిన సమయాన్ని ప్రజాభివృద్ధికి కేటాయించాలి. దేశ అభివృద్ధికి కావాల్సిన చట్టాలు త్వరగా రూపుదిద్దుకోవాలి. పార్లమెంట్ సమావేశాలు ప్రజల సంక్షేమానికి, సమగ్ర అభివృద్ధికి సహకరించే వేదికగా ఉండాలి.

భారతదేశం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాలలో వేగవంతమైన మార్పులు తేవాలి. ఇది భారతదేశాన్ని బలమైన, సుసంపన్న దేశంగా నిలబెట్టడంలో కీలకం అవుతుంది. అందువల్ల, పార్లమెంట్ సమావేశాల్లో సమయ వృథా నివారించి, ప్రజాభివృద్ధి అంశాలపై మాత్రమే దృష్టి పెట్టడం అవసరం.

పార్లమెంట్ సమయాన్ని ప్రజల సంక్షేమానికి ఉపయోగించడం ద్వారా, దేశంలో సామాజిక సమతుల్యత, ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుంది. రాజకీయ వివాదాలకు కుదరకుండా నిర్మాణాత్మక చర్చలతో దేశ అభివృద్ధిని ముందుకు నడిపితేనే భారతదేశం ప్రపంచంలో మంచి స్థానాన్ని సంపాదించగలదు.

భారత దేశం ప్రజాభివృద్ధికి పూర్వకమైన దిశగా సాగాలంటే, పార్లమెంట్ సమావేశాలు ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలపై కేంద్రీకృతంగా, నిర్మాణాత్మకంగా ఉండాలి. అది ఎంతటి పునాది వేస్తుందో, దేశ ప్రజల గుండెల్లో ప్రజాస్వామ్యం మరింత బలపడి, శాశ్వత సమృద్ధి దారిలో భారతదేశాన్ని నిలబెడుతుంది.

# చమురు యుగం నుండి జ్ఞానయుగం వరకూ

తేజస్వి
హైదరాబాద్

■ గత యాభై ఏళ్లలో మారుతున్న భారతదేశ ఆర్థిక ప్రయాణం ■ జీవన విధానాన్ని కూడా ప్రభావితం చేయగల సాంకేతికత ■ ప్రపంచ అవసరాలు తీర్చేలా లక్షల మంది కార్మికులు నిమగ్నం ■ పెరిగిన ద్రవ్యోల్బణం తో ఎక్కువైన జీవన వ్యయం ■ ఇంటర్నెట్ తో పెద్ద మార్పులు చోటు చేసుకున్న సమాజం

1970వ దశకంలో ప్రపంచ ఆర్థిక రంగంలో పెద్ద మార్పు చోటు చేసుకుంది. 1973లో గల్ఫ్ దేశాల చమురు ఉత్పత్తిదారుల సంఘం (ఒపెక్) చమురు ఎగుమతులపై నియంత్రణలు పెట్టడంతో చమురు ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. పాశ్చాత్య దేశాలు ఈ పెరిగిన ధరలతో ఇబ్బందు లు ఎదుర్కొన్నప్పటికీ, గల్ఫ్ దేశాలలో ఆర్థిక వృద్ధి ఊపందుకుంది. ఆ సమయంలో భారతదేశం పూర్తిగా స్వయం సమృద్ధి సాధించలేదు. పరిశ్రమలు, రవాణా, విద్యుత్ ఉత్పత్తిబీ (వీటన్నీ) చమురుపైనే ఆధారపడి ఉండేవి. గల్ఫ్ దేశాలలో నిర్మాణాలు, రహదారులు, రిఫైనరీలు, పోర్టులు వంటి మౌలిక సదుపాయాల పనులకు ఎక్కువ మంది కార్మికులు అవసరమయ్యారు. ఈ అవసరాన్ని తీర్చేందుకు భారతదేశం నుండి లక్షల మంది కార్మికులు అక్కడకు వెళ్లారు.

1970%–%80 దశకాలలో గల్ఫ్ దేశాలకు భారత వలసలు విపరీతంగా పెరిగాయి. ముఖ్యంగా కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుండి వేలాది మంది కూలీలు, టెక్నీషియన్లు, ఇంజినీర్లు గల్ఫ్లో పనిచేయడానికి వెళ్లారు. వీరి సంపాదనతో గ్రామాల్లో ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది. కొత్త ఇళ్లు నిర్మించడం, పిల్లలకు మెరుగైన విద్య అందించడం, చిన్న వ్యాపారాలు ప్రారంభించడం వంటి మార్పులు చోటుచేసుకున్నాయి. విదేశాల నుంచి వచ్చే డబ్బు (రెమిటెన్స్) గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఒక బలమైన ఆధారంగా మారింది.

1979లో ఇరాన్ విప్లవం, 1990లో గల్ఫ్ యుద్ధం సమయంలో చమురు ధరలు భారీగా పెరగడం వల్ల భారతదేశంలో ద్రవ్యోల్బణం పెరిగి, జీవన వ్యయం ఎక్కువైంది. పరిశ్రమల ఉత్పత్తి ఖర్చులు పెరగడంతో ఎగుమతుల పోటీ శక్తి తగ్గింది. చమురు ధరల మార్పులు కేవలం ఆర్థిక రంగానికే కాకుండా రాజకీయ నిర్ణయాలపై కూడా ప్రభావం చూపాయి. చమురు దిగుమతుల ఖర్చును నియంత్రించడానికి ప్రభుత్వం విదేశీ అప్పులు, సహాయాలు పొందాల్సి వచ్చింది. గల్ఫ్లో పని చేసే భారతీయులు రాజకీయ రంగంలో కూడా ప్రాధాన్యం పొందారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపడటానికి, రాజకీయ పార్టీలకు ఆర్థిక మద్దతు అందించటానికి వీరి సంపాదన ఉపయోగపడింది.

ఈ యుగానికి ఒక పెద్ద బలహీనత కూడా ఉంది. చమురు ధరలు అంతర్జాతీయ మార్కెట్లో పెరిగితే, భారత్కి పెద్ద ఆర్థిక దెబ్బ తగిలేది. ఎందుకంటే మనం చమురును పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకోవాల్సి వచ్చేది. చమురు దిగుమతుల ఖర్చు పెరగడం వల్ల వ్యాపార లోటు పెరిగేది, ద్రవ్యోల్బణం పెరిగి సామాన్య ప్రజల జీవన వ్యయం కూడా ఎక్కువయ్యేది. ఈ కారణంగా చమురు యుగం మనకు వృద్ధిని ఇచ్చినా, అది స్థిరంగా ఉండేది కాదు. ఈ కాలంలో పెట్రోకెమికల్ పరిశ్రమలు, రోడ్ల నిర్మాణం, వాహన రవాణా రంగాలు వేగంగా పెరిగాయి. నగరాల్లో పరిశ్రమలు స్థాపించబడ్డాయి. అయినప్పటికీ, ఈ వృద్ధి ఎక్కువగా "బాహ్య వనరుల"పై ఆధారపడి ఉండటం వల్ల, మన ఆర్థిక వ్యవస్థ పూర్తిగా స్వతంత్రం కాలేకపోయింది.

**ఇంటర్నెట్ యుగం :**

1990ల మధ్యలో భారతదేశం ఆర్థిక స్వేచ్ఛాకరణ (ఎకనామిక్ లిబరలైజేషన్ ) దిశగా అడుగులు వేసింది. ఈ సమయంలోనే ఇంటర్నెట్ దేశంలోకి వచ్చింది. మొదట్లో ఇది కేవలం పెద్ద నగరాల్లో, కొద్దిమంది దగ్గరే ఉండేది. కానీ త్వరలోనే ఇది కొత్త అవకాశాల ద్వారం తెరిచింది. సాఫ్ట్వేర్ కంపెనీలు – ఇన్ఫోసిస్, టీసీఎస్, విప్రో వంటివి ప్రపంచ మార్కెట్లో సేవలు అందించడం ప్రారంభించాయి. అమెరికా, యూరప్ కంపెనీలకు సాఫ్ట్వేర్ డెవలప్మెంట్, టెక్నికల్ సపోర్ట్, బీపీయో సేవలు భారత్ నుంచి అందించబడ్డాయి.

ఈ యుగంలో వృద్ధి మేధస్సు, టెక్నాలజీ, డిజిటల్ కనెక్టివిటీపై ఆధారపడి ఉండేది. కాల్ సెంటర్లు, ఈ–కామర్స్ ప్లాట్ ఫారంలు , ఫిన్టెక్ కంపెనీలు వేగంగా పెరిగాయి. ఇంటర్నెట్ వల్ల పట్టణాలు మాత్రమే కాదు, గ్రామాలు కూడా ప్రపంచంతో కలిశాయి. భారత్ నెట్, జియో వంటి ప్రాజెక్టులు గ్రామీణ ప్రాంతాలకు సైతం వేగవంతమైన ఇంటర్నెట్ను అందించాయి. డిజిటల్ చెల్లింపులు, ఆన్లైన్ విద్య, టెలిమెడిసిన్ సేవలు అందుబాటులోకి రావడంతో సామాన్య ప్రజల జీవితం మారింది. రైతులు కూడా మార్కెట్ ధరలు, వాతావరణ సమాచారం, పంటల సలహాలు ఇంటర్నెట్ ద్వారా పొందగలిగారు. ఈ కాలంలో భారత్ ప్రపంచ ఐటీ సేవల కేంద్రంగా పేరుపొందింది. కానీ, ఈ వృద్ధి కూడా ఎక్కువగా సేవల రంగంలో కేంద్రీకృతమై ఉండటం వల్ల, తయారీ రంగం మాత్రం అంతగా అభివృద్ధి చెందలేదు.

ఇంటర్నెట్ వలన సమాజంలో పెద్ద మార్పులు వచ్చాయి. వ్యక్తులు



భారతదేశ ఆర్థిక ప్రయాణం గత యాభై ఏళ్లలో చాలా మారింది. ఒకప్పుడు మన దేశం ఒకే రకమైన వనరుపై ఆధారపడి ఉండేది. తర్వాత కొత్త టెక్నాలజీలు, కొత్త ఆలోచనలు వచ్చి ఆర్థిక వ్యవస్థను పూర్తిగా మార్చేశాయి. ఈ మార్పులో మూడు పెద్ద దశలు ఉన్నాయి. అవి చమురు యుగం, ఇంటర్నెట్ యుగం, జ్ఞాన యుగం(చిప్ టెక్నాలజీ). ఇవి కేవలం ఆర్థిక రంగాన్నే కాదు , మన జీవన విధానాన్ని కూడా ప్రభావితం చేశాయి. ఈ ప్రయాణంలో ప్రతి దశ తనకంటూ ప్రత్యేకమైన శక్తి మూలం, తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేసుకుంది. ఇవి కేవలం ఆర్థిక మార్పులే కాదు, సమాజం, రాజకీయాలు, సాంకేతికత, మన జీవన విధానం అన్నింటినీ మలచిన విప్లవ తరంగాలు.



సమాచారాన్ని వేగంగా, సులభంగా పొందగలిగారు. సోషల్ మీడియా వలన ప్రజలు తమ అభిప్రాయాలను ఎక్కడి నుంచైనా పంచుకోవడం సాధ్యమైంది. గ్రామీణ ప్రాంతాల్లో యువత ఇంటర్నెట్ ద్వారా కొత్త విద్య, వృత్తి అవకాశాలను తెలుసుకుని, కొత్త ప్రపంచాన్ని అలవాటు చేసుకోవడం ప్రారంభించింది.

ఇవి భారత ఆర్థిక పటంలో కొత్త రంగులు నింపాయి. చమురు యుగంలో భౌతిక వనరులు కీలకమైతే, ఇంటర్నెట్ యుగంలో సమాచారం, డిజిటల్ కనెక్టివిటీ ప్రధాన శక్తిగా మారాయి. డిజిటల్ పేమెంట్స్, ఆన్లైన్ విద్య, టెలిమెడిసిన్, వ్యవసాయానికి డేటా ఆధారిత సలహాలు బీఇవన్నీ గ్రామీణం నుండి పట్టణం వరకు భారత జీవితాన్ని మార్చేశాయి. ఈ దశలో భారత్ ప్రపంచ ఐటీ శక్తిగా పేరు సంపాదించింది. ఇలా, ఇంటర్నెట్ యుగం భారత ఆర్థిక వ్యవస్థలో ఒక విప్లవాత్మక దశగా నిలిచింది. ఇది మన దేశాన్ని భౌగోళిక సరిహద్దుల దాటి ప్రపంచంతో అనుసంధానించి, కొత్త అవకాశాలకు దారి చూపింది.

**చిప్ యుగం(జ్ఞాన యుగం):**

చిప్లు లేదా సెమీకండక్టర్లు అనేవి చిన్న సూక్ష్మ పరికరాలు. ఇవి కంప్యూటర్, స్మార్ట్ఫోన్, ట్యాబ్లెట్, వాహనాలు, వైద్య పరికరాలు, ఉపగ్రహాలు, రోబోటిక్స్ వంటి అనేక రంగాలలో అవసరం. చిప్ల దేనికైనా మూలాధారం. ఆధునిక యుగంలో మన ఆర్థిక వ్యవస్థ, జీవన విధానం ఇవి ఆధారపడి ఉన్నాయి. భారతదేశం ఇప్పటివరకు పెద్ద ఎత్తున చిప్లను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. దీనివల్ల సాంకేతిక స్వాతంత్ర్యం పరిమితమైంది. అయితే, ఇటీవలి సంవత్సరాల్లో దేశంలోనే చిప్ తయారీ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. భారత ప్రభుత్వం "సెమీకండక్టర్ మిషన్" ప్రారంభించి, దేశంలో స్వదేశీ చిప్ తయారీ పరిశ్రమను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. టాటా, మైక్రాన్, ఫాక్స్కాన్ వంటి పెద్ద సంస్థలు పెట్టుబడులు పెట్టి పరిశ్రమను పటిష్టం చేస్తున్నారు. ఇది దేశానికి రెండు విధాలా లబ్ధి చేకూరుస్తుంది. ఒకటి ఆర్థిక స్వాతంత్ర్యం, రెండవది ఆగ్నేయ ఆసియాలో ప్రముఖ చిప్ ఉత్పత్తిదారులుగా ఎదగడం. దీనివల్ల ఉద్యోగాలు, పరిశోధన అభివృద్ధి, నూతన సాంకేతికత వృద్ధి మరింత పెరుగుతాయి. చిప్ ఆధారిత సాంకేతికతలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మెషీన్ లెర్నింగ్, రోబోటిక్స్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాయి. భారతీయ యువత ఈ రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సేవలందిస్తున్నారు. ఇటీవల స్మార్ట్ ఫ్యాక్టరీలు, ఆటోమేటెడ్ వ్యవస్థలు, డేటా సెంటర్లు, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాలు భారత ఆర్థిక వ్యవస్థను మరింత శక్తివంతం చేస్తున్నాయి.

చిప్ యుగం భారత ఆర్థిక వ్యవస్థకు ఒక విప్లవాత్మక మలుపు తీసుకువచ్చింది. గతంలో మన దేశం భౌతిక వనరులు, సేవల రంగం ఆధారంగా అభివృద్ధి చెందుతుండగా, ఇప్పుడు జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మారుతోంది. సెమీకండక్టర్ లేదా చిప్ టెక్నాలజీ ప్రపంచవ్యాప్తంగా ఆవిష్కరణలకు హృదయంగా నిలిచింది. కంప్యూటర్లు, మొబైళ్ల నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ వరకు అన్ని రంగాల అభివృద్ధికి చిప్లు అవసరం.

భారతదేశం ఇప్పటివరకు చిప్లను దిగుమతి చేసుకోవడం ఆధారంగా ఉండగా, ఈ రంగంలో స్వదేశీ తయారీకి దృష్టి సారించడం దేశానికి కొత్త అవకాశాలను తెచ్చింది. చిప్ టెక్నాలజీ అభివృద్ధి ద్వారా భారత్ తన జ్ఞానాన్ని, సాంకేతిక నైపుణ్యాలను ప్రపంచమంతా గుర్తించదగ్గ స్థాయికి తీసుకెళ్లగలిగింది. ఈ పరిణామం భారతాన్ని శక్తివంతమైన జ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థగా మలచింది. చిప్ రంగంలో అభివృద్ధి అనేది కేవలం టెక్నాలజీ పరిణామమే కాకుండా దేశ ఆర్థిక స్వతంత్రతకు ముప్పును తగ్గించే ముఖ్యమైన అడుగు. దేశీయంగా చిప్ల తయారుచేసుక ోవడం వల్ల దిగుమతులపై ఆధారపడటం తగ్గిపోతుంది. దీంతో భారత్ అంతర్జాతీయ మార్కెట్లలో కీలకదేశంగా నిలవగలదు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, రోబోటిక్స్ వంటి ఆధునిక రంగాలలో చిప్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోంది. భారత యువత ఈ రంగాలలో నైపుణ్యాలను పెంపొందించి, జ్ఞానాధారిత ఉద్యోగాల వృద్ధికి దోహదపడుతున్నారు. ఇది భారత ఆర్థిక వ్యవస్థలో నూతన శక్తిగా నిలుస్తోంది. ఇప్పటి చిప్ యుగంలో విద్య, పరిశోధన, పరిశ్రమల మధ్య సమన్వయం చాలా అవసరం. ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు కలిసి పనిచేస్తే భారత్ ఈ రంగంలో ప్రపంచ స్థాయిలో విప్లవాత్మక పురోగతిని సాధించవచ్చు.

భారతదేశ ఆర్థిక ప్రగతి మూడు ప్రధాన దశల్లో గమనించవచ్చు బీ చమురు ఆధారిత వృద్ధి, ఇంటర్నెట్ యుగం, మరియు చిప్ ఆధారిత జ్ఞాన యుగం. చమురు యుగంలో భారతదేశం గల్ఫ్ వలసల ద్వారా పొందిన సంపదతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపర్చుకుని, పరిశ్రమల అభివృద్ధికి దారి తీసింది. అయితే, ఈ దశలో దేశం అంతర్జాతీయ మార్కెట్లపై అధిక ఆధారపడటం వల్ల కొన్ని సవాళ్లు ఎదుర్కొన్నది.

తర్వాత, 1991 ఆర్థిక స్వేచ్ఛాకరణతో భారతదేశం ఇంటర్నెట్ ద్వారా గ్లోబల్ మార్కెట్లో తమ ప్రాధాన్యం పెంచుకుంది. సాఫ్ట్వేర్, ఐటీ, బీపీఓ రంగాలలో వృద్ధి సాధించి, యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పించింది. డిజిటల్ కనెక్టివిటీ వల్ల సామాజిక, విద్యా, వ్యవసాయ రంగాల్లోనూ విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ఇప్పటి చిప్ యుగంలో భారతదేశం సాంకేతిక స్వాతంత్ర్యం సాధిస్తూ, సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడులు పెంచి, జ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోంది. చిప్ టెక్నాలజీ ఆధారంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, డేటా సైన్స్ వంటి రంగాల్లో భారత్ ప్రపంచ స్థాయిలో కీలక స్థానాన్ని సంపాదిస్తోంది. ఈ దశలో ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు కలిసి సమన్వయంతో పనిచేస్తే, భారత్ మరింత బలమైన, సుస్థిరమైన, శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది. చమురు నుండి ఇంటర్నెట్ వరకు, ఇప్పుడినుండి చిప్ ఆధారిత జ్ఞాన యుగం వరకు భారత ఆర్థిక వ్యవస్థ దాటిన మార్గం ప్రగతి పంథాన్నే సూచిస్తూ, భవిష్యత్తుకు స్పష్టమైన ఆలోచనలను ఇస్తుంది. భారతదేశం ఈ మార్గంలో ముందుకు పోవడం ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక ప్రభావవంతమైన, ఆధునిక, జ్ఞానాధారిత దేశంగా నిలిచే అవకాశముందని ఘంటాపథంగా చెప్పొచ్చు.

# రాజకీయంతో "రాఖీ" బంధానికి బ్రేక్

విద్య వెంకట్
తెలంగాణ బ్యూరో - 9391618181

దేశవ్యాప్తంగా రాఖీ పండుగను అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్లు ఘనంగా జరుపుకుంటున్నారు. అయితే, ఇరు తెలుగు రాష్ట్రాలలోని రెండు హై ప్రొఫైల్ కుటుంబాలలో మాత్రం రాఖీ పండుగ సందడి కనిపించడం లేదు. రాజకీయ వైరంతో ఒకరు%ో% రాజకీయంగా అంతర్గత విభేదాలతో మరొకరు రాఖీ పండుగ జరుపుకోలేదు. ఏపీ మాజీ సీఎం జగన్కు వైఎస్ షర్మిల రాఖీ కట్టకపోవడం%ో% కవిత రాఖీ కట్టేందుకు సిద్ధంగా ఉన్నా కేటీఆర్ అందుబాటులో లేకపోవడం హాట్ టాపిక్గా మారాయి. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు వేడెక్కడంతో చివరకు రక్తం పంచుకొని జన్మించిన అన్నా చెల్లెళ్ళ రాఖీ బంధానికి బ్రేక్ పడింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సోదరి వైఎస్ షర్మిల ఈసారి అన్నకు రాఖీ కట్టకపోగా తెలంగాణ రాష్ట్రంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు రాఖీ కట్టలేదు. ప్రతి రాఖి పండగకు సోదరుడు కేటీఆర్ కు రాఖీ కట్టి ఆయన నుంచి ఆశీర్వాదం తీసుకొని అభిమానాన్ని చాటుకునే కల్వకుంట్ల కవిత ఈసారి సాంప్రదాయానికి బ్రేక్ వేశారు. రాఖీ పండుగను పురస్కరించుకొని కేటీఆర్ కు రాఖీ కట్టలేదు ఈ విషయమై సామాజిక మాధ్యమాల్లో తెగ చర్చ నడుస్తోంది. ఈ విషయంపై కవిత వర్గీయులు మరో విధంగా స్పందిస్తున్నారు. పండుగకు ఒక రోజు ముందే అంటే శుక్రవారం అన్నా రాఖీ కట్టేందుకు నేను ఇంటికి రానా!

అని కవిత మెసేజ్ చేశారని చెబుతున్నారు. కేటీఆర్ మాత్రం శుక్రవారం



టిఆర్ఎస్ కార్యాలయానికి చేరుకొని అక్కడ లెగిచర్ల మహిళలచే రాఖీలు కట్టించుకున్నట్లు సమాచారం. అనంతరం ఆయన నేరుగా బెంగళూరు వెళ్ళిపోయారు. కవిత పంపిన మెసేజ్ ను చూసిన కేటీఆర్ ఐ యాం అవుట్ ఆఫ్ సిటీ అని మెసేజ్ పంపినట్లు సమాచారం. రాఖీ పండుగకు ఒక రోజు ముందే కేటీఆర్ బెంగళూరు వెళ్లడం వెనుక ఆంతర్యం ఏమిటని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. మరోవైపు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సోదరీమణులు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కొంతకాలంగా తెలంగాణ రాజకీయాలలో కవిత వ్యవహారం హాట్ టాపిక్గా మారిన సంగతి తెలిసిందే. పార్టీకి, కవితకు వచ్చిన గ్యాప్, కేసీఆర్కు ఆమె రాసిన లేఖ లీక్ కావడం నేపథ్యంలో కేటీఆర్, కవితల మధ్య గ్యాప్ వచ్చింది. అవన్నీ పక్కనబెట్టి అన్న కేటీఆర్కు రాఖీ కట్టేందుకు కవిత సిద్ధమయ్యారని తెలుస్తోంది. అయితే, నిన్న లగచర్లకు చెందిన అక్కచెల్లెమ్మలతో రాఖీ కట్టించుకున్న కేటీఆర్%ో% అటు నుంచి అటే బెంగళూరు వెళ్లారు. నిన్నే తాను రాఖీ కట్టేందుకు ఇంటికి వస్తానని కేటీఆర్కు కవిత నిన్న ఉదయం మెసేజ్ చేశారట

అయితే, ఆయన బెంగుళూరు వెళ్లిన తర్వాత తాను ఊళ్లో లేనని రిప్లై ఇచ్చారట. దీంతో, రాఖీ పండుగ రోజు కవిత తీవ్ర మనస్తాపానికి గురయ్యారట. రాజకీయపరంగా అభిప్రాయభేదాలు, విభేదాలు, మనస్పర్థలు ఉన్నప్పటికీ అన్న కేటీఆర్కు కవిత రాఖీ కట్టేందుకు ముందుకు వచ్చినా, ఆయన పెద్దగా సుముఖత చూపకపోవడంతో ఆమె బాగా హర్ట్ అయ్యారట. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ నాడు కూడా కలవకపోవడంపై కవిత బాధపడుతున్నారట. మరోపక్క, ఏపీలో వైసీపీ నేతలపై, అన్న జగన్పై విమర్శలు ఎక్కుపెడుతున్న షర్మిల%ో% కనీసం రాఖీ పండుగ నాడు కూడా అన్నకు రాఖీ కట్టేందుకు ముందుకు రాకపోవడం చర్చనీయాం శమైంది. రాఖీ పండకకు దూరంగా ఉన్న వైఎస్ షర్మిల, కల్వకుంట్ల కవిత భవిష్యత్తులో వారి అన్నలతో ఏ విధంగా కొనసాగుతారనే విషయం ప్రశ్నార్థకంగా మారింది. అన్నా చెల్లెళ్ల అనుబంధాని కంటే రాజకీయమే ప్రధానమని భావిస్తున్నంత కాలం ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు వారికి జన్మనిచ్చిన తల్లులు మాత్రం అన్నాచెల్లెళ్ల అనుబంధం కాదని రాజకీయ కోణంలో మెదరడం పట్ల జీర్ణించుకోలేకపోతున్నారు. మానవ సంబంధాల కంటే రాజకీయాలే ముఖ్యమని భావించినంత కాలం ఇలాంటి సంఘటనలు జరుగుతాయని చెప్పక తప్పదు

## ఎన్నికల పై నమ్మకమే ప్రజాస్వామ్యానికి ప్రాణం

బీహారు లో ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సవరణలు ' స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ ' లో ' ఓటు చోరీ ' జరుగుతోందని,దాన్ని సరిదిద్దాలని కోరుతూ మూడు వందల మంది ప్రతిపక్ష ఎంపీలు ఢిల్లీ లో నిరసన ర్యాలీ చెయ్యడం ప్రాముఖ్యత కలిగిన వార్త.వారిని ఎన్నికల కమిషన్ తమను కలిసేందుకు అనుమతినిస్తే సరిపోయేది..సబబుగా ఉండేది.లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గత కొంత కాలంగా, బీహారు అంశమే కాకుండా,గత సార్వత్రిక ఎన్నికల్లో అక్రమాలు జరిగినట్లు కొన్ని ఆధారాలతో బలంగా చెప్తున్నారు. కర్ణాటక లో ఒక పార్లమెంటు నియోజక వర్గంలో లక్ష ఓట్లకు పైగా మతలబు జరిగినట్లు, అలాంటి ఉదంతాలు దేశ వ్యాప్తంగా ఉన్నట్లు,తద్వారా అధికార పక్షానికి మేలు జరిగినట్లు తీవ్ర ఆరోపణలు చేశారు. ఆరోపణల తీవ్రత దృష్ట్యా ఎన్నికల కమిషన్ సందేహ నివృత్తి చేయాల్సింది.సరైన రుజువులతో ఆయన వాదన ని పూర్వపక్షం చేసి ఉంటే అది దేశ ప్రజలకు మంచి సందేశం ఇచ్చినట్లు ఉండేది.పైగా అలా చెయ్యడం దాని బాధ్యత కూడా. దురదృష్ట వశాత్తూ ఎన్నికల సంఘం ఆ దిశగా ఆలోచిస్తున్నట్లు కనబడడం లేదు.ఒక రాజ్యాంగ సంస్థ తన బాధ్యత పట్ల ఏ రూపంలో విమర్శ ఎదురైనా,దాన్ని ఒక అవకాశంగా తీసుకుని ప్రజల దృష్టిలో తన నిబద్ధతను చాటిచెప్పేలా ప్రవర్తించాలి.అడిగింది రాహుల్ గాంధీనా లేక సామాన్య పౌరుడా అన్నదానితో సంబంధం లేకుండా ' ఇదీ, నా సూటి జవాబు ' అన్న రీతిలో స్పందించాలి.ప్రస్తుతం అడుగుతున్నది ఒక రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న వారు – లోక్ సభలో ప్రతిపక్ష నేత – అయినప్పుడు,మరింత స్పష్టత తో దేశ ప్రజలకి బదులివ్వాలి.కానీ జరుగుతున్నది అలా లేదు.గత ఎన్నికల్లో సందేహాస్పద ఓటర్ల జాబితా డిజిటల్ రూపంలో అడుగుతున్నారు.. దాన్ని ఇవ్వడం లేదు. దొంగ ఓట్లు,ఒకే చిరునామాతో ఉన్న డజన్ల ఓట్లు, డూప్లికేట్ వి,ఇలాంటి అవకతవకలు, లక్షల్లో నమోదైనట్లు తనకున్న ఆధారాలు చూపిస్తున్నారు...వాటికి జవాబు లేదు.పైగా కర్ణాటక లో ఇలా జరిగిందని రాహుల్ చెప్పినప్పుడు అలాంటి అవకాశం లేదని చెప్పకుండా ' అదేదో అఫిడవిట్ ద్వారా అడగమని ' జవాబు.అసలు వదిలి,కొసరు పట్టుకోవడం.

ఒక్క ఓటుతో ఫలితాలు తారుమారయ్యే ప్రజాస్వామ్యంలో ఒక అసెంబ్లీ లోనే వేలాది ఓట్లు తొలగిస్తున్నారు బీహారులో.మొత్తం అరవై ఐదు లక్షల ఓట్లు తొలగించారు.దొంగవైతే తప్పేం లేదు.కానీ అవి దొంగవా,లేదా అర్హులనే రాజకీయ కారణాలతో తొలగిస్తున్నారా అన్నది స్పష్టంగా రుజువులతో చెప్పడం లేదు.పైగా అంతా ఎన్నికలకు ముందు రెండునెలల్లో తేల్చేస్తున్న హడావిడి రివ్యూ. రాహుల్ ఆరోపణల వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉండొచ్చు.అది అప్రస్తుతం.తన బాధ్యత పట్ల ఒక అనుమానం లేవనెత్తే అంశంపై ఎన్నికల కమిషన్ సరిగ్గా స్పందించాలి.ప్రతీ పౌరుడికీ తన ఓటు హక్కును స్వేచ్ఛగా వాడుకొనే పరిస్థితి కల్పించాలి. అక్రమాలతో ప్రజాతీర్పు తారుమారు కాకుండా చూసే బాధ్యత కూడా దానిదే.అలా చూడడమేాకుండా ఆ నమ్మకాన్ని పౌరునిలో కలిగించాలి.అది ప్రజల పట్ల,దేశం పట్ల రాజ్యాంగ బద్ధమైన బాధ్యత.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ. : 9440836931.

# బిజినెస్

## ఇండియాలో స్కూల్ ఏజ్ బూస్టర్ అవసరం

పిల్లల వాక్సిన్ నిరోధక శక్తి గడిచే కొద్దీ తగ్గిపోతుంది కాబట్టి, 4 నుండి 6 ఏళ్ల మధ్య స్కూల్ ప్రవేశ సమయంలో డిప్తీరియా, టిటానస్, పెర్టెస్, పోలియో వంటి వ్యాధుల బూస్టర్ టీకాలు తీసుకోవడం అత్యంత ముఖ్యము. ఇది ఇన్ఫాంట్ క్యూర్ మాత్రమే కాదు, దీర్ఘకాలిక రక్షణకు కీలకం.డాక్టర్ పి. మదన్ మోహన్ రావు ప్రకారం, ఈ బూస్టర్ డోస్ పిల్లల ఆరోగ్యానికి ముఖ్యమైన మైలు రాయి, దీని ద్వారా వ్యాధి వ్యాప్తి తగ్గించి, సమగ్ర ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం అవుతుంది.

భారత జాతీయ రోగ నిరోధక కార్యక్రమం ప్రకారం, సమయానికి టీకాలు తీసుకోవడం పిల్లల ఆరోగ్య సంరక్షణలో తప్పనిసరి. ఇందులో ఆధునిక కాంబినేషన్ వ్యాక్సిన్లు ఉపయోగించడం ద్వారా స్కూల్ వయస్సులో సులభంగా విభిన్న రోగాల నుంచి రక్షణ పొందవచ్చు. పితృమాతలు, తల్లిదండ్రులు వారి పిల్లల ఆరోగ్య చిట్టాలో ఈ బూస్టర్ డోసును తప్పకుండా చేర్చుకోవాలి, తద్వారా భవిష్యత్తులో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు. హైదరాబాద్ లోని హోప్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఎం డి పీడియాట్రిక్స్ డాక్టర్ పి మదన్ మోహన్ మాట్లాడుతూ "పిల్లల ఆరోగ్యాన్ని ప్రణాళిక చేయడం అనేది మొదటి కొన్ని సంవత్సరాలకు మించి ఉంటుంది. 4 నుండి 6 సంవత్సరాల వయసులో బూస్టర్ అనేది పాఠశాల విద్య ప్రారంభ దశలో చేయటం ద్వారా శాశ్వత రక్షణను అందించే ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది.

పోషకాహారం, అభ్యాసం మరియు భావోద్వేగ సంసిద్ధతతో పాటు తమ చెక్‌లిస్ట్‌లో తల్లిదండ్రులు చేర్చవలసిన కీలక అంశం ఇది" అని అన్నారు. డాక్టర్ పి మదన్ మోహన్ రావు మరింతగా మాట్లాడుతూ , "పాఠశాల ప్రవేశ వయస్సులో బూస్టర్ మోతాదులు అందించబడినప్పుడు, మనం మరింత బలమైన, మరింత స్థిరమైన ప్రజారోగ్య వ్యవస్థను సృష్టించగలం. ఇది వ్యాధుల వ్యాప్తిని , చికిత్స భారాన్ని తగ్గిస్తుంది. భారతదేశం చాలా కష్టపడి నిర్మించిన నివారణ సంస్కృతిని బలోపేతం చేస్తుంది" అని అన్నారు.



## భారతీయులకు కొత్త ఓప్పో కూలింగ్ ఫ్యాన్‌తో గేమింగ్ ఫోన్లు




ఓప్పో భారత మార్కెట్లో మొట్టమొదటిగా కూలింగ్ ఫ్యాన్ కలిగిన స్మార్ట్‌ఫోన్లను విడుదల చేసింది. ఓప్పో కే 13 టర్బో ప్రో 5జి మరియు కే 13 టర్బో 5జి పేర్లతో విడుదలైన ఈ ఫోన్లు గేమర్లు మరియు పవర్ యూజర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. ఇందులో 7000 ఎంఏహెచ్ భారీ బ్యాటరీ, 80వా సూపర్‌వూక్ ఫాస్ట్ చార్జింగ్, 1.5కే అమోలెడ్ డిస్‌ప్లే, మరియు అధునాతన "స్టోర్మ్ ఎంజిన్" కూలింగ్ సాంకేతికత కలదు. స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జెన్ 4 మరియు డైమెన్సిటీ 8450 చిప్‌సెట్‌లతో గేమింగ్ పనితీరు మరింత మెరుగుదల పొందింది. ఫోన్ ధరలు ₹24,999 నుండి ప్రారంభమవుతాయి, మరియు ప్రత్యేక బ్యాంక్ ఆఫర్లు, ఎక్స్ఛేంజ్ డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నాయి.

ఈ ఫోన్లలో ఉన్న ప్రత్యేకతలు ం వీటిలో ఉండే లిక్విడ్ వేపర్ చాంబర్, గ్రాఫైట్ లేయర్స్, మరియు మైక్రో సెంట్రిఫ్యూగల్ ఫ్యాన్ ద్వారా వేడి తగ్గింపును సమర్థవంతంగా నిర్వహిస్తాయి. గేమింగ్ కోసం స్పెషల్ టచ్ ఐసీ, సైలెంట్ లాంచ్, గ్లోవ్ మోడ్, 120 హెర్ట్జ్ డైనమిక్ రిఫ్రెష్ రేట్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఓప్పో ఎంకో బడ్స్ 3 ప్రో కూడా విడుదల కాగా, దీని ధర ₹1,799గా ఉండి, 54 గంటల ప్లేబ్యాక్ సామర్థ్యం కలదు. ఇవన్నీ ఫ్లిప్‌కార్ట్, ఓప్పో ఈ-స్టోర్ మరియు రిటైల్ స్టోర్లలో లభించనున్నాయి.

## ఫైజర్ నుండి ఇండియాలో పెద్దల కోసం పిసివి20 వ్యాక్సిన్ విడుదల



ఫైజర్ ఇండియాలో 20-వేలెంట్ న్యూమోకోకల్ కాన్జుగేట్ వ్యాక్సిన్ (పిసివి20)ను పెద్దల కోసం ప్రారంభించింది. ఈ వ్యాక్సిన్ ఒక్క డోసుతోనే 20 రకాల న్యూమోకోకస్ బ్యాక్టీరియా సీరోటైపుల కారణంగా కలిగే తీవ్రమైన మరియు సాధారణ న్యూమోనియాకు రక్షణ ఇస్తుంది. 18 ఏళ్లు పైబడినవారికి దీనిని వాడేందుకు అనుమతి లభించింద మరియు, ఇది ఇప్పటి వరకు భారత్‌లో అందుబాటులో ఉన్న సంయోజక వ్యాక్సిన్‌లలో అత్యధిక సీరోటైప్ కవర్ కలిగినదిగా గుర్తించబడింది.

పెద్దలు, ముఖ్యంగా 50 ఏళ్లు పైబడినవారు, లేదా దమ, షుగర్, కిడ్నీ వ్యాధులు, సిఓపిడి వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో ఉన్నవారికి ఈ వ్యాధి ప్రమాదకరంగా మారుతుంది. పిసివి20 వినియోగం వల్ల హాస్పిటల్‌లో చేరడం, తీవ్రమైన సంక్షోభాలు మరియు మరణాన్ని తగ్గించవచ్చు. ఇది భారతదేశంలో పెద్దల వ్యాక్సినేషన్‌ను ప్రోత్సహించడంలో ఫైజర్ నిబద్ధతను ప్రతిబింబిస్తోంది.

## జైడస్ లైఫ్‌సైన్సెస్ ఆర్థిక ఫలితాలు వెల్లడింపు

జైడస్ లైఫ్‌సైన్సెస్ లిమిటెడ్ జూన్ 30, 2025తో ముగిసిన తొలి త్రైమాసికానికి సంబంధించి తన అనాథరిక సమగ్ర ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ ₹65,737 మిలియన్ ఆదాయాన్ని నమోదు చేసింది, ఇది ఏడాది మార్జిన్‌లో 6% పెరుగుదలతో పాటు త్రైమాసికంగా 0.7% వృద్ధిని సూచిస్తుంది. నికర లాభం ₹14,668 మిలియన్లకు చేరగా, ఇది వార్షికంగా 3.3% మరియు త్రైమాసికంగా 25.3% వృద్ధిని చూపింది. ఇబిఐటిడిఎ ₹20,885 మిలియన్లుగా నమోదై 31.8% మార్జిన్‌ను చూపింది, ఇది శక్తివంతమైన ఆపరేషన్‌లను సూచిస్తోంది.

ఇండియా ఫార్ములేషన్ విభాగం 8% వృద్ధిని సాధించగా, అంతర్జాతీయ విభాగం 36.8% పెరుగుదల నమోదు చేసింది. ఎపిఐ వ్యాపారం 11.3% వృద్ధితో నిలిచింది. అమెరికాలో కంపెనీ 2.9% వార్షిక వృద్ధి సాధించింది. తాజా మార్గంలో, జైడస్ అమెరికాలో బయోలాజిక్స్ తయారీ సదుపాయాలను మరియు యూరోప్‌లోని ఆర్తోపెడిక్ టెక్నాలజీస్ కంపెనీ "అంప్లిట్యూడ్ సర్జికల్"ను సొంతం చేసుకుంది. డాక్టర్ శర్విల్ పటేల్ వ్యాఖ్యానిస్తూ, కంపెనీ భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలపై దృఢంగా నిలబడినట్టు, నూతనతకు ప్రాధాన్యత ఇస్తూ గ్లోబల్ స్థాయిలో ఎదుగుతున్నట్లు తెలిపారు.ం

## 360 వన్ వెల్త్‌కు కొత్త నేతగా రాజేష్ నంబియార్ నియామకం



360 వన్ వెల్త్ సంస్థ తన కస్టమర్ రిలేషన్స్ బిజినెస్‌కు సహనాయకుడిగా రాజేష్ నంబియార్‌ను నియమించినట్లు ముంబయిలో ప్రకటించింది. రాజేష్ నంబియార్ వడ భారతదేశం మరియు అమెరికా మార్కెట్లలో అతి ధనవంతుల కస్టమర్ విభాగానికి వ్యాపార అభివృద్ధిపై దృష్టి పెట్టనున్నారు. అడగండి ప్రైవేట్ వెల్త్ నుండి చేరిన ఆయనకు ప్రైవేట్ బ్యాంకింగ్ రంగంలో 23 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. కోటక్ ప్రైవేట్‌లో 13 సంవత్సరాల పాటు గల్ఫ్, ఇండియా, దక్షిణాసియా ప్రాంతాల్లో క్లయింట్ సంబంధాలను నిర్వహించారు.

360 వన్ సిఇఒ యతిన్ షా ప్రకారం, సంస్థ అత్యుత్తమ ప్రతిభావంతుల్ని ఆకర్షించడంలో ముందుంది, గత ఏడాది 250 మంది పైగా నిపుణుల్ని తీసుకుంది. రాజేష్ చౌరవాత్మక నాయకత్వం, డొమైన్ పరిజ్ఞానం సంస్థ లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. 360 వన్ ఇప్పటివరకు రూ.6.64 లక్షల కోట్లకు పైగా ఓయుఎం కలిగిన సంస్థగా ఎదిగి, దేశీయ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టెడ్ అయిన మొట్టమొదటి ప్యూర్ వెల్త్ మేనేజ్‌మెంట్ కంపెనీగా నిలిచింది.

## మహిళల సాధికారతకు దారిచూపే 'ఎంఎఫ్ డీదీ' ప్రకటన



పాంతోమాత్ గ్రూప్‌కు చెందిన ది వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్, మహిళల ఆర్థిక స్వావలంబనను పెంపొందించేందుకు 'ఎంఎఫ్ డీదీ' అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న డిగ్రీ చదివిన కానీ ఉపాధి లేని మహిళలను మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రారంభ దశలో 1000 మంది మహిళలను ఆర్థిక సంవత్సరం 26లో సర్టిఫై చేసి, వచ్చే మూడేళ్లలో ఈ సంఖ్యను 5000కి పెంచే లక్ష్యం ఉంది.

ఈ కార్యక్రమం ఎన్ఐఎస్ఎం వి ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది, మ్యూచువల్ ఫండ్ల ప్రాథమిక జ్ఞానం, కాంపౌండింగ్, పెట్టుబడి అవగాహన, నైతిక పంపిణీ విధానాలపై శిక్షణ ఇస్తుంది. ఎంఎఫ్ డీదీలు ప్రత్యేకంగా ది వెల్త్ కంపెనీ ఫండ్లను మాత్రమే కాకుండా అన్ని మ్యూచువల్ ఫండ్ స్కీములను విక్రయించగలరు. ఇది మహిళల ఆదాయ అవకాశాలను పెంచడమే కాకుండా, ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్‌ను గ్రామీణ భారత్ వరకు విస్తరించడానికి తోడ్పడుతుంది. "చిన్న నగరాల్లో పరిమిత పంపిణీదారుల స్థావరం మరియు విద్యావంతులైన విద్యావంతులైన మహిళలు అనే రెండు వ్యవస్థాగత అంతరాలకు ఎంఎఫ్ డిఐడిఐ మా ప్రతిస్పందన" అని ది వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్ చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ దేబాసిష్ మొహంతి అన్నారు. ఈ కార్యక్రమం పరిశ్రమలోనే మొదటిది, మరియు మేము ఎఎంసిలు, ఆర్.టి.ఎ.లు మరియు పర్యావరణ వ్యవస్థ వాటాదారులను మాతో ర్యాలీ చేయమని ఆహ్వానిస్తున్నాము. మేము ఊహించిన పరివర్తనను ఒక చోట సాధించలేము."

## బ్యాంక్ స్టాక్స్‌లో అమ్మకాలు..



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొని ఆఖరికి నష్టాల్లో ముగిశాయి. ఫైనాన్షియల్, ఎఫ్ఎంసీజీ, రియల్టీ షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి.

జులై నెలకు సంబంధించి భారత్, అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడనుండడంతో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. ఈ గణాంకాలు వడ్డీ రేట్ల అంశాన్ని ప్రభావితం చేయనున్నాయి. దీనికితోడు అమెరికా- రష్యా మధ్య ఆగస్టు 15న జరగనున్న చర్చలపైనా మదుపర్లు దృష్టి సారించారు. ఉక్రెయిన్ యుద్ధంపై ఇరువురు దేశాధినేతల భేటీలో ఎలాంటి నిర్ణయం వెలువడనుందనే దానిపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. సెన్సెక్స్ ఉదయం 80,508.51 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,604.08) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చిన సూచీ.. 80,997.67 వద్ద గరిష్ఠాన్ని తాకింది. కాసేపటికే మళ్లీ నష్టాల్లోకి జారుకుంది. మధ్యాహ్నమంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో 368.49 పాయింట్ల నష్టంతో 80,235.59 వద్ద ముగిసింది. నిఫ్టీ 97.65 పాయింట్ల నష్టంతో 24,487.40 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.71గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎటెర్నల్ షేర్లు ప్రధానంగా నష్టోయాయి. మారుతీ సుజుకీ, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్టీపీసీ, టాటా స్టీల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,349 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## ఆంధ్రప్రదేశ్‌లో ఎయిర్ అంబులెన్స్ సేవలు ప్రారంభం

బెంగళూరు ఆధారిత ఐసీఏటీటీ సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యాధునిక హెలికాప్టర్ ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసులు (హెమ్స్) ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించింది. దేశంలో ట్రామా కేర్‌ను వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ 'ఫ్లయింగ్ ఐసియు' సేవలు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే మధ్యప్రదేశ్‌లో విజయవంతంగా నిర్వహిస్తున్న ఈ సేవలను, పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య (పిపిపి) మోడల్ ద్వారా ఇతర రాష్ట్రాల్లో విస్తరించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

హెలికాప్టర్లను ఐసీయూ పరికరాలతో, శస్త్ర చికిత్సా పరికరాలతో, శిక్షణ పొందిన వైద్య బృందంతో తయారు చేసి, రోడ్డు ప్రమాదాల



తర్వాత 'గోల్డెన్ అవర్'లోనే వెంటనే చికిత్స అందించడం ఈ సేవల ప్రత్యేకత. ఐసీఏటీటీ, భారత్ వంటి దేశాలలో ఇప్పటికీ అధునాతన వైద్య సదుపాయాలు అందుబాటులో లేని ప్రాంతాల్లో, ఇలా అత్యవసర వైద్యం అందించడం అత్యవసరం అంటున్నారు సంస్థ స్థాపకులు డాక్టర్ రాహుల్ సింగ్ సర్దార్, డాక్టర్ శాలిని నల్వాద్.

తమ బృందంలోని వైద్యులు, పారామెడిక్స్ యుకె %ు% ఆస్ట్రేలియా నిపుణుల సహకారంతో రూపొందించిన ప్రత్యేక ఫెలోషిప్ ప్రోగ్రాం ఫ్యామ్ ద్వారా శిక్షణ పొందుతారు. త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో ఓ లైవ్ హెమ్స్ డ్రిల్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. రోడ్డు ప్రమాదం జరిగిన 30 నిమిషాల్లోనే బాధితుడిని హాస్పిటల్‌కు చేరే విధంగా ప్రణాళిక రూపొందించబడింది.

ఈ సేవల ద్వారా, ముఖ్యంగా జాతీయ రహదారులు, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాల మరణాలను భారీగా తగ్గించగలమని సంస్థ చెబుతోంది.

## తలెత్తిన వరంగల్ యువత: రహదారి భద్రతపై నూతన దృక్పథం

హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) సంస్థ వరంగల్‌లోని గ్రీన్‌వుడ్ హై స్కూల్ (హనుమకొండ)లో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 2500 మందికి పైగా విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఆటలు, ప్రశ్నోత్తరాలు, ద్విచక్ర వాహన భద్రత, ట్రాఫిక్ నియమాలు మరియు బాధ్యతాయుత రోడ్డు ప్రవర్తనపై విద్యా సెషన్లు నిర్వహించబడినాయి. హెల్మెట్ ధరించడం, బ్లైండ్ స్పాట్స్ అవగాహన వంటి అంశాలపై ప్రాయోగిక పాఠాలు ఇవ్వబడ్డాయి. ఈ కార్యక్రమం యువతలో దృక్పథ మార్పు ద్వారా భద్రతా అలవాట్లను మేల్కొల్పే లక్ష్యంతో



రూపొందించబడింది. రహదారి భద్రత అనేది శిక్షలకే పరిమితం కాదు, ఇది ప్రాణాలను రక్షించే జీవన నైపుణ్యం అని స్పష్టంగా తెలియజేసింది.

హెచ్ఎంఎస్ఐ రహదారి భద్రతను చిన్నతనంలో నుంచే అలవరచాల్సిన జీవనశైలిగా మలచాలనే సంకల్పంతో విద్యార్థులలో చైతన్యం కలిగిస్తోంది. 2030 నాటికి పిల్లల్లో రహదారి భద్రతపై సానుకూల దృక్పథాన్ని పెంపొందించి, తర్వాత కూడా నిరంతరం విద్య అందించాలనే దిశగా పని చేస్తోంది. సంస్థ ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 10 మిలియన్ల మందికి పైగా రహదారి భద్రతా శిక్షణ అందించగా, దానికి విస్తృత శ్రద్ధతో రూపొందించిన సైంటిఫిక్ మాడ్యూళు,, వర్చువల్ రైడింగ్ సిమ్యులేటర్ మరియు కికెన్ యోసోకు శిక్షణ (కెవైటి) వంటివి ముఖ్య భాగాలుగా నిలిచాయి. ఉన్నతమైన రైడింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసి, యువతను రేపటి భద్రతగల సమాజ సృష్టికి ప్రేరేపించే పనిలో హెచ్ఎంఎస్ఐ నిబద్ధతతో ఉంది.

## రిమీడియం లైఫ్కేర్ ని శక్తివంతంగా ప్రారంభించింది

ఫార్మాస్యూటికల్ సప్లై చైన్ మరియు స్పెషాలిటీ కెమికల్స్ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న కంపెనీ అయిన రెమీడియం లైఫ్‌కేర్ లిమిటెడ్, జూన్ 30, 2025తో ముగిసిన త్రైమాసికానికి తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది, ఇది పనితీరులో గణనీయమైన మలుపును ప్రదర్శించింది. కంపెనీ ₹464.88 లక్షల పన్ను తర్వాత లాభం (పిఎటి)ను నివేదించింది, ఇది మార్చి 31, 2025తో ముగిసిన మునుపటి త్రైమాసికంలో నమోదైన ₹204.60 లక్షల నష్టం నుండి గణనీయమైన మెరుగుదల. ముఖ్యంగా, క్యూ1 పిఎటి ఇప్పటికే మొత్తం ఆర్థిక సంవత్సరం 25కి కంపెనీ మొత్తం పిఎటిని అధిగమించింది, ఇది ₹212.94 లక్షలుగా ఉంది, ఇది బలమైన కార్యాచరణ ఊపు మరియు లాభదాయకతలో పదునైన



పుంజుకోవడాన్ని హైలైట్ చేస్తుంది.

సమీక్షలో ఉన్న త్రైమాసికంలో, రెమీడియం లైఫ్‌కేర్ కార్యకలాపాల ద్వారా ₹11,336.67 లక్షల ఆదాయాన్ని ఆర్జించింది. పన్నుకు ముందు లాభం (పిబిటి) ₹571.23 లక్షలకు చేరుకుంది, ఇది ప్రభావవంతమైన వ్యయ నిర్వహణ మరియు మెరుగైన కార్యాచరణ సామర్థ్యాలపై కంపెనీ దృష్టిని ప్రతిబింబిస్తుంది. ఈ పనితీరు కంపెనీ వ్యూహాత్మక అమలు మరియు స్థితిస్థాపకతను నొక్కి చెబుతుంది, రాబోయే త్రైమాసికాల్లో నిరంతర వృద్ధికి ఇది మంచి స్థానాన్ని ఇస్తుంది.

ఈ పనితీరుపై వ్యాఖ్యానిస్తూ, రెమీడియం లైఫ్‌కేర్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆదర్శ్ ముంజాల్ ఇలా అన్నారు: "ఈ త్రైమాసికం రెమీడియం లైఫ్‌కేర్‌కు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. కార్యాచరణ సామర్థ్యం మరియు వివేకవంతమైన ఆర్థిక నిర్వహణపై మా దృష్టి కేంద్రీకరించిన వ్యూహం బలమైన మలుపుకు దారితీసింది, క్యూ1 పిఎటి మొత్తం ఆర్థిక సంవత్సరం 25 లాభాలను అధిగమించింది. మా ప్రధాన ఆరోగ్య సంరక్షణ మరియు ఔషధ విభాగాలలో వృద్ధిని నడిపిస్తూనే ఈ ఊపును పెంచుకోవడానికి మరియు మా వాటాదారులకు స్థిరమైన విలువను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము."

## ఓఆర్ఎస్ఎల్ జీరో మాంగా ఇలక్ట్రోలైట్ డ్రింక్ విడుదల

ఓఆర్ఎస్ఎల్, భారతదేశంలో నెంబర్ వన్ ఇలక్ట్రోలైట్ డ్రింక్ బ్రాండ్, తన హైడ్రేషన్ పోర్ట్‌ఫోలియోను విస్తరించి, సొక కొత్త ఉత్పత్తి ఓఆర్ఎస్ఎల్ జీరో మాంగా ఇలక్ట్రోలైట్ డ్రింక్‌ను విడుదల చేసింది. ఈ డ్రింక్ లో ఎటువంటి చక్కెర లేదు, అందులో నిజమైన మామిడి తో పాటు మూడు ముఖ్యమైన ఇలక్ట్రోలైట్స్ కలవడం వలన ఆరోగ్యకరమైన, రుచి మంచి హైడ్రేషన్ అందిస్తుంది.

కలరీలకు శ్రద్ధ వహించే వారికి, కొవ్వు తగ్గించిన ఆహారాలను పాటించే వారికి, మరియు కీటో లేదా ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ వంటి డైట్ పాటించే వారికి ఈ డ్రింక్ ప్రత్యేకంగా సరిపోతుంది.

మామిడి రుచి మరియు పుష్కలమైన హైడ్రేషన్ అందిస్తూ, ఇది ఆరోగ్యంపై దృష్టి పెట్టిన వినియోగదారులకు నచ్చే ఎంపికగా ఉంది.

కెన్వ్యూ సంస్థ ప్రకారం, ఓఆర్ఎస్ఎల్ జీరో డ్రింక్ ఆరోగ్య ప్రాముఖ్యతను పెంచే శాస్త్రీయంగా రూపుదిద్దబడిన ఉత్పత్తి. ఇది ఫార్మసీలలో, స్వయం సేవా షాపుల్లో మరియు ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్‌లలో అందుబాటులో ఉంటుందని తెలిపారు.

ఈ కొత్త ఉత్పత్తి ద్వారా కెన్వ్యూ భారతీయుల కోసం ఆరోగ్య సంరక్షణ మరింత సులభం చేయాలనుకుంటోంది.

## కోహాన్స్ లైఫ్సైన్సెస్ హైదరాబాద్ సీజీఎంపి ఫ్యాక్టరీ

కోహాన్స్ లైఫ్సైన్సెస్ 230 కోట్ల రూపాయల పెట్టుబడి ప్రకటించి హైదరాబాద్‌లో సీజీఎంపి ఒలిగోన్యూక్లియోటైడ్ ఉత్పత్తి కేంద్రాన్ని అభివృద్ధి చేస్తోంది. ఈ సదుపాయం వార్షికంగా 700 కిలోల పరిధిలో ఉన్న క్లిష్టమైన ఒలిగోన్యూక్లియోటైడ్ బిల్డింగ్ బ్లాక్స్ తయారీ సామర్థ్యాన్ని అందిస్తుంది. కోహాన్స్ ప్రత్యేక న్యూక్లియోసైడ్లు మరియు లాక్డ్ న్యూక్లిక్ ఆమ్లాల రంగంలో తన ప్రావీణ్యాన్ని వాణిజ్య స్థాయికి తీసుకువస్తోంది.

ఈ కొత్త సదుపాయం అధునాతన పర్యావరణ నియంత్రణలతో క్లాస్ 8 క్లిన్ రూమ్‌లను కలిగి, ప్రొఫెషనల్ తయారీ అవసరాలను తీర్చగలదు. ఇప్పటికే ఖాతాదారులతో చర్చలు జరుగుతున్నాయి, మరియు 2026లో అమిడైట్ వాలిడేషన్లు ప్రారంభం కానున్నాయి. ఈ పెట్టుబడి కోహాన్స్ ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య పరిష్కారాల్లో తన స్థానాన్ని మరింత బలపరుస్తుంది.

కొహాన్స్ లైఫ్సైన్సెస్ దీర్ఘకాల వ్యూహానికి అనుగుణంగా, ఈ పెట్టుబడి టెక్నాలజీ ఆధారిత నూతన థెరప్యూటిక్స్ విభాగాల్లో గ్లోబల్ విస్తరణకు దోహదపడుతుంది. ఈ సదుపాయం పరిశోధన మరియు అభివృద్ధి నుండి వాణిజ్య సరఫరా దాకా అన్ని దశల్లో కస్టమర్ అవసరాలను తీర్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. దీంతో, ఔషధ పరిశ్రమలో నూతన ఆవిష్కర్తలకు సమగ్ర, ఖర్చు-సమర్థమైన భాగస్వామ్యంగా కోహాన్స్ ముందంజ వేస్తోంది. ఇది ఇటీవల యుఎస్ లోని న్యూజెర్సీ బయో వద్ద 10 మిలియన్ డాలర్ల బైయోకన్జుగేషన్ సామర్థ్య విస్తరణతో పాటుగా జరుగుతోంది. ఈ రెండు పెట్టుబడులు కలిపి, కోహాన్స్ అధునాతన మందుల తయారీ, విస్తృత సామర్థ్యాన్ని పెంచుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య పరిష్కారాల్లో తన పాత్రను మరింతగా విస్తరించనుంది. ఈ ప్రగతి సంస్థకు తదుపరి తరం ఔషధాల అభివృద్ధిలో కీలక భాగస్వామిగా నిలవడంలో సహాయపడుతుంది.

## స్కోడా 25వ వార్షికోత్సవం సందర్భంగా కొత్త లిమిటెడ్ ఎడిషన్లు విడుదల




భారతదేశంలో తన 25వ వార్షికోత్సవం సందర్భంగా, స్కోడా ఆటో కంపెనీ కుషాక్, స్లావియా, కైలాక్ వాహనాల ప్రత్యేక లిమిటెడ్ ఎడిషన్లను విడుదల చేసింది. ఈ మోడళ్ళు ప్రత్యేక రంగులలో అందుబాటులో ఉండేలా రూపొందించబడి, 25వ వార్షికోత్సవ గుర్తింపు బ్యాడ్జ్, 360 డిగ్రీ కెమెరా, పుడిల్ లాంప్స్, అండర్బాడీ లైట్స్, మరియు బాడీ గార్నిష్‌లతో కూడిన ఉచిత యాక్సెసరీ కిట్ లభిస్తుంది. కుషాక్, స్లావియా మాంటే కార్లో వెర్షన్లు మెరుగైన డిజైన్ మరియు శక్తివంతమైన ఫీచర్లతో వస్తాయి.

కైలాక్ మోడల్ సిగ్నేచర్ం మరియు ప్రెస్టిజ్ వేరియంట్లపై ప్రత్యేక ఎడిషన్‌గా అందుబాటులో ఉంటుంది. కేవలం 500 యూనిట్లే ప్రతి మోడల్‌కు మాత్రమే అందుబాటులో ఉండగా, ఇవి పరిమిత పరిమాణంలో మాత్రమే లభిస్తాయి. ధరల పరంగా కుషాక్ రూ. 16.39 లక్షల నుంచి ప్రారంభమవుతుంది, స్లావియా రూ. 15.63 లక్షలు, మరియు కైలాక్ రూ. 11.25 లక్షల నుంచి లభిస్తుంది. ఈ లిమిటెడ్ ఎడిషన్లు స్కోడా అభిమానులకు సమర్పించిన ఓ ప్రత్యేక శుభాకాంక్షల రూపం.

## వివో వి60: డిజైన్, కెమెరా, పనితీరు నూతన శిఖరం



వివో వి60 భారత మార్కెట్‌లో విడుదలైంది, దీని ధర రూ. 36,999 నుంచి మొదలవుతుంది. ఇది 6500 ఎంఏహెచ్ బ్యాటరీ ఉన్న భారతదేశంలోనే అతి సన్నని స్మార్ట్‌ఫోన్‌గా నిలిచింది. 50ఎంపి జీస్ టెలిఫోటో కెమెరాతో కూడిన క్వాడ్-కెమెరా వ్యవస్థ, స్నాప్‌డ్రాగన్ 7 జెన్ 4ప్రాసెసర్, 4 కె వీడియో రికార్డింగ్, మరియు ఇండియాకు ప్రత్యేకంగా రూపొందించిన వెడ్డింగ్ వ్లాగ్ ఫీచర్‌తో ఇది అధునాతన ఫోటోగ్రఫీ, డిజైన్, పనితీరు కోసం రూపొందించబడింది.

వివో వి60 ఫన్‌టచ్ %ూా% 15 ఆధారితమైన ఆండ్రాయిడ్ 15పై పనిచేస్తుంది. దీని ఐపి68, ఐపి69 వాటర్ అండ్ డస్ట్ రెసిస్టెన్స్, డైమండ్ షీల్డ్ గ్లాస్, 90వా ఫాస్ట్ చార్జింగ్ వంటి లక్షణాలు దీన్ని బలమైనదిగా చేస్తాయి. దీన్ని భారతదేశంలోని గ్రేటర్ నోయిడాలో తయారు చేశారు. వివో జెమినీ ఏఐ సహాయంతో పాటు, నాలుగు సంవత్సరాల %ూా% అప్‌డేట్లు మరియు ఆరు సంవత్సరాల భద్రతా అప్‌డేట్లు అందించడం దీన్ని దీర్ఘకాలికంగా వాడదగినదిగా చేస్తుంది.

## కొత్త ఫీచర్లు తో సిట్రోయిన్ సీ3ఎక్స్ విడుదల



సిట్రోయిన్ ఇండియా సీ3ఎక్స్ అనే నూతన ఎస్యూవీ మోడల్‌ను విడుదల చేసింది. ఈ కొత్త వాహనం ₹5.25 లక్షల ప్రారంభ ధరతో అందుబాటులోకి వచ్చింది. ఇందులో ప్రోక్సీ-సెన్స్ ప్యాసివ్ ఎంట్రీ, స్పీడ్ లిమిటర్ ఉన్న క్రూస్ కంట్రోల్, హాలో 360 డిగ్రీ కెమెరా, ఆటో డిమ్మింగ్ రియర్ వ్యూ అద్దం, పూర్తి ఎల్ఈడీ లైట్లు వంటి విభాగంలోనే మొదటి సాంకేతికతలు ఉన్నాయి. అంతేగాక, 10.25 అంగుళాల టచ్ స్క్రీన్, వైర్లెస్ మొబైల్ అనుసంధానం, ట్రాపికల్ ఆటోమేటిక్ ఏసీ, మెట్రోపాలిటన్ లెదర్ ఇంటీరియర్ వంటి ఫీచర్లు ఈ కారును ప్రత్యేకంగా నిలిపాయి.

ఈ వాహనం రెండు ఇంజిన్ ఎంపికలతో వస్తోంది %-% 1.2 లీటర్ ప్యూర్‌టెక్ 82 నాచురల్ మరియు 1.2 లీటర్ ప్యూర్‌టెక్ 110 టర్బో. మాన్యువల్, ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌లతో లభిస్తుంది. 19.3 కిలోమీటర్ల మైలేజీతో పాటు 0 నుండి 100 కి.మీ. వేగాన్ని 10 సెకన్లలో చేరే సామర్థ్యం కలదు. ఈ కారులో 6 ఎయిర్‌బ్యాగులు, ఎలక్ట్రానిక్ స్థిరత్వం వ్యవస్థ, హిల్ హోల్డ్ అసిస్టెంట్, ఐసోఫిక్స్ పిల్లల సీటు మౌంటింగ్, టైర్ ప్రెజర్ మానిటరింగ్ వంటి భద్రతా ఫీచర్లు ఉన్నాయి. సెప్టెంబర్ మొదటి వారంలో డెలివరీలు ప్రారంభం కానున్న ఈ వాహనం 7 రంగుల్లో, మూడు ఇంటీరియర్ డిజైన్‌లలో లభించనుంది.

## రాజస్థాన్‌లో అమృత్ సరోవర్ పునరుద్ధరణ



రాజస్థాన్‌లో నీటి కొరతను ఎదుర్కొంటున్న గ్రామాల్లో కోకాకోలా ఇండియా ఫౌండేషన్ (అనందన) చేపట్టిన అమృత్ సరోవర్ పునరుద్ధరణ కార్యక్రమం గ్రామీణ జీవన విధానాన్ని మార్చింది. "రిఫ్రెషింగ్ డిఫరెన్స్" క్యాంపెయిన్ భాగంగా విడుదల చేసిన వీడియో సిరీస్ ద్వారా, సికార్ జిల్లాలోని పండ్లు పండని పొలాలు, ఎండిపోయిన బావులు ఇప్పుడు నీటితో నిండిన తోటలుగా మారిన అనుభవాలను గ్రామస్తులే వివరించారు. చెక్‌డ్యామ్‌లు, చెరువుల పునరుద్ధరణ, భూగర్భజల పునఃపూరణ ద్వారా 6 గ్రామాల్లో 18,000 మందికి పైగా లబ్ధి పొందారు. ఈ చర్యలు పశువుల నీటి అవసరాలను తీర్చడమే కాదు, రైతులకు మెరుగైన దిగుబడులు అందించాయి.

సామాజిక అభివృద్ధి సంస్థ సారా భాగస్వామ్యంతో అమలు చేసిన ఈ కార్యక్రమం కేవలం నిర్మాణాలకే పరిమితం కాకుండా, గ్రామీణులలో భాగస్వామ్య భావనను పెంపొందించింది. మహిళలకు సమాన వేతనం, "బేర్‌ఫుట్ ఇంజినీర్లుగా" శిక్షణ, గ్రామాభివృద్ధి కమిటీలు ఏర్పాటు వంటి చర్యలతో సంఘసంఘటితమైన నీటి నిర్వహణను సాధించారు. ఆనందన ద్వారా 13 నగరాల్లో 20 పైగా నీటి ప్రాజెక్టులు విజయవంతంగా అమలయ్యాయి. ఇవి సముదాయ ఆరోగ్యం, వ్యవసాయం మరియు పర్యావరణ స్థిరత్వాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించాయి.

## సెల్సియస్ లాజిస్టిక్స్ ఫార్మా కోల్డ్ చైన్ రంగంలోకి ప్రవేశం



టెక్నాలజీ ఆధారిత కోల్డ్ చైన్ సేవలలో భారతదేశంలో అగ్రగామిగా ఉన్న సెల్సియస్ లాజిస్టిక్స్, ఇప్పుడు ఫార్మాస్యూటికల్ సరఫరా గొలుసు నిర్వహణకు ప్రత్యేకంగా రూపొందించిన విభాగం సెల్సియస్ం ను ప్రారంభించింది. ఈ కొత్త విభాగం ద్వారా టెంపరేచర్-సెన్సిటివ్ ఔషధాల పంపిణీ, రియల్‌టైమ్ ట్రాకింగ్, ఏఐ ఆధారిత రూట్ ఆప్టిమైజేషన్, మరియు పూర్తి స్థాయి జిడిపి (వస్తువుల పంపిణీ పద్ధతులు) అనుసరణతో కూడిన సేవలను అందించనుంది. మొత్తం ₹50 కోట్ల పెట్టుబడిలో ₹35 కోట్లు ప్రత్యేక ఫార్మా రీఫర్ వాహనాల కోసం, మరో ₹10%-%15 కోట్లు ఫార్మా కొరియర్ వ్యవస్థ అభివృద్ధికి ఖర్చుచేయనున్నారు. ఈ విభాగాన్ని సమర్థంగా నడిపేందుకు 30%-%40 మంది ప్రత్యేక నిపుణులను నియమించనున్నారు.

## టీచర్స్ విస్కీ కొత్త రూపంతో పునర్జీవనం పొందింది




టీచర్స్ విస్కీ, ప్రపంచ ప్రసిద్ధ స్కాచ్ విస్కీ బ్రాండ్, తన 195 సంవత్సరాల సంపదను కొత్త ఆధునిక రూపంతో తెలంగాణలో పరిచయం చేసింది. ఈ కొత్త రూపం సంప్రదాయాన్ని గౌరవిస్తూ, ప్రీమియం వినియోగదారులకు ఆకర్షణీయంగా రూపుదిద్దుకుంది. బ్రాండ్ వ్యవస్థాపకుడైన విలియం టీచర్స్ సంకల్పాన్ని ప్రతిబింబిస్తూ, స్మూత్ మరియు ప్రత్యేకమైన ధూమ్రపు రుచిని కొనసాగిస్తుంది.

లండన్‌లోని ప్రముఖ డిజైన్ బ్రిడ్జ్ అండ్ పార్ట్నర్స్ సహకారంతో ఈ మార్పు జరిగింది. బాటిల్ నిర్మాణం, ప్యాకేజింగ్ డిజైన్‌లో సాంప్రదాయభరితమైన డబ్ల్యుటి హాల్మార్క్ ఉపయోగించి, బ్రాండ్ స్థాయి మరియు వ్యక్తిత్వాన్ని ఎత్తిచూపుతోంది. రంగు, ఎంబోసింగ్ వంటి ఆధునిక తాకతలతో, టీచర్స్ విస్కీ ప్రత్యేకతను ప్రదర్శిస్తుంది.

సుంతోరీ గ్లోబల్ స్పిరిట్స్ మార్కెటింగ్ సీనియర్ డైరెక్టర్ రిషి వల్లి ప్రకారం, ఈ రూపాంతరం టీచర్స్ 200 ఏళ్ల వారసత్వాన్ని స్మరించుకుని, ఆధునిక వినియోగదారుల సంస్కృతి భావనతో అనుసంధానం చేస్తుంది. ఉత్తమత, నాణ్యతను ఎప్పటికీ నమ్మిన బ్రాండ్ ఈ మార్పుతో మరింత బలోపేతమవుతోంది.



# బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఉగ్ర సంస్థే

- అధికారికంగా ప్రకటించిన అగ్రరాజ్యం అమెరికా
- దాని అనుబంధ సంస్థ 'ది మజీద్ బ్రిగేడ్'ను కూడా జాబితాలో చేర్చు

వాషింగ్టన్ : ప్రస్తుతం పాకిస్థాన్కు బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ తలనొప్పిగా మారిన సంగతి తెలిసిందే. తమకు స్వాతంత్ర్యం కావాలని గత కొన్నేళ్లుగా పాక్లో దాడులు చేస్తున్నారు. ఇటీవల కూడా బీఎల్ఏ.. ట్రైన్ హైజాక్ చేయడం, కాల్పులు జరగపడం లాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. అయితే తాజాగా ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీని విదేశీ ఉగ్రవాద సంస్థగా అధికారికంగా ప్రకటించింది. అంతేకాదు దాని అనుబంధ సంస్థ అయిన 'ది మజీద్ బ్రిగేడ్'ను కూడా ఈ జాబితాలో చేర్చింది. ఇటీవల పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అమెరికాకు వెళ్లిన సంగతి తెలిసిందే. అక్కడ ఆయన బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీపై ప్రపంచ స్థాయిలో కఠినంగా చర్యలు తీసుకోవాలని అమెరికాకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలోనే అమెరికా.. తమ ప్రాంతంలోని ఖనిజ వనరులను దోపిడి చేస్తోందని, స్థానిక బలూచ్ సమాజంపై వివక్ష చూపిస్తోందని ఆరోపణలు చేస్తోంది. ఈ క్రమంలోనే తమకు స్వాతంత్ర్యం కావాలని పాక్ ప్రభుత్వంతో పోరాటం చేస్తోంది. ఇందులో భాగంగానే పలు ప్రాంతాల్లో దాడులకు పాల్పడుతోంది. ఇప్పటికే పాకిస్థాన్ బీఎల్ఏను ఉగ్రసంస్థగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజాగా అమెరికా కూడా బీఎల్ను విదేశీ ఉగ్రవాద సంస్థగా ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. పాకిస్థాన్ ప్రభుత్వం అమెరికా నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసింది. మరోవైపు బీఎల్ఏ వేర్పాటువాదులు అమెరికా నిర్ణయంపై తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు.

# ఏపీలో కొత్త సెమీకండక్టర్ల యూనిట్

- ఆంధ్రప్రదేశ్తో పాటు ఒడిశా, పంజాబ్ రాష్ట్రాలలో ఏర్పాటు
- రూ. 4,594 కోట్ల పెట్టుబడితో నాలుగు కొత్త ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం
- భారతదేశ సాంకేతిక సామర్థ్యాన్ని పెంచి, ఉపాధిని సృష్టించడమే లక్ష్యం
- డిజిటల్ ఇండియాను మరింత బలోపేతం చేసే దిశగా కృషి
- కేంద్ర కేబినెట్ వివరాలు వెల్లడించిన కేంద్ర సమాచార, ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ: దేశంలో సెమీకండక్టర్ తయారీని ప్రోత్సహించడానికి కేంద్ర మంత్రివర్గం ఒక పెద్ద ముందడుగు వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో నాలుగు కొత్త ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ తోపాటు ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల్లో ఏర్పాటు చేయనుంది. ఈ పథకాలలో మొత్తం రూ.4,594 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు కేంద్ర సమాచార, ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. గతంలో ప్రభుత్వం ఆరు సెమీకండక్టర్ ప్రాజెక్టులను ఆమోదించిందని, ఇప్పుడు మరో నాలుగు ప్రాజెక్టులను చేర్చడంతో ఈ సంఖ్య 10కి చేరుకుందని ఆయన అన్నారు. చిప్ తయారీలో భారతదేశాన్ని స్వావలంబన చేసే దిశలో ఈ దశ ముఖ్యమైనదిగా పరిగణిస్తున్నారు. సెమీకండక్టర్ రంగంలో ఈ పెట్టుబడి సాంకేతిక సామర్థ్యాలను పెంచడమే కాకుండా డిజిటల్ ఇండియా దార్శనికతను కూడా బలోపేతం చేస్తుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ ప్రాజెక్టుల కింద ఆధునిక ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇది ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, రక్షణ వంటి రంగాలలో దేశం విదేశీ దేశాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. ఈ ప్రాజెక్టులు స్థానికంగా కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని, పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేస్తాయని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర కేబినెట్ సమావేశంలో, సెమీకండక్టర్ రంగంపై మాత్రమే కాకుండా ఇతర ముఖ్యమైన రంగాలపై కూడా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో మూడు ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు. మొదట, నాలుగు కొత్త సెమీకండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. రెండవది, లక్నో మెట్రో రైల్ ఫేజ్-1బికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఇది నగర ట్రాఫిక్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తుంది. మూడవది, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడానికి టాటో-జలవిద్యుత్ ప్రాజెక్టుకు ఆమోదం లభించింది. ఈ మూడు నిర్ణయాలు దేశ మౌలిక సదుపాయాలు, ఇంధన భద్రతను బలోపేతం చేయడానికి మోదీ సర్కార్ ముందడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పంజాబ్లలో ఏర్పాటు చేయబోయే ఈ సెమీకండక్టర్ ప్లాంట్లు స్థానిక పరిశ్రమలకు కొత్త దిశానిర్దేశం చేయడమే కాకుండా సాంకేతిక సరఫరా గొలుసును బలోపేతం చేస్తాయి. ఇది ఈ రాష్ట్రాల్లో పరిశ్రమలను విస్తరిస్తుంది. ఆర్థిక వ్యవస్థకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుస్తుంది. రూ. 4,594 కోట్ల ఈ పెట్టుబడి ప్రాంతీయ అభివృద్ధి, ఉపాధి కల్పనలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇటువంటి ప్రాజెక్టులు భారతదేశం ప్రపంచ సాంకేతిక పటంలో మరింత సమర్థవంతంగా స్థిరపడటానికి సహాయపడతాయని నిపుణులు భావిస్తున్నారు. మంత్రి వర్గం మరిన్ని నిర్ణయాలు లక్నో మెట్రో రైలు ప్రాజెక్ట్ దశ-1బి నగర మౌలిక సదుపాయాల అభివృద్ధిలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. దశ-1%దీ% నగరంలో మెట్రో రైలు నెట్వర్క్ యొక్క ప్రధాన విస్తరణగా పనిచేస్తుంది. మెరుగైన కనెక్టివిటీ: లక్నో మెట్రో ప్రాజెక్ట్ యొక్క దశ-1బి సుమారు 11.165 కి.మీ. కొత్త మెట్రో లైన్లను ప్రవేశపెడుతుంది, ప్రస్తుతం సమర్థవంతమైన కనెక్టివిటీ లేని నగరంలోని పురాతన మరియు అత్యంత జనసాంద్రత కలిగిన ప్రాంతాలలో ప్రజా రవాణాను గణనీయంగా మెరుగుపరుస్తుంది. ఈ దశ పాత లక్నోలోని కీలక మండలాలను సజావుగా అనుసంధానించడం లక్ష్యంగా పెట్టుకుంది, వీటిలో అమీనాబాద్, యహియాగంజ్, పాండేగంజ్ మరియు చౌక్ వంటి వాణిజ్య కేంద్రాలతో పాటు కీలకమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, ముఖ్యంగా కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీ (మెడికల్ కాలేజ్) ఉంది. అలాగే బారా ఇమాంబర, చోటా ఇమాంబర, భూల్ భులయ్య, క్లాక్ టవర్ మరియు రూమి దర్వాజా వంటి ప్రధాన పర్యాటక ఆకర్షణలు చారిత్రాత్మక ఆహార సంస్కృతికి ప్రసిద్ధి చెందిన వంట గమ్యస్థానాలు గా ఉన్నాయి. ఈ ముఖ్యమైన ప్రాంతాలను మెట్రో నెట్వర్కో అనుసంధానించడం ద్వారా, ఫేజ్-1దీ కనెక్టివిటీని మెరుగుపరచడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలు, పర్యాటకాన్ని ప్రేరేపిస్తుంది మరియు నివాసితులు మరియు సందర్శకులకు పట్టణ చలనశీలతను సులభతరం చేస్తుంది. ట్రాఫిక్ రద్దీలో తగ్గింపు: సమర్థవంతమైన ప్రత్యామ్నాయ రోడ్డు రవాణాగా మెట్రో రైలు మరియు లక్నో నగరంలో మెట్రో రైలు నెట్వర్కు పొడిగింపుగా ఫేజ్-1తో ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చని భావిస్తున్నారు మరియు ముఖ్యంగా పాత లక్నో యొక్క రద్దీగా ఉండే మార్గాలపై ప్రభావం చూపుతుంది. రోడ్డు ట్రాఫిక్ తగ్గడం వల్ల వాహనాల కదలిక సజావుగా సాగుతుంది, ప్రయాణ సమయం తగ్గుతుంది, మొత్తం రోడ్డు భద్రత పెరుగుతుంది. పర్యావరణ ప్రయోజనాలు: లక్నో నగరంలో ఫేజ్-1బి లక్నో మెట్రో రైలు ప్రాజెక్ట్ అదనంగా ఉండటం మరియు మొత్తం మెట్రో రైలు నెట్వర్క్ పెరుగుదల,



సాంప్రదాయ శిలాజ ఇంధన ఆధారిత రవాణాతో పోలిస్తే కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుంది.్న ఆర్థిక వృద్ధి: తగ్గిన ప్రయాణ సమయాలు మరియు విమానాశ్రయం, రైల్వే స్టేషన్లు మరియు బస్ డిపోలు వంటి నగరంలోని వివిధ ప్రాంతాలకు మెరుగైన ప్రాప్యత వ్యక్తులు తమ కార్యాలయాలు మరియు గమ్యస్థానాలను మరింత సమర్థవంతంగా చేరుకోవడానికి వీలు కల్పించడం ద్వారా ఉత్పాదకతను పెంచుతుంది. అలాగే, మెరుగైన కనెక్టివిటీ స్థానిక వ్యాపారాలను, ముఖ్యంగా కొత్త మెట్రో స్టేషన్ల సమీపంలోని ప్రాంతాలలో ఉత్తేజపరుస్తుంది, ఇది గతంలో తక్కువ ప్రాప్యత ఉన్న ప్రాంతాలలో పెట్టుబడి మరియు అభివృద్ధిని కూడా ఆకర్షించగలదు.్న సామాజిక ప్రభావం: లక్నోలో ఫేజ్-1బి మెట్రో రైలు నెట్వర్క్ విస్తరణ ప్రజా రవాణాకు మరింత సమానమైన ప్రాప్యతను అందిస్తుంది, విభిన్న సామాజిక-ఆర్థిక సమూహాలకు ప్రయోజనం చేకూరుస్తుంది మరియు రవాణా అసమానతలను తగ్గిస్తుంది, ఇది ప్రయాణ సమయాలను తగ్గించడం మరియు అవసరమైన సేవలకు ప్రాప్యతను మెరుగుపరచడం ద్వారా అధిక నాణ్యత గల జీవనానికి దోహదం చేస్తుంది. ఫేజ్-1బి లక్నో మెట్రో రైలు ప్రాజెక్ట్ నగరానికి పరివర్తనాత్మక అభివృద్ధిగా ఉండబోతోంది. ఇది మెరుగైన కనెక్టివిటీ, తగ్గిన ట్రాఫిక్ రద్దీ, పర్యావరణ ప్రయోజనాలు, ఆర్థిక వృద్ధి మరియు మెరుగైన జీవన నాణ్యతను అందిస్తుందని హామీ ఇస్తుంది. కీలకమైన పట్టణ సవాళ్లను పరిష్కరించడం ద్వారా మరియు భవిష్యత్తు విస్తరణకు పునాది వేయడం ద్వారా, నగరం యొక్క అభివృద్ధి పథం మరియు స్థిరత్వాన్ని రూపొందించడంలో ఫేజ్-1%దీ% కీలక పాత్ర పోషిస్తుంది.

# భారత్ దౌత్యవేత్తలకు గ్యాస్, వాటర్ కట్!

### కఠినంగా వ్యవహరించాలని పాక్ ప్రభుత్వ నిర్ణయం



న్యూఢిల్లీ : పాకిస్థాన్ మరోసారి భారత్ విషయంలో తన వక్రబుద్ధిని చూపించింది. ఇస్లామాబాద్లోని భారత దౌత్యవేత్తల పట్ల పాకిస్థాన్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. దౌత్యవేత్తల నివాసాలకు నీరు, గ్యాస్ వార్త పత్రికలు వంటి నిత్యావసర వస్తువల సరఫరాను నిలిపివేసినట్లు అంతర్జాతీయ మీడియా రాసుకొచ్చింది. అంతేకాకుండా భారత రాయబారులపై నిఘాను కూడా పెంచినట్లుగా తెలుస్తోంది. భారత దౌత్యవేత్తల కార్యకలాపాలను నిశితంగా గమనించడానికి అదనపు సిబ్బందిని నియమించినట్లు తెలుస్తోంది. మీడియా కథనాలు ప్రకారం, భారత హైకమిషన్ ప్రాంగణంలో గ్యాస్ పైప్లైన్లు ఉన్నప్పటికీ సరఫరాను ఉద్దేశపూర్వకంగా నిలిపివేశారు. అంతకుముందుకు గ్యాస్ సిలిండర్ల విక్రేతలను కూడా భారత సిబ్బందికి అమ్మకూడదని ఆదేశాలు ఇచ్చారు. దీంతో భారత రాయబారులు అధిక ధరలకు ప్రత్యామ్నాయాలను వెతకాల్సి వస్తోంది. గ్యాస్ను మాత్రమే కాకుండా రాయబారి కార్యాలయానికి తాగునీటి అందించే సంస్థకు సరఫరాను నిలిపివేయమని ఆదేశించారు. ఇస్లామాబాద్లోని వ్యాపారలకు భారత దౌత్యవేత్తలకు తాగునీటిని అమ్మవద్దని సూచించారు. దీని వల్ల వారు సురక్షితం కాని టాప్ వాటర్ సురక్షితం కానందున్న దౌత్యవేత్తల కుటుంబాలకు సమస్యను కలిగించింది. పత్రికల సరఫరాదారులకు కూడా న్యూస్ పేపర్స్ ఇవ్వకూడదని ఆదేశించారు. దీనిపై భారత ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించనప్పటికీ, ఉన్నతాధికారులు స్పందించినట్లు కథనాలు వచ్చాయి. ఉద్దేశపూర్వకంగా, ప్రణాళికాబద్ధంగా చేసిన చర్యగా భారత ఉన్నతాధికారులు అభివర్ణించిట్లుగా సమాచారం. అంతేకాకుండా దౌత్యవేత్తల పనిని, గౌరవాన్ని కాపాడే వియన్నా ఒప్పందాన్ని ఉల్లంఘించడమే అవుతుంది పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు రెండు దేశాల మధ్య ఉన్న ఉద్రిక్తతలను మరింత పెంచవచ్చని కూడా హెచ్చరించారు. అయితే పాక్ చేసిన పనికి ప్రతీకారంగా దిల్లీలోని పాక్ దౌత్యవేత్తలకు వార్తాపత్రికలు నిలిపివేసినట్లు తెలుస్తోంది.

**ఇదే మొదటిసారి కాదు :** ఇస్లామాబాద్లోని భారత రాయబారులకు ఇలా చేయడం ఇదేమి మొదటిసారి కాదు. 2019 పుల్వామా దాడి తర్వాత భారత్ సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించినప్పుడు కూడా పాకిస్థాన్ ప్రభుత్వం ఇలానే చేసింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రికత్తలు తీవ్రమయ్యాయి. అందుకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ను చేపట్టి పాక్ ఉగ్రస్థావరాలపై దాడులు చేసింది. అంతేకాకుండా సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. తాజా పరిణామంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింతగా క్షీణించే అవకాశం ఉంది.




# పౌరసత్వానికి ఆధార్ చెల్లదు

- దానిని పరిగణనలో తీసుకోలేమన్న ఈసీ వ్యాఖ్యలు సహేతుకం
- ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టే అధికారం ఈసీఐ ఉందా? అని నిర్ణయించాలి
- అలాంటి అధికారం లేనట్టయితే ఈ అంశం ఇక్కడితో ముగుస్తుంది
- ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియపై ఎలాంటి అభ్యంతరాలుండాల్సిన అవసరంలేదు
- సుప్రీం జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: ఆధార్ సేవలను కీలకమైన గుర్తింపు డాక్యుమెంట్గానే పరిగణనలోకి తీసుకుంటున్నామని, భారతదేశ పౌరసత్వానికి అది కచ్చితమైన ప్రూఫ్ కాదని, సరైన వెరిఫికేషన్ తప్పనిసరని ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న వైఖరిని సుప్రీంకోర్టు సమర్థించింది. బిహార్ ప్రత్యేక సమగ్ర సవరణ కు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఆధార్ను కంక్లూజివ్ ప్రూఫ్గా ఆమోదించలేమని ఎన్నికల కమిషన్ చెప్పడం సరైనదేనని జస్టిస్ సూర్య కాంత్ అన్నారు. ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టే అధికారం ఈసీఐకి ఉందా అనే ప్రాథమిక అంశాన్ని నిర్ణయించాల్సి ఉంటుందని జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. అలాంటి అధికారం లేనట్టయితే ఈ అంశం ఇక్కడితో ముగుస్తుందని, ఆ అధికారం ఈసీఐకి ఉన్నట్లయితే ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియపై ఎలాంటి అభ్యంతరాలు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. పిటిషనర్ల తరపు న్యాయవాది కపిల్ సిబాల్ తన వాదన వినిపిస్తూ, 1950 తర్వాత పుట్టిన ప్రతివ్యక్తి భారతదేశ పౌరుడేనని, అయితే ప్రస్తుతం జరుగుతున్న ఎక్సర్సైజ్లో విధానపరమైన తీవ్ర తప్పిదాలున్నాయని అన్నారు. ఉదాహరణగా ఒక చిన్న అసెంబ్లీ నియోజకవర్గంలో నివసిస్తున్న 12 మందిని చనిపోయినట్టు పేర్కొన్నారని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించ లేదని అన్నారు. పోల్ ప్యానెల్ సరైన విధానాన్ని అనుసరించకపోవడం వల్ల పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగింపు జరిగిందని, ముఖ్యంగా అవసరమైన దరఖాస్తులు సమర్పించలేక పోయిన వారిపై ఈ ప్రభావం ఉంటుందని అన్నారు. 2003 ఓటర్ల జాబితాలో పేరున్న వారిని కూడా కొత్తగా ఫామ్లు సమర్పించమనడం, అలా చేయని పక్షంలో రెసిడెన్సో ఎలాంటి మార్పు లేనప్పటికీ వారిని తొలగించడం జరుగుతుందన్నారు. ఈసీఐ ప్రకటించిన గణాంకాల ప్రకారం 7.24 కోట్ల మంది అవసరమైన ఫామ్స్ దాఖలు చేశారని, అయినా 65 లక్షల మంది ఓటర్ల పేర్లు సరైన వెరిఫికేషన్ లేకుండా తొలగించారని అన్నారు. పేర్ల తొలగింపును బలపరచే ఎలాంటి సర్వే నిర్వహించ లేదని అఫిడవిట్లో ఎన్నికల కమిషన్ అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్టు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్టు ప్రకటించడం వంటి తప్పదాలని సరిదిద్ద వచ్చన్నారు. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని కోర్టుకు విన్నవించారు. ఈ క్రమంలోనే వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది.

# జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణపై విచారణ

### విచారణకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసిన లోక్సభ స్పీకర్ ఓంబిర్లా

న్యూఢిల్లీ : ఇంట్లో భారీ మొత్తంలో లెక్కలో లేని సొమ్ము బయటపడిన కేసులో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్వర్మపై ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానాన్ని లోక్సభ స్పీకర్ ఓం బిర్లా ఆమోదించారు. జస్టిస్ యశ్వంత్వర్మపై వచ్చిన ఆరోపణలపై విచారణకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేశారు. ఈ త్రిసభ్య కమిటీలో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, న్యాయవాది బీవీ ఆచార్య సభ్యులుగా ఉన్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై వచ్చిన ఆరోపణలపై త్రిసభ్య కమిటీ విచారణ చేయనుంది.

**అప్పటి వరకు పెండింగ్ :** జస్టిస్ యశ్వంత్వర్మ అభిశంసన తీర్మానంపై 146 మంది ఎంపీలు సంతకం చేయగా, దానిని తాజాగా స్పీకర్ ఆమోదించారు. "తాము ఏర్పరిచిన కమిటీ వీలైనంత త్వరగా తన నివేదిక సమర్పిస్తుందని, అది అందే వరకు ఈ ప్రతిపాదన పెండింగ్లో ఉంటుంది" అని స్పీకర్ స్పష్టం చేశారు.

**అభిశంసన చేస్తారిలా!**

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 124 (4) ప్రకారం, ఒక న్యాయమూర్తిని పదవి నుంచి అభిశంసన చేయడానికి వీలుంటుంది. ఇప్పుడు లోక్ సభ ఏర్పాటు చేసి కమిటీకి సాక్ష్యులను పిలిచి, వారిని ప్రశ్నించే అధికారం ఉంటుంది. సదరు కమిటీ సాక్ష్యులను విచారించి, అన్ని అంశాలను పరిశీలించి తన తుది నివేదికను స్పీకర్కు అందిస్తుంది. స్పీకర్ సదరు నివేదికను సభ ముందు ఉంచుతారు. నివేదిక ప్రకారం, సదరు న్యాయమూర్తి దోషి అని తేలింది అనుకుందాం. అప్పుడు న్యాయమూర్తి అభిశంసనపై ముందుగా ఒక సభలో ఓటింగ్ నిర్వహిస్తారు. అక్కడ అది ఆమోదం పొందితే, రెండో సభలోనూ దానిని ఓటింగ్కు పెడతారు. నిబంధనల ప్రకారం, న్యాయమూర్తిని అభిశంసించాలంటే- లోక్సభ, రాజ్యసభ రెండింటిలోనూ, హాజరు అయ్యి ఓటు వేసిన వారిలో కనీసం మూడింట రెండు వంతుల మంది అభిశంసనకు అనుకూలంగా ఓటు వేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం జస్టిస్ వర్మ అభిశంసన విషయంలో అధికార ఎన్డీఏ ప్రభుత్వంతో పాటు, విపక్షాలు కూడా ఒకే అభిప్రాయాన్ని కలిగి ఉన్నాయి. కనుక అభిశంసన ప్రక్రియ సజావుగా సాగిపోతుందని భావిస్తున్నారు.

**ఇంతకీ ఏం జరిగింది?**

ఈ ఏడాది మార్చి 14న దిల్లీలోని జస్టిస్ యశ్వంత్వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. అయితే ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన కరెన్సీ నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి,



ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించవద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ తగు విచారణ జరిపి నివేదిక సమర్పించింది. అందులో డబ్బు బయటపడిన మాట వాస్తవమేనని నిర్ధరించింది. తరువాత జస్టిస్ వర్మ దీనిని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అంతేకాదు జస్టిస్ వర్మను తొలగించాలని సీజేఐ- రాష్ట్రపతికి సిఫార్సు చేశారు. ఈ క్రమంలోనే ఆయన అభిశంసన అంశం పార్లమెంట్ ముందుకు వచ్చింది.

# పతంజలిపై ఐఎంఏ పిటిషన్ కొట్టివేత..!

### ప్రకటనలకు రాష్ట్రాల నుండి అనుమతి తీసుకోవలసిన అవసరం లేదని సుప్రీం స్పష్టీకరణ




న్యూఢిల్లీః సాంప్రదాయ వైద్యాన్ని తప్పుదారి పట్టించే ప్రకటనలకు సంబంధించిన కేసు విచారణను ముగిసింది. సుప్రీంకోర్టులో పతంజలికి ఊరట లభించింది. ప్రకటనలకు ముందస్తు అనుమతి అవసరమని గతంలో ఇచ్చిన స్టేను కూడా ఇది తొలగించింది. సాంప్రదాయ వైద్యానికి సంబంధించిన తప్పుదారి పట్టించే ప్రకటనలపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దాఖలు చేసిన పిటిషన్ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆధునిక వైద్యాన్ని అవమానించే, నిరాధారమైన ఆరోగ్య వాదనలు చేసే ప్రకటనలను పేర్కొన్న పతంజలి ఆయుర్వేదపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దాఖలైన పిటిషన్తో ఈ కేసు ప్రారంభమైంది. కోర్టు ఒకసారి అటువంటి ప్రకటనలపై తాత్కాలిక నిషేధం విధించింది. పతంజలి ప్రమోటర్లు బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణలపై ధిక్కార చర్యలను ప్రారంభించింది. నిజానికి, జూలై 1, 2024న, ఆయుష్ మంత్రిత్వ శాఖ (ఆయుర్వేదం, యోగా, ప్రకృతివైద్యం, యునాని, సిద్ధ మరియు హోమియోపతి) 1945 డ్రగ్స్, కాస్మెటిక్స్ నియమాలకు సంబంధించిన నియమాన్ని మార్చింది. ఈ మార్పుకు ముందు, కంపెనీలు ఆయుర్వేద, సిద్ధ లేదా యునాని మందులను ప్రకటించే ముందు రాష్ట్ర లైసెన్సింగ్ అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందవలసి ఉండేది. తద్వారా తప్పుడు లేదా అతిశయోక్తి వాదనలను నిరోధించవచ్చు. కానీ మార్పు తర్వాత, ఇది ఇకపై అవసరం లేదు. అయితే ఆమోదం అవసరాన్ని సమర్థిస్తూ, ఆగస్టు 2024లో సుప్రీంకోర్టు బెంచ్ ఈ నిబంధన తొలగింపును తాత్కాలికంగా నిలిపివేసింది. అయితే, సోమవారం(ఆగస్టు 11), న్యాయమూర్తులు బివి నాగరత్న, కెవి విశ్వనాథన్ ధర్మాసనం ఆ ఉత్తర్వును రద్దు చేసింది. కేంద్రం చట్టబద్ధంగా తొలగించిన తర్వాత కోర్టు ఒక నియమాన్ని తిరిగి స్థాపించలేమని జస్టిస్ నాగరత్న అన్నారు. ఒక నియమాన్ని ఆమోదించిన తర్వాత దానిని అమలు చేయడానికి లేదా దానిపై చట్టం చేయడానికి న్యాయవ్యవస్థకు హక్కు లేదని అభిప్రాయపడ్డారు. ఈ నియమాన్ని తొలగించడాన్ని వ్యతిరేకిస్తున్న న్యాయవాదులు తప్పుదారి పట్టించే వాదనలు రోగులకు హాని కలిగిస్తాయని వాదించారు. గతంలో, బాబా రాందేవ్ మరియు ఆచార్య బాలకృష్ణలకు తప్పుదారి పట్టించే ప్రకటనలు, పతంజలి, పతంజలి యజమానులపై నియంత్రణ అధికారుల చర్య తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల కోర్టు కొన్ని సూచనలు ఇచ్చింది. పతంజలి ఆయుర్వేదపై కోర్టు ధిక్కార చర్యలను ప్రారంభించింది. తరువాత దానిని నిలిపివేసింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ నిబంధన తొలగింపును సమర్థిస్తూ, ఇప్పటికే ఒక చట్టబద్ధమైన వ్యవస్థ అమలులో ఉందని సామాన్యుల తెలివితేటలను మనం అనుమానించకూడదని అన్నారు. ఆయుష్ ఉత్పత్తుల తయారీని అనుమతిస్తూనే ప్రకటనలను నిషేధించడం అన్యాయమైన వాణిజ్య పద్ధతి అవుతుందని ఆయన అన్నారు. పిటిషన్లో కోరిన అన్ని ప్రాథమిక ఉపశమనాలు పూర్తయ్యాయని, ఈ విషయం పరిష్కరించినట్లు సుప్రీంకోర్టు తెలిపింది. అలాగే, నిబంధన 170 తొలగింపును సవాలు చేస్తూ పార్టీలు హైకోర్టును ఆశ్రయించేందుకు అనుమతించింది.



న్యూఢిల్లీ : వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిర్ణీత శిక్ష వ్యవధిని పూర్తి చేసుకున్న ఖైదీలను వెంటనే విడిచిపెట్టాలని మంగళవారం పేర్కొంది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. శిక్షాకాలం పూర్తి చేసుకున్న ఖైదీలు ఇంకా జైల్లోనే ఉండటంపై సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే వైఖరి కొనసాగితే దోషి జైల్లోనే మరణిస్తాడని జస్టిస్ కేవీ విశ్వనాథన్, జస్టిస్ బీవీ నాగరత్నలతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. 2002లో దిల్లీలో నితీశ్ కటారా అనే వ్యాపారవేత్త హత్య కేసులో దోషిగా తేలిన సుఖ్దేవ్ పెహెల్వాన్కు ఈ ఏడాది మార్చితో శిక్షాకాలం పూర్తైంది. అయితే శిక్షాకాలం పూర్తికావడంతో తనను విడుదల చేయాలంటూ పెహెల్వాన్ సుప్రీంను ఆశ్రయించాడు. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు, ఆయనతో సహా నిర్ణీత జైలు శిక్ష పూర్తైన దోషులను వెంటనే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, తాజా తీర్పు కాపీలను అన్ని రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులకు పంపించాలని రిజిస్ట్రీని సుప్రీం ఆదేశించింది.

# శిక్ష పూర్తయిన ఖైదీలను వెంటనే విడుదల చేయండి

- రాష్ట్రాలకు సుప్రీం కీలక ఆదేశాలు
- శిక్షా కాలం పూర్తయినా ఇంకా శిక్ష అనుభవిస్తున్న జీవిత ఖైదీలు
- ఇలానే కొనసాగితే దోషి జైల్లోనే మరణిస్తారన్న సర్వోన్నత న్యాయస్థానం

**ఇది ఎలాంటి ప్రవర్తన?- సుప్రీం ఆగ్రహం :** ఈ ఏడాది మార్చిలో తన 20 ఏళ్ల శిక్షాకాలం పూర్తి అయ్యిందని పెహల్వాన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ విషయంపై తదుపరి నిర్ణయం తీసుకునే వరకు ఆయన్ని మూడు నెలల పాటు తాత్కాలికంగా విడుదల చేసింది. అయితే జులై 29న సుప్రీం కోర్టు ఆయన్ని విడుదలకు చేయాలని ఆదేశించింది. కానీ శిక్షా సమీక్షా బోర్డు ఆయన్ని ప్రవర్తనను కారణంగా చూపుతూ అడ్డుకుంది. దీంతో ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ "ఇది ఎలాంటి ప్రవర్తన?" అని ప్రశ్నించింది. ఇదిలా ఉండగా దిల్లీ ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ అర్చన పాఠక్ దవే వాదిస్తూ, 20 ఏళ్ల జైలు శిక్ష పూర్తైన తర్వాతనే అతను విడుదలకు అర్హుడని పేర్కొన్నారు. జీవితఖైదు శిక్ష కొనసాగుతుందని తెలిపారు. అయితే పెహల్వాన్ తరఫున సీనియర్ అడ్వొకేట్ సిద్ధార్థ్ మృదుల్ వాదిస్తూ, కోర్టు విధించిన శిక్ష గడువు మార్చి 9తో ముగిసిందని, దాని తర్వాత ఖైదీని జైలులో ఉంచడం చట్ట విరుద్ధమని అన్నారు.

# హెచ్1బీ వీసా నిబంధనలు మళ్లీ కఠినం!

- రెన్యూవల్ కోసం సొంత దేశానికి వెళ్లాల్సిందే..
- సిలికాన్ వ్యాలీ కంపెనీలపైనా తీవ్ర ప్రభావం

వాషింగ్టన్ః హెచ్1బీ సహా నాన్- ఇమ్మిగ్రెంట్ వీసాలపై అమెరికాలో ఉంటున్న వారు.. రెన్యూవల్ కోసం ఇప్పుడు తిరిగి సొంత దేశాలకు వెళ్లాల్సిందే! అక్కడ పర్సనల్ ఇంటర్వ్యూకు హాజరవ్వాలి. ఇది ఉద్యోగులే కాదు, సిలికాన్ వ్యాలీ కంపెనీలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అమెరికా వీసాలకు సంబంధించి కీలకమైన మార్పు చోటుచేసుకుంది. హెచ్1బీ సహా ఇతర నాన్-ఇమ్మిగ్రెంట్ వీసా దరఖాస్తుదారులకు గతంలో ఉన్న పర్సనల్ ఇంటర్వ్యూ నిబంధనను తిరిగి ప్రవేశపెట్టింది ట్రంప్ ప్రభుత్వం. ఈ మేరకు ఈ రూల్ని తప్పనిసరి చేసింది. ఈ కొత్త నిబంధన ప్రకారం.. సెప్టెంబర్ 2, 2025 నుంచి నాన్-ఇమ్మిగ్రెంట్ వీసా రెన్యూవల్ చేసుకోవాలనుకునేవారందరూ తమ సొంత దేశాల్లో తప్పనిసరిగా ఇంటర్వ్యూకు హాజరు కావాలి. ఈ మార్పు అమెరికాలోని టెక్ హబ్ అయిన సిలికాన్ వ్యాలీలోని కంపెనీలకు, అక్కడ పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులకు సమస్యలు సృష్టించే అవకాశం ఉంది.

**కొత్త నిబంధనతో సిలికాన్ వ్యాలీకి సమస్యలు :** యునైటెడ్ స్టేట్స్ కస్టమ్స్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్సీఐఎస్) ప్రకారం.. కాలిఫోర్నియాలోని బే ఏరియాలో ఉన్న సిలికాన్ వ్యాలీలో 2021-2024 మధ్య కాలంలో హెచ్1బీ వీసా అనుమతులు అత్యధికంగా మంజూరయ్యాయి. శాన్ఫ్రాన్సిస్కో క్రానికల్ నివేదిక ప్రకారం.. బే ఏరియాలోని మొత్తం ఉద్యోగుల్లో సుమారు 1% మందికి కొత్తగా హెచ్1బీ వీసాలు మంజూరయ్యాయి. 2024లో మంజూరైన 78,000 వీసాల్లో, 39,000 పైగా సిలికాన్ వ్యాలీ ఉద్యోగులవే ఉండయం విశేషం. వీరిలో అత్యధికులు భారతీయ ఉద్యోగులే! సాధారణంగా హెచ్1బీ వీసా గడువు మూడేళ్లు ఉంటుంది. ఆ తర్వాత మరో మూడేళ్లకు రెన్యూవల్ చేసుకోవచ్చు. అయితే ఇప్పుడు రెన్యూవల్ కోసం ఉద్యోగులు తమ సొంత దేశాలకు తిరిగి వెళ్లి, పర్సనల్ ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుంది. శాన్జోస్కు చెందిన ఇమ్మిగ్రెంట్ లా ప్రాక్టీషనర్ ఆడ్రీ గోల్డింగ్ ఎన్బీసీ న్యూస్తో మాట్లాడుతూ.. ఈ మార్పు వల్ల ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ప్రయాణించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నిబంధన 14ఏళ్ల లోపు- 79 ఏళ్ల పైబడిన వారికీ వర్తిస్తుందని ఆయన గుర్తుచేశారు.

**పనికి ఆటంకం, అదనపు ఖర్చులు :** శాన్ఫ్రాన్సిస్కో యూనివర్సిటీలో ప్రొఫెసర్ బిల్ హింగ్ మాట్లాడుతూ.. హెచ్1బీ సహా ఇతర నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాలపై విధించిన ఈ కొత్త నిబంధన వల్ల అదనపు ఖర్చులు పెరగడంతో పాటు వీసా ప్రక్రియలో




జాప్యం జరిగి కంపెనీల్లో పనులకు ఆటంకం ఏర్పడవచ్చని అభిప్రాయపడ్డారు. "వీసా రెన్యూవల్ కోసం వీరు ఇండియా లేదా చైనా వంటి సొంత దేశాల్లో కొంతకాలం ఉండాల్సి రావచ్చు. దీంతో తమ ఉద్యోగాలకు తిరిగి రాలేకపోవచ్చు," అని హింగ్ చెప్పారు. "సిలికాన్ వ్యాలీతో పాటు శాన్ఫ్రాన్సిస్కోలోని పెద్ద కంపెనీలు హెచ్1బీ వీసా ఉద్యోగులపై ఎక్కువగా ఆధారపడి ఉంటాయి. కాబట్టి ఈ కొత్త నిబంధన బే ఏరియాకు ఒక పెద్ద సమస్యగా మారనుంది," అని ఆయన తెలిపారు. ప్రధాన టెక్ కంపెనీలైన గూగుల్లో దాదాపు 5,367 మంది హెచ్1బీ ఉద్యోగులు పనిచేస్తుండగా.. మెటా, యాపిల్ వంటి సంస్థల్లోనూ దాదాపు అంతే సంఖ్యలో ఉద్యోగులు ఉన్నారు. ఈ కొత్త నిబంధన వల్ల వీరందరిపై ప్రభావం పడనుంది.

# మీ మోసం.. సిగ్గుచేటు

### ప్రియాంకా వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ కౌంటర్



న్యూఢిల్లీః వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ వర్సెస్ ఇజ్రాయెల్గా మారింది. ఇజ్రాయెల్పై ప్రియాంకాగాంధీ పెట్టిన పోస్ట్ దుమారం రేపుతోంది. గాజాలో ఇజ్రాయెల్ [illegible] సృష్టిస్తోందని.. ఇప్పటికే 60,000 మందికి పైగా చంపారని.. అందులో 18,430 చిన్న పిల్లలు చనిపోవడం దారుణం అన్నారు. ఇప్పుడు వందలాది మంది పిల్లలు సహా లక్షలాది ప్రజలు ఆకలితో మరణించేలా చేయడం ఘోరం అని వ్యాఖ్యానించారు. మౌనం, నిస్సహాయత కారణంగా ఈ నేరాలకు వీలు కల్పించడం కూడా నేరమే అని అన్నారు. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ ఇంత విధ్వంసం సృష్టిస్తుంటే.. భారత ప్రభుత్వం మౌనంగా ఉండటం సిగ్గుచేటు అని ప్రియాంకాగాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రియాంక ఆరోపణలను భారతదేశంలోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ ఖండించారు. "మీ మోసం సిగ్గుచేటు" అని వ్యాఖ్యానించారు. జాతి నిర్మూలన వాదనను ఖండించారు. ఇజ్రాయెల్.. హమాస్ ఉగ్రవాదులను మాత్రమే చంపిందన్నారు. పౌరులను హమాస్ మానవ కవచాలుగా ఉపయోగించుకుని దారుణలకు పాల్పడిందని గుర్తుచేశారు. గాజాలోకి ఇజ్రాయెల్ 2 మిలియన్ టన్నుల అక్కడ అసలు మారణహోమమే లేదన్నారు. ఇక ఈ ట్వీట్కు ముందు ప్రియాంకాగాంధీ మరొక పోస్ట్ చేశారు. గాజాలో ఇటీవల ఇజ్రాయెల్ రాకెట్ దాడిలో ఐదుగురు జర్నలిస్టులు చనిపోయారు. దీన్ని కూడా ఆమె తప్పుపట్టారు. అల్ జజీరా జర్నలిస్టుల హత్యను కోల్డ్ బ్లడెడ్ మర్డర్గా అభివర్ణించారు. సత్యం కోసం నిలబడటానికి ధైర్యం చేసే వారిని ఇజ్రాయెల్ సైన్యం హింస, ద్వేషం ద్వారా ఎప్పటికీ విచ్ఛన్నం చేయలేదని పేర్కొన్నారు. ఈ విధంగా ప్రియాంకాగాంధీ ఇజ్రాయెల్ను విమర్శించడం ఇదే తొలిసారి కాదు. పలుమార్లు ఇజ్రాయెల్ను తప్పుపట్టారు. అంతేకాకుండా పాలస్తీనాకు మద్దతుగా ఆ మధ్య పార్లమెంట్కు బ్యాగ్ వేసుకుని వచ్చారు. ఇలా పలుమార్లు పాలస్తీనాకు ప్రియాంకాగాంధీ మద్దతు తెలిపారు.

సూర్య
విజయవాడ
బుధవారం
13 ఆగస్టు 2025


# 30 ఏళ్ల తర్వాత పులివెందులలో గెలిచిన ప్రజాస్వామ్యం

## పల్లా శ్రీనివాసరావు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు



ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి : పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలు చారిత్రాత్మక మలుపు తీసుకున్నాయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దాదాపు 30 ఏళ్ల తర్వాత ఈ రెండు ప్రాంతాల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగడం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన పరిణామంగా నిలిచింది. గతంలో నామినేషన్ వేయాలన్నా ప్రాణభయం ఉండగా, ఈసారి ప్రజలు స్వేచ్ఛగా పోటీ చేసే పరిస్థితి ఏర్పడింది. పులివెందుల 11, ఒంటిమిట్టలో 11 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నంబర్ వైసీపీ 'లక్కీ నంబర్'. వాస్తవానికి ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడానికి ముందుకు రావడమే నిజమైన విజయమన్నారు. ఈ ఎన్నికల్లో ఏ ఒక్క ఓటరుపై కూడా భయభ్రాంతులు లేవని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. వైసీపీ నేతలు ఎన్నికల కమిషనర్ టీడీపీకి అనుకూలంగా వ్యవహరిస్తుందని, పోలీసులు వైసీపీ నేతలపై దౌర్జన్యం చేస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ గారు వైసీపీ ప్రభుత్వంలో నియమించినవారేనని గమనించాలన్నారు. ఓటమి భయంతో వైసీపీ తప్పుడు ఆరోపణలు చేస్తోందని, ఎన్నికలు పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగాయన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఇది ఆరంభం మాత్రమేనని, ఈ జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొంది చరిత్ర సృష్టించబోతుందని అన్నారు.

# సంతకాలు ఫోర్జరీ చేసి తప్పుడు పత్రాలతో భూ ఆక్రమణ

- తెలుగుదేశం పార్టీ గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల వెల్లువ
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి నేతల కృషి
- పాల్గొన్నమాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్ఆర్ జిల్లా మైదుకూరు మండలం బండివారిపల్లె గ్రామానికి చెందిన రమణయ్య నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తనకు తమ తల్లిదండ్రులు కొంత భూమి ఇచ్చారు. పుట్టుకతోనే తనకు అనారోగ్య సమస్యలున్నాయి. తన ఆస్తిని తన బావ వైఎస్ఆర్ జిల్లా చింతకొమ్మదిన్నె మండలం బలిజపల్లె గ్రామంలో పల్లపు గంగిరెడ్డి తన భూమిని అమ్మించి అందులో నుంచి రూ.9,40,000 అప్పుగా తీసుకొన్నాడు. వల్లపు గంగిరెడ్డి (శ్రీదేవి భర్త), అతని కుమారుడు గణేష్తో పాటు మరికొందరు కుట్రపూర్వకంగా తన భూమి (సర్వే నంబర్లు 2000జు2దీ -0.11 సెంట్లు, 2000/జు3 - 0.39 సెంట్లు) మొత్తం 0.50 సెంట్లను తప్పుడు రిజిస్ట్రేషన్ ద్వారా తమ పేర్లకు మార్చుకున్నారు. సంతకాలను ఫోర్జరీ చేసి, నకిలీ పత్రాలతో పట్టాదారు పాస్బుక్ తెచ్చుకున్నారు. మైదుకూరు పోలీస్ స్టేషన్లోని కొంతమంది సిబ్బంది, స్థానిక రాజకీయ నాయకులు నిందితులకు సహకరించారు. భూమి తిరిగి ఇస్తామనే పేరుతో బెదిరింపులు, వేధింపులు జరిపారు. వారిపై చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని నేతలు మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు

.కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం అంపాపురం గ్రామానికి చెందిన కరణం అప్పరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెంబర్ 59-2 లో 2.08 సెంట్లు పొలం ఉన్నది. గత 25 సంవత్సరాలుగా సాగు చేస్తున్నాం. తమకు పట్టా పాసు పుస్తకాలు, పంట పన్ను రశీదులు ఉన్నాయి. గతంలో తమ భూమి ఆన్ లైన్ లో నమోదు చేశాం. కానీ ఇప్పుడు గత రీ సర్వేలో భూమిని ఆన్ లైన్ నుంచి తొలగించారు. కావునా తమ పొలానికి సంబంధించిన పత్రాలు పరిశీలించి తమ భూమిని ఆన్ లైన్ లో నమోదు చేయాల్సింది అభ్యర్థించాడు.అల్లూరు సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం యూ.చీడీపాలెం గ్రామానికి చెందిన పల్లాల అబ్బాయిరెడ్డి గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో గత 30 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నాను. 18- 03-2025న 6 ఎకరాల జీడితోట అగ్నికి ఆహుతైంది. దీంతో పంటకు పెట్టిన పెట్టుబడి రాకా అప్పులపాలయ్యాం. కుటుంబ పోషణ భారంగా మారింది.

తమ యందు దయఉంచి సమస్యను పరిష్కరించాలని కోరాడు.వైఎస్ఆర్ జిల్లా దువ్వూరు మండలం క్రిష్టంపల్లె గ్రామానికి చెందిన గుడిమెట్ల మంగమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త అయినా కె. రాఘవేంద్ర రాజు ఎస్టీటీఏయూపీ పాఠశాలలలో పనిచేస్తూ.. అనారోగ్యంతో 28-06-2008న మరణించారు. అప్పటి నుంచి కారుణ్య నియామకం కొరకు పలు పర్యాయలు అధికారులకు అర్జీలు ఇచ్చాను. తను, తన భర్త పోలియో వికలాంగులము కులాంతర వివాహం చేసుకున్నాం. తన కులం ఎస్సీ, తన భర్త కులం బీసీ. తన భర్త చనిపోయేనాటికి దాదాపు 11 సంవత్సరాల సర్వీసు కలిగివుంది. దయచేసి తమ కుమార్తె లీలా మానసకు ఉద్యోగం ఇప్పించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని అభ్యర్థించారు.

## లిక్కర్ కేసు విచారణ నిందితుల బెయిల్ పిటిషన్లపై ముగిసిన వాదనలు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : ఏపీ లిక్కర్ కేసు విచారణకు సంబంధించి నిందితుల బెయిల్ పిటిషన్ లపై వాదనలు ముగిస్తాయి. లిక్కర్ కేసుకు సంబంధించి ఏసీబీ కోర్టులో లిక్కర్ కేసు విచారణ జరుగుతున్న నేపథ్యంలో వాదనలు ముగిసాయి. నిందితుల బెయిల్ పిటిషన్ లపై విచారణ జరిపిన కోర్టు ధనుంజయ రెడ్డి కృష్ణమోహన్ మిథున్ రెడ్డి గోవిందప్ప బెయిల్ పిటిషన్ లపై ఈనెల 18వ తేదీన తీర్పును వెలువరించనున్నారు. అదేవిధంగా సత్యప్రసాద్ వాసుదేవ రెడ్డి ముందస్తు బెయిల్ పై కూడా 18వ తేదీ తీర్పును ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీ అంశం గా మారిన నేపథ్యంలో వాదనలు ముగిశాయని తెలిపారు.

## కేంద్ర ఉక్కు పరిశ్రమ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : ఢిల్లీలో నేడు కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి హెచ్ డీ కుమారస్వామిని ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్ర బాబు, దగ్గుబాటి వెంకట ప్రసాద్, ఎమ్మెస్ రాజు.. జిల్లాలో ఆర్డీటీ సేవలు యదాతాతంగా కొనసాగేలా ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ కు కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించాలని ఈ విషయాన్ని ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే నిర్ణయం తీసుకునేలా చూడాలని మంత్రికి విన్నవించారు.

# జిల్లాలో మావోయిస్టుల డంపు స్వాధీనం

- ఆత్మకూరు మండలం వేపచెర్ల అటవీ ప్రాంతంలో లభ్యమైన భారీ డంప్
- మావోయిస్టుల కదలికలపై అనుమానాలు
- విచారణ ప్రక్రియను ముమ్మరం చేసిన పోలీసులు

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : జిల్లాలో మావోయిస్టుల కదలికలపై ప్రస్తుతం తీవ్రమైన చర్చా కొనసాగుతోంది. జిల్లా కేంద్రం సమీపంలోని రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని వేపచెర్ల వేపచెర్లతాండ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు సంబంధించిన భారీ డంపును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అంశానికి సంబంధించి ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా చర్చ కొనసాగుతోంది. డంపు సోమవారం సాయంత్రం బయటపడింది. అయితే ఈ అంశానికి సంబంధించి వివరాలను పోలీసులు వెల్లడించలేదు. సామాజిక మాధ్యమాల ద్వారా సోమవారం రాత్రి విషయం బయటపడడంతో జిల్లా ఎస్పీ సోమవారం అర్ధరాత్రి విషయాన్ని మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన లభించిన డంప్ వివరాలను వెల్లడించారు. వీటిలో ప్రధానంగా 90 డిటోనేటర్లు, 9 ఎంఎం రౌండ్లు 70... ఐరన్ బాల్స్ 20 మరియు వైట్ రబ్బర్ ఖాళీ కాక్స్ స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ అంశానికి సంబంధించికేసు నమోదు... సమగ్ర దర్యాప్తు ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. ఆత్మకూరు మండలం వేపచర్ల సమీపంలోని కొండగుట్ట ప్రాంతంలో పేలుడు పదార్థాలు ఉన్న ఈ డంప్ ను కనుగొని సీజ్ చేసిన ఎస్సై జి.లక్ష్మణరావు అని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు లోతుగా విచారణ చేపట్టిన ఆత్మకూరు పోలీసులు. కొండగుట్ట ప్రాంతంలో పేలుడు పదార్థాలు డంప్ చేసిన పని ఎవరిదై ఉంటుందనే కోణంలో దర్యాప్తు ను కొనసాగిస్తున్నారు.

**జిల్లాలో ఒక్కసారిగా ఉలిక్కిపాటు......**



జిల్లా కేంద్రానికి అత్యంత సమీపంలోని ఆత్మకూరు మండలం వేపచెర్ల గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో భారీ మొత్తంలో మావోయిస్టుల డంపు స్వాధీనం అవడంపై సర్వత్ర చర్చ కొనసాగుతోంది. ఈ అంశానికి సంబంధించి జిల్లాలో ఒక్కసారిగా ఉలిక్కిపాటు మొదలయ్యింది. జిల్లావ్యాప్తంగా ఈ అంశంపై పోలీసులు సమగ్ర విచారణ చేయాలని కోరుతున్నారు. వేపచెర్ల గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ పొలంలో టమోటా నారును ఇత్తేందుకు సదరు రైతు పొలం నాటుతున్న సమయంలో ఓ బకెట్ బయటపడింది. దానిని గమనించిన రైతు సమాచారాన్ని పోలీసులకు అందజేశారు. అయితే సంఘటన స్థలానికి చేరుకున్న ఆత్మకూరు పోలీసులు ఈ అంశానికి సంబంధించి సమగ్ర విచారణ చేశారు. ఇందులో భాగంగా కేవలం ఒక్క డబ్బ మాత్రమే లభించడంపై పలు అనుమానాలను



వ్యక్తం చేసిన పోలీసులు మరో డంపు ఏదైనా ఉందా అని సమగ్ర విచారణ చేశారు. ప్రధానంగా మావోయిస్టుల కదలికల నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో కూంబింగ్ నిర్వహించే సమయంలో మావోయిస్టులు కేవలం ఒక ప్రాంతంలో మాత్రమే డంపు చేయకుండా రెండు మూడు ప్రదేశాలలో వాటిని డంపు చేయడం ఆనవాయితీగా ఉంటుంది. ఈ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై ఆయా ప్రాంతాలలో పెద్ద స్థాయిలో కూంబింగ్ నిర్వహించారు. అయితే వారికి ఎలాంటి ఆనవాళ్లు లభించకపోవడంతో మరింత లోతుగా విచారణ చేస్తున్నట్లు వెల్లడించారు. చుట్టుపక్కల ప్రాంతాలలోని ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. మావోయిస్టులో కదలికలు మరోసారి జిల్లాలో కలకలం రేపిన నేపథ్యంలో జిల్లాలో ఏమి జరుగుతుందని ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో వారి కదలికలు మొదలయ్యాయి అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## పులివెందులలో ప్రజాస్వామ్యం ఖూనీ..

### రాష్ట్రంలో ఈరోజు బ్లాక్ డే..




నరసన్నపేట ఆగష్టు 12 మేజర్ న్యూస్: పులివెందులలో జరుగుతున్న జడ్పిటిసి ఎన్నికల సందర్భంగా జరిగిన దారుణ అక్రమాలపై మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ తీవ్రంగా స్పందించారు. "ఈ రోజు ప్రజాస్వామ్య చరిత్రలో ఒక బ్లాక్ డే. పులివెందులలో ప్రజాస్వామ్యం పూర్తిగా హరించబడింది. మా పార్టీ జడ్పిటిసి అభ్యర్థికి కూడా ఓటు వేయించకుండా అడ్డుకోవడం అంటే పరిస్థితులు ఎంత దిగజారిపోయాయో చూపిస్తోంది. ఇది పాలకుల చేతగానితనానికి, నిరంకుశత్వానికి నిదర్శనం. ప్రజలు ఓటు వేయకుండా అడ్డుకోవడం ఎన్నికల ప్రక్రియను హత్య చేసినట్లే," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు."ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్టు పూర్తిగా అక్రమం, రాజకీయ కక్షసాధనకు నిదర్శనం" అని కృష్ణదాస్ తీవ్రంగా విమర్శించారు."తెల్లవారుజామున సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి చట్టబద్ధ కారణం లేకుండా ఆయనను హౌస్ అరెస్ట్ చేసి, తరువాత అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. టీడీపీ ఏజెంట్లు దాడులు చేస్తుంటే వారిపై చర్యలు తీసుకోకుండా, ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం చట్టం పట్ల పోలీసుల మొఖం ఎటు తిరిగిందో చూపిస్తోంది" అని ఆయన మండిపడుతూ కొన్ని డిమాండ్లు చేశారు.

1. పులివెందుల జడ్పిటిసి ఎన్నికలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతంగా నిర్వహించాలి.
2. జరిగిన అక్రమాలపై న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి విచారణ జరపాలి.
3. ఎన్నికల సంఘం తక్షణమే జోక్యం చేసుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలి.

"ప్రజల ఓటు హక్కు పవిత్రమైనది. దాన్ని దోపిడీ చేయడం చరిత్ర ఎప్పటికీ క్షమించదు. పులివెందులలో నేడు జరిగినది ఎన్నిక కాదు ౦ ప్రజాస్వామ్యానికి జరిగిన అంత్యక్రియలు," అని ధర్మాన కృష్ణదాస్ తీవ్రంగా స్పందించారు. ఈ విలేకరుల సమావేశం నియోజకవర్గ నాయకులు, ఎంపీపీలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్కంఠభరిత పోరులో బుల్స్‌పై రాయల్స్ విజయం

- హ్యాట్రిక్ విన్ అందుకున్న క్యాపిటల్ అమరావతి రాయల్స్
- మూడు వికెట్ల తేడాతో భీమవరం బుల్స్‌పై గెలిచిన క్యాపిటల్ అమరావతి రాయల్స్
- భీమవరం బుల్స్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది
- 19.4 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 193 పరుగులు కొట్టిన అమరావతి రాయల్స్
- మ్యాచ్ ఆఫ్ ది ప్లేయర్ అవార్డ్ అందుకున్న ఎస్.వి. రాహుల్



సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ -4 లో భాగంగా మంగళవారం మధ్యాహ్నం విశాఖపట్నంలోని ఏసిఏ - విడిసిఏ మైదానంలో జరిగిన 8వ మ్యాచ్ లో భీమవరం బుల్స్ జట్టుపై అమరావతి రాయల్స్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది తొలుత బ్యాటింగ్ చేసిన భీమవరం బుల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ ల నష్టానికి 191 పరుగులు చేసి పరుగులు చేయగా 192 పరుగులు విజయ లక్ష్యంతో బరిలో దిగిన అమరావతి రాయల్స్ మరో 2 బంతులు మిగిలి ఉండగానే 7 వికెట్ల నష్టపోయి193 పరుగులు చేసి విజయాన్ని కైవసం చేసుకుంది.అంతకు ముందు ఈ టోర్నమెంట్ లో వరుసగా 8వ సారి టాస్ గెలిచిన జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో టాస్ ఓడిపోయి తొలిత బ్యాటింగ్ చేసిన భీమవరం బుల్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసి ప్రత్యర్థి ముందు 192 పరుగుల విజయ లక్ష్యాన్ని ఉంచింది. భీమవరం బుల్స్ బ్యాటర్ లలో నిమ్మల హిమకర్ 44 బంతుల్లో 6 సిక్సులు 6 ఫోర్ తో 81 పరుగులు, జట్టు వికెట్ కీపర్ రేవంత్ రెడ్డి 50 బంతుల్లో 3 సిక్స్ లు 3 ఫోర్ ల తో 69 పరుగులు చేసి అతడికి అండగా నిలిచారు. వీరివురు కలిసి మొదటి వికెట్ కు 81 బంతులలో 131 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని అందించారు. అమరావతి రాయల్స్ బౌలర్లలో బి.అయ్యప్ప, సంతోష్ కుమార్, బి.వినయ్ కుమార్, టి.అచ్యుత్ కుమార్ లు ఒక్కొక్క వికెట్ తీశారు.అనంతరం 192 పరుగులు విజయ లక్ష్యం తో బ్యాటింగ్ ప్రారంభించిన అమరావతి రాయల్స్ జట్టు బ్యాటర్లు హనుమ విహారి - ఎస్.వి రాహుల్ 36 బంతుల్లో 69 భాగస్వామ్యం తో శుభారంభాన్ని అందించగా చివరిలో 7వ వికెట్ కు ఏ వెంకట విజయ్, పెన్మత్స పాండురంగరాజు 23 బంతుల్లో 37 పరుగులు, 8వ వికెట్ కు ఆకుల వెంకట విజయ్, బండారు అయ్యప్పలు 19 బంతుల్లో 43 పరుగుల కీలక భాగస్వామ్యాలను నమోదు చేసి జట్టును విజయతీరాలకు చేర్చారు. అమరావతి రాయల్స్ జట్టులో ఎస్.వెంకట రాహుల్ 25 బంతులలో 5 సిక్సలు 3 ఫోర్ లతో 52 పరుగులు సాధించగా హనుమ విహారి 24 బంతుల్లో 1 సిక్స్ 5 ఫోర్ లతో 37 పరుగులు, ఆకుల వెంకట విజయ్ 27 బంతులలో 1సిక్స్ 4 ఫోర్ లతో 36 పరుగులు, బండారు అయ్యప్ప 10 బంతులతో 3 సిక్స్ లు ఒక ఫోర్ తో 26 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. భీమవరం బుల్స్ బౌలర్లు పి తేజస్వి 4 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీయగా, సత్యనారాయణ రాజు, తోట శరన్, హరిశంకర్ రెడ్డి ఒక్కొక్క వికెట్టు తీసుకున్నారు అమరావతి రాయల్స్ జట్టులో నిలకడగా రాణించి 52 పరుగులు సాధించిన శ్రీరామ్ వెంకట రాహుల్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.ఈ మ్యాచ్ లో బ్యాటింగ్ లో రాణించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్న ఎస్.వి.రాహుల్ కి ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ పి.వి.ఆర్.ప్రశాంత్ అవార్డ్ కింద పదివేల రూపాయల చెక్కు, మెడల్ అందజేశారు. పవర్ ఫుల్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్న బండారు అయ్యప్ప కి ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ అస్కార్ వినోద్ పదివేల రూపాయల చెక్కు అందజేశారు. బెస్ట్ ఎకానమీ అవార్డ్ అందుకున్న పి.తేజశ్వీకి మాజీ క్రికెటర్ సౌరభ్ తివారీ పదివేల రూపాయల చెక్కు అందజేశారు. అలాగే క్యాచ్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్న పి తేజశ్వీకి భీమవరం బుల్స్ కో-ఓనర్ శివకాంత్ పదివేల రూపాయల చెక్కు అందజేశారు...

భీమవరం బుల్స్ వర్సెస్ క్యాపిటల్ అమరావతి రాయల్స్ స్కోర్ వివరాలు....

**భీమవరం బుల్స్ బ్యాటింగ్ స్కోర్ వివరాలు :** నిమ్మల హిమకర్ 81 (44 బంతులు, 6ఐ6 6ఐ4), కె.రేవంత్ రెడ్డి (వికెట్ కీపర్) 69 (50 బంతులు 3ఐ6 3ఐ4), ఎమ్.హేమంత్ రెడ్డి (కెప్టెన్) 6 (5 బంతులు 1ఐ4), సూర్యతేజ 14 (14 బంతులు) నాటౌట్, మువ్వల యువన్ 7 (3 బంతులు 1ఐ6), బి..మునీష్ వర్మ 4 (4 బంతులు) నాటౌట్

ఎక్స్ ట్రాలు వైడ్ లు -7, లెగ్ బైస్ -3 మొత్తం 10

పరుగులు 191/2 (20 ఓవర్లు)

క్యాపిటల్ అమరావతి రాయల్స్ బౌలింగ్ వివరాలు

జి మల్లిఖార్జున 4-52-0
బందారు అయ్యప్ప 4-33-1
బి.సంతోష్ కుమార్ 4-39-1
బి.ఎస్.వినయ్ కుమార్ 4-27-1
టి.అచ్యుత్ హేమంత్ కుమార్ 4-37-1



**క్యాపిటల్ అమరావతి రాయల్స్ బ్యాటింగ్ వివరాలు :** హనుమ విహారి (కెప్టెన్ ) 37 (24 బంతులు 1ఐ6, 5ఐ4), కె.కరణ్ షిండే 3 (5 బంతులు), ఎస్.వి. రాహుల్ 52 (25 బంతులు 5ఐ6, 3ఐ4), వై.సందీప్ 5 (5 బంతులు 1ఐ4), ఎస్.డి.ఎన్.వి ప్రసాద్ (వికెట్ కీపర్ ) 3 (6 బంతులు), ఎ.వి.వి.విజయ్ 36 (27 బంతులు 4ఐ4, 1ఐ6) నాటౌట్, పి.పాండురంగరాజు 20 (12 బంతులు 2ఐ6), బండారు అయ్యప్ప 26 (10 బంతులు 3ఐ6, 1ఐ4) నాటౌట్ ఎక్స్ ట్రాలు లైగ్ బైస్ 3, వైడ్లు -3 మొత్తం 6 పరుగులు - 193 /7 (19.4 ఓవర్లు)

**భీమవరం బుల్స్ బౌలింగ్ వివరాలు**

రవి తేజ చెన్నుపాటి 2-19-0
ఎమ్.హరి శంకర రెడ్డి 4-48-1
టి.వి. సాయి శ్రవణ్ 4-34-1
సత్య నారాయణ రాజు 4-35-1
పి.తేజశ్వి 4-23-4
బి.మునీష్ వర్మ 1.4-31-0

## పులివెందులలో 30 ఏళ్ల తరువాత రెపరెపలాడుతున్న ప్రజాస్వామ్యం

### రాష్ట్ర టెక్నాలజీస్ సర్వీస్.చైర్మన్ మన్నవ మోహనకృష్ణ



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : గడచిన మూడు దశాబ్దాల్లో పులివెందుల జెడ్పీటీసీ సీటుకు ఒక్కసారి మాత్రమే ఎన్నికలు జరిగాయని ప్రజలు ప్రజాస్వామ్య యుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ సంస్థ చైర్మన్ మన్నవ మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.1995, 2006, 2013, 2021లో ఎన్నిక ఏకగ్రీవమైంది. చివరిగా 2001లో మాత్రమే ఎన్నికలు జరిగాయి. మంగళవారం జరిగిన ఎన్నికలతో ఏకగ్రీవాలకు తెరపడింది. 30 ఏళ్ల తరువాత బ్యాలెట్ పేపరు చూసే అదృష్టం అక్కడి ప్రజలకు కలిగింది. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సాయంత్రం 5 గంటలకు పులివెందులలో 74.57 శాతం, ఒంటిమిట్టలో 70 శాతం పైగా పోలింగ్ జరగడం విశేషం. లా అండ్ ఆర్డర్ కాపాడుతూ.. ప్రజలకు కడప జిల్లా పోలీసులు భద్రత కల్పించారు. చాలా ఏళ్ల తరువాత పులివెందుల ప్రజలు స్వచ్ఛందంగా ప్రజాస్వామ్యయుతంగా ఓటుహక్కు వినియోగించుకున్నారు. ప్రజల్లో తిరగుబాటు ఉంది కాబట్టే వైసీపీ 151 నుంచి 11కి పడిపోయింది. ఈ ఎన్నికల్లో సైతం వైసీపీ ప్రజా స్వామ్యానికి గౌరవం ఇస్తున్నాం కాబట్టే వైసీపీ నేతలు ఎలక్షన్ కమిషన్ ముందు స్వేచ్ఛగా నిరసన తెలపగలిగారు." అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు.30 ఏళ్లుగా పులివెందులలో ఏ ఎన్నిక వచ్చినా వేరే వాళ్ళు నామినేషన్స్ వేయకుండా బెదిరించి ఏకగ్రీవం చేసుకునేవాళ్ళు. అలాంటిది ఈసారి ఏకంగా 11 మంది నామినేషన్స్ వేయడంతో అక్కడ ఎన్నికలొచ్చాయి. కూటమి ప్రభుత్వం కారణంగా నేడు ప్రజలు ఇలా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీన్ని తట్టుకోలేని వైసీపీ నేతల తమ రౌడీలతో అల్లర్లకు తెగబడటమే కాకుండా పులివెందులలో ఏదో జరిగిపోతుందనే విషప్రచారానికి దిగారు. ఒంటిమిట్ట మండలం జెడ్ పి టి సి.పోలింగ్ బూత్ నెంబర్ 4లో వైసీపీ గూండాలు అక్రమంగా బూత్లోకి చొరబడి, అక్కడ విధులు నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి నల్ల వెంకట సుబ్బయ్యపై దారుణంగా దాడి చేశారు. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఎన్నికల ప్రక్రియను భంగపరచడానికి, భయాందోళనలు సృష్టించడానికి వైసీపీ నేతలు ప్రణాళికాబద్ధంగా ఈ దాడికి పాల్పడ్డారు. జగన్ మాజీ ముఖ్యమంత్రిలా ఆలోచించడం లేదు. తాము అధికారంలోకి వస్తే దౌర్జన్యాలు చేస్తాం.. అంతుచూస్తామని బెదిరించడం దేనికి సంకేతమో ఆయనే ఆలోచించుకోవాలి. జగన్ బెదిరింపు ధోరణిని ప్రజలు అసహ్యించుకుంటున్నారుతాము అధికారంలోకి వస్తామని.. మా బుక్ ఎలా ఉంటుందో చూపిస్తామంటూ సమర్ధవంతంగా పనిచేసే అధికారయంత్రాంగాన్ని జగన్ భయపెట్టాలని చూడటం దారుణం. జగన్ బెదిరింపులకు ఎవరూ భయపడేదిలేదు. గతంలో ఒక్కఛాన్స్ అని నమ్మినందుకు తామెంత నష్టపోయారో ప్రజలకు బాగా అర్థమైందని మన్నవ అన్నారు.

## నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతికి కూటమి కృషి

### మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి కట్టుబడి ఉందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వివరించారు.. ఇందులో భాగంగానే సెలూన్ షాపులకు అందిస్తోన్న ఉచిత విద్యుత్ ను.. 200 యూనిట్లకు ప్రభుత్వం పెంచిందన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడుకు బనగానిపల్లె నాయీ బ్రాహ్మణ సోదరులు. కృతజ్ఞతలు తెలిపారు. అక్కడ ఏర్పాటు చేసన ప్రత్యేక కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. విద్యుత్ మీటర్లు లేవని నాయీ బ్రాహ్మణుల షాపులకు వాటిని 1 %-% 2 రోజుల్లో అందజేస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వమని, బీసీలకు వెన్నుదన్నుగా నిలవాలనే ఆ కుటుంబాలకు అండగా నిలుస్తోందన్నారు. .గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే దేవాలయాల్లో కేశఖండన చేసే నాయి బ్రాహ్మణుల జీతాలను రూ. 25 వేలకు పెంచామని చెప్పారు. తాజాగా సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. నేడు రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు వెంటాడుతున్న.. ప్రభుత్వంపై అదనంగా రూ. 100 కోట్ల అదనపు భారం పడుతున్నప్పటికీ నాయీ బ్రాహ్మణ సోదరులకు ఇచ్చిన మాటకు కట్టుబడుతూ అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగిన 40 వేలకు పైగా సెలూన్ షాపులకు నెలకు 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు.

# దేశ రక్షణలో సైనికుల సేవలు మరువలేం

- మాజీ సైనికోద్యోగులకు డ్రోన్ల వినియోగంతో ఉద్యోగ అవకాశాలు
- వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం ఆధునిక వ్యవసాయానికి సూచిక
- కుమార్ విశ్వజీత్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ సైనికోద్యోగులకు డ్రోన్ల వినియోగంతో మరోసారి దేశానికి, సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్, కోరమాండల్ ఇంటర్నేషనల్ మరియు దక్ష డ్రోన్స్ ఆధ్వర్యంలో హోటల్ మినర్వాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ మాట్లాడుతూ దేశానికి సేవలు అందించిన మాజీ సైనికోద్యోగులు డ్రోన్ల వినియోగంతో మరోసారి సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందన్నారు. దీని ద్వారా వాళు ఉపాధి పొందుతూ కొద్దిమందికి స్వయం ఉపాధి అవకాశాలను కూడా కల్పించవచ్చాన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉందని, మాజీ సైనికోద్యోగులకు ఎంతో సేవలు అందిస్తుందన్నారు. అంతేకాకుండా వారికి ఇంకా ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనాఉందన్నారు. దేశ రక్షణకు పాటుపడిన వారికి ఎన్ని అవకాశాలు కల్పించినా తక్కువేనన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాధారిత రాష్ట్రమని రైతులు ఎరువులు, పురుగు మందుల వినియోగానికి డ్రోన్ల ద్వారా స్ప్రే చేయడంతో తక్కువ సమయంలో పని పూర్తి చేయవచ్చన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఇప్పుడిప్పుడే రాష్ట్రాన్ని వివిధ రంగాల్లో పునర్ నిర్మిస్తున్నామన్నారు. డ్రోన్ల వినియోగంతో అటు కంపెనీకి, ఇటు మాజీ సైనికోద్యోగులకు కూడా మంచి జరుగుతుందన్నారు. రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ అతి త్వరలోనే సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంటులో ఖాళీలను భర్తీ చేయనున్నారన్నారు.

మన డిపార్ట్ మెంట్ కు సంబంధించిన విషయాలు హోమ్ శాఖకు వెళ్లిన వెంటనే హోంశాఖ కార్యదర్శి స్పందిస్తూ పూర్తిచేస్తున్నారన్నారు. మాజీ సైనికోద్యోగులు పిల్లలను పోషించే సమయంలో పెన్షన్ పై జీవితాన్ని నెట్టుకొస్తున్నారని, ఎక్కువ మంది 35 సంవత్సరాల వయస్సుకే దేశం కోసం సర్వీసు నుంచి డిశ్చార్జి చేస్తున్నారన్నారు. వేరే ఆదాయం పెంచుకునేలా చూసుకోవాల్సిన అవసరం మాజీ సైనికోద్యోగులకు ఏర్పడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాల్సిన అవసరం వీరిపై ఉందన్నారు. కోరమాండల్ కంపెనీ ఆధ్వర్యంలో దక్ష డ్రోన్స్ ఉచిత శిక్షణ తీసుకుని మరోసారి దేశానికి, రాష్ట్రానికి సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రోన్స్ ను వ్యవసాయ రంగంలోనే కాకుండా ఎన్నో విధాలుగా ఉపయోగించుకునే అవకాశం ఉందన్నారు.

దక్ష డ్రోన్స్ సీఈవో సమీర్ సచిదానంద మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో డ్రోన్ల ద్వారా ఆధునిక వ్యవసాయం చేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. ఆరెంటియస్ టెక్ సర్వీసెస్ ఎండీ ఆదిత్య మనోహర్ మాట్లాడుతూ డ్రోన్ల టెక్నాలజీలో మెలుకువలను ఉపయోగించే పద్దతులను మాజీ సైనికోద్యోగులకు అందిస్తామన్నారు. స్వాగతోపన్యాసం చేసిన సీవోవో కె. శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ డ్రోన్ ల గురించి అవగాహన కల్పించటం, ఔత్సాహికులకు అన్ని విధాలుగా సహకరించే అగ్రగామి సంస్థ ఆరెంటియస్ టెక్ సర్వీసెస్ అని వివరించారు. కార్యక్రమంలో సైనిక్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ పి. సత్య ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి డా. కె. కళ్యాణ వీణ, మాజీ సైనికోద్యోగులు, తదితరలు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక - సాంస్కృతిక వెలుగు

# సిక్కోలు

## నేటి నుంచి జిల్లా ఆవిర్భావ వజ్రోత్సవ వేడుకలు

## అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్న ఉద్యమాల పురిటి గడ్డ

**సిక్కోలు అంటే పోరాటాల పురిటి గడ్డ. అరసవల్లి, శ్రీకూరం, శ్రీముఖలింగం వంటి ఎన్నో పుణ్యక్షేత్రాలకు నిలయం. శాలిహుండం, దంతపురి, జగతి మెట్ట, పాండవుల మెట్ట వంటి పర్యాటక ప్రాంతాలు ఇక్కడ నెలవయ్యాయి. వంశధార, నాగావళి, మహేంద్రతనయ, బాహుదా వంటి నదులు ప్రవహించే నేల ఇది. స్వాంతంత్ర్య సమరయోధులు, రాజకీయవేత్తలు, రంగస్థల, సంగీత కళాకారులు, వంటి ఎందరో ప్రముఖులకు జన్మనిచ్చిన గడ్డ. ఇంతటి ఘన కీర్తి గల జిల్లా.. ఎందరో పోరాటాలు, కృషి ఫలితంగా ఏర్పడింది. నేడు జిల్లా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.**

ఆంధ్రప్రదేశ్లో ఈశాన్య దిక్కులోని చిట్టచివరి జిల్లా శ్రీకాకుళం. ఒకప్పుడు ఈ ప్రాంతం బౌద్ధులకు ముఖ్యస్థావరంగా వర్ధిల్లింది. శాలిహుండం, దంతపురి, జగతిమెట్ట, వంటి బౌద్ధారామాలు ఉన్నాయి. ఈ ప్రాంతమంతా కళింగ సామ్రాజ్యంలో భాగంగా ఉండేది. 6 నుంచి 14వ శతాబ్దం వరకు గాంగేయులు ఈ ప్రాంతాన్ని పాలించారు. 1936 నాటికి ఒడిశాలో విశాఖపట్నం జిల్లా ప్రత్యేకంగా ఉండేది. విశాఖలో సిక్కోలు(శ్రీకాకుళం) అంతర్భాగంగా ఉండేది. దీంతో ప్రత్యేక శ్రీకాకుళం జిల్లా కోసం ఈ ప్రాంతానికి చెందిన ఎందరో ప్రముఖులు పోరాడారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలోనూ శ్రీకాకుళం జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఈ డిమాండ్ మరింత పెరిగింది. జిల్లాకు వచ్చిన ప్రజాప్రతినిధులకు తొలిగా ఈ విషయాన్నే ప్రస్తావించేవారు. మద్రాసు రాజధానిగా ఉండే సమయంలో విశాఖ జిల్లాను విభజించి శ్రీకాకుళం జిల్లా ఏర్పాటు చేయాలని అప్పటి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారు. 1950లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సీతారామరెడ్డి శ్రీకాకుళం రాగా... ఆయన దృష్టికి జిల్లా ఏర్పాటు డిమాండ్ను స్థానిక ప్రముఖులు తీసుకెళ్లారు. మంత్రి కూడా జిల్లా ప్రజల ఇబ్బందులు, ఇతర సమస్యలను అవగతం చేసుకున్నారు. దీంతో జిల్లా ఏర్పాటుకు ఆయన ప్రతిపాదించారు. ఎట్టకేలకు 1950 ఆగస్టు 15న సాయంత్రం శ్రీకాకుళం జిల్లా ఏర్పాటైంది. అప్పటికి జిల్లా వైశాల్యం 5,837 చదరపు కిలీమీటర్లు. 1969లో శ్రీకాకుళం జిల్లా నుంచి సాలూరు తాలూకాలోని 63గ్రామాలు, బొబ్బిలి తాలూకాలోని 44 గ్రామాలను విశాఖపట్నం జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన గజపతినగరం తాలూకాకు బదలాయించారు.

1950 ఆగస్టు 15న జిల్లాగా ఏర్పడిన శ్రీకాకుళం, ఈ ఏడు దశాబ్దాల ప్రయాణంలో వారసత్వాన్ని కాపాడుకుంటూ, అభివృద్ధి పథంలో అడుగులు వేసింది. శ్రీముఖలింగం శిల్పకళ, అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ



గోపురం, తేలినీలాపురం వలస పక్షుల కిలకిలలు, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పొందూరు ఖాదీ.. ఇవి ఈ నేల సాంస్కృతిక ఆత్మకు సజీవ సాక్ష్యాలు. పలాసా జీడిపప్పు జాతీయ గుర్తింపు తెచ్చి పెట్టగా, యోగాంధ్ర–2025లో ప్రపంచ రికార్డులు మన ప్రతిభను చాటి చెప్పాయి. మళ్లీ 1979 మే నెలలో కొత్తగా విజయనగరం జిల్లాను ఏర్పాటు చేశారు.

### మరోమారు విడదీత

2022లోజరిగిన జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా... జిల్లాలోని పాలకొండ నియోజకవర్గం (4 మండలాలు) పార్వతీపురం మన్యం జిల్లాలో, రాజాం నియోజకవర్గం (4 మండలాలు) విజయనగరంలో విలీనమైంది. ప్రస్తుతం జిల్లాకు ఉత్తరాన పార్వతీపురం మన్యం జిల్లా, ఒడిశా రాష్ట్రం.. తూర్పున ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా, బంగాళాఖాతం.. పశ్చిమాన విజయనగరం జిల్లా.. దక్షిణాన విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా హద్దులుగా

### వజ్రోత్సవ ఘట్టం

నీలి అలల తీరాన, పచ్చని పంటల పొలాల మధ్య, శతాబ్దాల చరిత్రను మోసుకొచ్చిన నేల అది మన శ్రీకాకుళం. ఈ భూమి ఆవిర్భవించి 75 ఏళ్లు పూర్తవుతున్న వజ్రోత్సవ ఘట్టంమూడు రోజుల పాటు పండుగ వాతావ రణం లో జరగనుంది. చరిత్ర గాథలు, సాంస్కృతిక వైభవం, ఆధునిక అభివృద్ధి.. అన్నీ కలగలిసి ప్రతిబింబించేలా కార్యక్రమాలు సిద్ధమయ్యాయి.

### సినీ రంగంలో సిక్కోలు

పింగళి నాగేంద్రరావు, శరత్బాబు, కొండవలస లక్ష్మణరావు, జె. వి. రమణమూర్తి, జె.వి. సోమయాజులు, దైతా గోపాలం, ప్రభాస్ శ్రీను, రావి కొండలరావు, రావు రమేశ్, షకలక శంకర్ తదితరులు ఉన్నారు.

### కమిటీలు ఏర్పాటు

మూడు రోజుల పాటు జరిగే వేడుకలు జిల్లాలోని సాంస్కృతిక, చారిత్రక, ఆదివాసీ వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేసారు. శోభా యాత్రకు బదులు ఐదువేల మందితో మారథాన్, యువజన క్రీడ లు, సమ్మిట్, విద్యార్థుల కోసం చరిత్ర, క్విజ్, వ్యాసరచన పోటీలు, పైలాన్ ప్రారంభోత్సవం, ఆదివాసీ కళల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్య క్రమాలు, డ్వాక్రా బజార్, ఫుడ్ స్టాల్స్ వంటివి ప్రధాన ఆకర్షణగా ఉండనున్నాయి. గ్రామీణ పోటీలు నిర్వహించడం కోసం కమిటీ ఏర్పాట్లు చేసారు.

### మూడురోజుల పండుగ వేదికలు:

జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల మైదానం, కోడి రామ్మూర్తి స్టేడియంలలో రన్ ఫర్ శ్రీకాకుళం, క్రీడా–సాంస్కృతిక పోటీలు, పెట్టుబడిదారుల సమావేశం, 'స్వర్ణ శ్రీకాకుళం' ఫెయిర్ అండ్ ఎగ్జిబిషన్, ప్రముఖుల సన్మానాలు, ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించనున్నాయి. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు పూర్తి కాగా, భద్రతా బాధ్యతలు పోలీస్ శాఖ భుజాన వేసుకుంది. ఈ వజ్రోత్సవాలు కేవలం వేడుకలే కాకుండా, మన చరిత్రకు నివాళి, మన భవిష్యత్తుకు హామీగా నిలవనున్నాయి.

జిల్లా వజ్రోత్సవ వేడుకలకు కేంద్రం నుండి రాష్ట్రం వరకు విస్తరించిన రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తోంది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, అసెంబ్లీ విప్ బెందాళం అశోక్, అలాగే ఎమ్మెల్యేలు కూన రవికుమార్, గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష, మామిడి గోవిందరావు, నడుకుదుటి ఈశ్వరరావు తమ తమ నియోజకవర్గాల ప్రజల తరఫున పాల్గొని, జిల్లాకు గౌరవాన్ని చాటనున్నారు.

బి.వి.రమణ
94407 40015

## అరసవల్లి



అరసవల్లి గ్రామంలో ఉన్న ప్రసిద్ధ సన్ గాడ్ ఆలయం సుమారు 1 కి.మీ. ఆంధ్రప్రదేశ్లోని శ్రీకాకుళం టౌన్కు తూర్పున ఆంధ్రప్రదేశ్లోని తీరప్రాంత జిల్లా ప్రధాన కార్యాలయం. ఇది మన దేశంలోని పురాతన మరియు రెండు సూర్య దేవుడి దేవాలయాలలో ఒకటి. పద్మపురాణం ప్రకారం, కశ్యపు సేజ్ మానవజాతి సంక్షేమం కోసం ఆరసవల్లి వద్ద సూర్య విగ్రహాన్ని ఏర్పాటు చేశాడు. కాబట్టి, సూర్యుడు కాశ్యపాస గోత్రానికి చెందినవాడు. అతన్ని గ్రహాల రాజు అని కూడా పిలుస్తారు. దేవాలయ ప్రభువు ఈ ఆలయాన్ని స్థాపించాడని మరియు ప్రస్తుతం ఉన్న సూర్య భగవానుని సాధారణంగా సూర్యారాయణ స్వామి వరు అని పిలుస్తారు. ఒకసారి దేవంద్రుడు, ద్వారపాలక నంది మాటలను పట్టించుకోకుండా, శ్రీ రుద్రకోటేశ్వర స్వామి వరు దర్శనానికి తన ప్రవేశాన్ని అకాల గంటలో బలవంతంగా ప్రయత్నించాడు. తన విధులను నిర్వర్తించడంలో ద్వారపాలక నంది చొరబాటుదారుడిని తన్నాడు.

## శ్రీకుర్మం



శ్రీకుర్మం అని పిలువబడే గ్రామంలో విష్ణువుకు అంకితం చేయబడిన పురాతన మరియు ప్రసిద్ధ దేవాలయాలలో శ్రీకుర్మం ఒకటి. శ్రీ కుర్మం విష్ణువు యొక్క రెండవ రూపం, దీనిలో అతను తాబేలు యొక్క అవతార (రూపం) ను తీసుకుంటాడు మరియు అందువల్ల ఇక్కడ ఉన్న భగవంతుడిని "శ్రీ కుర్మనాథ" అని పిలుస్తారు. విష్ణువును "కుర్మవతార" లో కనిపించే ఏకైక ఆలయం ఇదే. ఈ ఆలయ శివుని యొక్క ప్రధాన దేవత మరియు శైవులు (శివుని భక్తులు) ఆరాధించారని కొన్ని శాసనాలు ఉన్నాయి. దీనిని తరువాత రామానుజచార్య – వైష్ణవానికి మార్చారు – శ్రీ వైష్ణవంలో అత్యంత ముఖ్యమైన తత్వవేత్త మరియు సాధువు (విష్ణవ ్నను ఆరాధించే ప్రజల విభాగం). ఈ ఆలయం ఫేస్ రాక్ నుండి నిర్మించ బడిందని భావిస్తున్నారు. ఈ ఆలయ స్తంభాలపై చాలా శాసనాలు ఉన్నాయి, వాటిలో ఎక్కువ భాగం క్రీస్తుశకం 11 నుండి 19 వ శతాబ్దం నాటి దేవనాగరి (స్క్రిప్టింగ్ లాంగ్వేజ్) లిపిలో ఉన్నాయి. అందమైన శిల్పం, పెయింటింగ్స్ మరియు శిల్పాలతో ఈ ఆలయ నిర్మాణం అద్భుతమైనది. మీరు శిల్పాల నుండి మీ కళ్ళను తరలించలేరు.

### యాత్రికుల ఆకర్షణలు

పురాతన ఆలయం 9 వ మరియు 11 వ శతాబ్దాల మధ్య నిర్మించబడింది మధుకేశ్వర, సోమేశ్వర మరియు భీమేశ్వర దేవాలయాల త్రిమూర్తులు సహజంగా చెక్కిన ముఖంతో మధుకా చెట్టు యొక్క ట్రంక్ ద్వారా లింగం ఏర్పడుతుంది ఎర్ర రాతి శిల్పం యొక్క ఆర్కిటెక్చర్ వైభవంఅందమైన వంశధర ఒడ్డున కేంద్ర పురావస్తు శాఖచే రక్షించబడింది

## వజ్రోత్సవాలు షెడ్యూల్

**ఆగస్టు 13 :** ఉదయం 7:00 గం.: రన్ ఫర్ శ్రీకాకుళం %–% ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి
ఉదయం 11:00 గం.:పెట్టుబడిదారుల సమావేశం – నాగావళి హోటల్
సాయంత్రం 5:00 గం.: స్వర్ణ శ్రీకాకుళం ఫెయిర్ & ఎగ్జిబిషన్ ప్రారంభం – కోడి రామ్మూర్తి స్టేడియం

**ఆగస్టు 14 :** ఉదయం 9:00 గం.: క్రీడా పోటీలు %–% మున్సిపల్ హైస్కూల్ మైదానం, 7 రోడ్డు జంక్షన్
ఉదయం 9:00 గం.: వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలు – ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మెన్)
సాయంత్రం 5:00 గం.: స్వర్ణ శ్రీకాకుళం ఫెయిర్ & ఎగ్జిబిషన్ కొనసాగింపు – కె.ఆర్ స్టేడియం

**ఆగస్టు 15 :** ఉదయం 9:00 గం.: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు – ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మైదానం
సాయంత్రం 5:00 గం.: ప్రముఖుల సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలు – కె.ఆర్ స్టేడియం
సాయంత్రం 5:00 గం.: స్వర్ణ శ్రీకాకుళం ఫెయిర్ & ఎగ్జిబిషన్ – కె ఆర్ స్టేడియం





## సాలిహుండం

సాలిహుండం భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్లోని శ్రీకాకుళం జిల్లాలోని గారా మండలంలోని ఒక గ్రామం మరియు పంచాయతీ. ఇది కళిపట్నం నుండి పశ్చిమాన 5 కిలోమీటర్ల దూరంలో మరియు శ్రీకాకుళం పట్టణానికి 18 కిలోమీటర్ల దూరంలో వంసధర నదికి దక్షిణ ఒడ్డున ఉంది. దీనిని సాలివాటికా (బియ్యం ఎంపోరియం అని అర్థం) అని పిలిచేవారు. కానీ చాలామంది దీనిని "సాల్యపేటికా" (ఎముకలు లేదా శేషాల పెట్టె అని అర్థం) అని పిలిచారు. సుందరమైన పరిసరాల మధ్య కొండపై అనేక బౌద్ధ స్థూపాలు మరియు భారీ సన్యాసుల సముదాయం ఉన్నాయి. ఈ స్థలాన్ని మొట్టమొదటిసారిగా 1919 లో గిడుగు వెంకట రామ మూర్తి కనుగొన్నారు. తవ్వకాలలో అవశిష్టాల పేటికలు, నాలుగు స్థూపాలు, ఒక చైతయాగ్రిహ, నిర్మాణాత్మక ఎంపిల్స్ మరియు బౌద్ధమతం యొక్క మూడు దశలను ప్రతిబింబించే అనేక శిల్పాలు %–% థెరావాడ, మహాయాన మరియు వజ్రయానలు 2 వ కాలం నాటివి. క్రీ.పూ శతాబ్దం నుండి క్రీ.శ 12 వ శతాబ్దం. ఈ ప్రదేశంలో 'తారా' మరియు మారిచి విగ్రహాలు కనుగొనబడ్డాయి మరియు ఇక్కడి నుండి బౌద్ధమతం సుమత్రా మరియు ఇతర తూర్పు దేశాలకు వ్యాపించింది.

## దంతపురి

అమదాలవలస సమీపంలో ఉన్న చారిత్రక ప్రదేశాలలో దంతపురి ఒకటి. ఈ గ్రామం అమదాలవలస నుండి భారతదేశంలోని హిరామండలం వరకు అమదాలవలస నుండి 10 కిలోమీటర్ల దూరంలో ఉంది. పురాతన బుద్ధ స్థూపం ఈ ప్రదేశంలో ఉంది. ఇది బుద్ధ మతం యొక్క ప్రదేశం మరియు శిద్ధర్దాస్ నివసించే ప్రదేశం అని నమ్ముతారు. ఇది బౌద్ధ గైన దంత పూరి అని పిలువబడే ఒక ముఖ్యమైన పురావస్తు ప్రదేశం, ఇక్కడ పురావస్తు శాఖ కొన్ని ఇటుకలు, కుండలు, నాబెడ్ దుస్తులు, టెర్రకోట వ్యాసాలు, గాజులు, పూసలు, రాతి మరియు ఇనుప కథనాలను కనుగొంది. ఇది అశోక చక్రవర్తి చేత కళింగ యుద్ధం తరువాత %దీజ% 261 లో ఎత్తబడింది. కళింగ రాజాలు తమ ప్రాంతానికి రాజధానిగా భావించారు. కళత్ యొక్క బ్రహ్మదత్త రాజాకు అర్హత్ ఖేరు తేరుడు సేకరించిన మరియు సమర్పించిన బౌద్ధ గైన దంత. ఈ ప్రదేశంలో బ్రహ్మ దత్త కళింగ రాజా బౌద్ధ జ్ఞాన దక్తపై ఒక స్మారక చిహ్నాన్ని నిర్మించారు, కాబట్టి ఈ స్థలాన్ని దంతపురి అని పిలుస్తారు.



# శుభ్‌మన్‌గిల్‌కు ఐసీసీ ‘ప్లేయర్ ఆఫ్ ది మంత్’ అవార్డు




టీమిండియా టెస్టు కెప్టెన్ శుబ్మన్ గిల్ కు అంతర్జాతీయ క్రికెట్ మండలి అవార్డు లభించింది. జూలై నెలకు గానూ అతడు ‘ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు గెలుచుకున్నాడు. ఇటీవల ఇంగ్లండ్తో జరిగిన ఆండర్సన్– టెండుల్కర్ ట్రోఫీ సిరీస్లో అదరగొట్టడం ద్వారా గిల్కు ఈ గౌరవం దక్కింది.

**భారీ డబుల్ సెంచరీ**

ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా భారత టెస్టు జట్టు కెప్టెన్గా యువ క్రికెటర్ శుబ్మన్ గిల్ పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో లీడ్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో శతక్కొట్టి (147)న ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. బర్మింగ్హామ్లో ఏకంగా భారీ డబుల్ సెంచరీ (269), సెంచరీ (161) సాధించి ఈ వేదికపై భారత్కు తొలి గెలుపు అందించాడు.అంతేకాకుండా.. మాంచెస్టర్లో జరిగిన నాలుగో టెస్టులో మరోసారి శతకం (103) బాది ఈ మ్యాచ్ను టీమిండియా డ్రా చేసుకోవడంలో గిల్ తన వంతు పాత్ర పోషించాడు. ఇక ఆఖరిదైన ఐదో టెస్టులో బ్యాటర్గా విఫలమైనా.. కెప్టెన్గా విజయం సాధించి.. సిరీస్ను 2–2తో సమం చేయగలిగాడు.

**754 పరుగులు :** ఇక ఇంగ్లండ్తో ఓవరాల్గా ఐదు టెస్టుల సిరీస్లో శుబ్మన్ గిల్.. పది ఇన్నింగ్స్లో కలిపి 754 పరుగులు సాధించాడు. ఈ క్రమంలో జూలై నెలకు గానూ ‘ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్’ అవార్డుకు అతడు నామినేట్ అయ్యాడు. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, సౌతాఫ్రికా ఆల్రౌండర్ వియాన్ ముల్డర్ నుంచి గట్టి పోటీ ఎదుర్కొన్న గిల్.. ఎట్టకేలకు వీరిద్దరిని అధిగమించి అవార్డును సొంతం చేసుకున్నాడు.

**నాలుగోసారి.. అత్యంత మధురమైన క్షణం అదే**

కాగా 25 ఏళ్ల గిల్ ఈ పురస్కారం అందుకోవడం ఇది నాలుగోసారి. ఈ నేపథ్యంలో గిల్ స్పందిస్తూ.. “జూలై నెలకు గానూ ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు అందుకోవడం గొప్పగా అనిపిస్తోంది. ఈసారి టీమిండియా టెస్టు కెప్టెన్ హోదాలో.. నా ప్రదర్శనకు గానూ ఈ పురస్కారం అందుకోవడం ఇంకా సంతోషంగా ఉంది.బర్మింగ్హామ్లో డబుల్ సెంచరీ సాధించడం ఇంగ్లండ్ పర్యటన మొత్తంలో నాకు అత్యంత మధురమైన క్షణం. ఇంగ్లండ్ గడ్డ మీద కెప్టెన్గా జట్టును ముందుకు నడిపించడం గొప్ప అనుభవం. ఇరుజట్లు అద్భుత పోరాట పటిమ కనబరిచాయి.నాకు ఈ అవార్డు దక్కేలా చేసిన జ్యూరీ మెంబర్లకు ధన్యవాదాలు. అదే విధంగా.. సిరీస్ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన నా సహచర ఆటగాళ్లకు శుభాకాంక్షలు. దేశం కోసం మరింత గొప్పగా ఆడేందుకు నేను ఎదురుచూస్తున్నాను” అని గిల్ ఉద్వేగపూరిత వ్యాఖ్యలు చేశాడు. కాగా ఐసీసీ ఓటింగ్ అకాడమీతో పాటు ఆన్లైన్ ద్వారా వచ్చే అభిమానుల ఓట్ల ఆధారంగా ‘ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్’ అవార్డు విజేతను నిర్ణయిస్తారు.

# ఆసీస్ గడ్డపై చరిత్ర సృష్టించిన డెవాల్డ్ బ్రెవిస్

విధ్వంసకర బ్యాటింగ్తో ‘బేబీ ఏబీడీ’గా పేరొందిన డెవాల్డ్ బ్రెవిస్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాతో రెండో టీ20 సందర్భంగా.. ఆసీస్ దిగ్గజం షేన్ వాట్సన్ పేరిట ఉన్న ప్రపంచ రికార్డును బద్దలు కొట్టాడు. అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్లో కంగారూ గడ్డపై అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా నిలిచాడు.

**పరుగుల విధ్వంసం**

కాగా మూడు టీ20లు, మూడు వన్డేల సిరీస్లు ఆడేందుకు ఆస్ట్రేలియాకు వెళ్లింది సౌతాఫ్రికా టీమ్. ఇందులో భాగంగా తొలుత పొట్టి సిరీస్ మొదలుకాగా.. మొదటి టీ20లో ఆతిథ్య ఆసీస్ గెలిచింది. ఈ క్రమంలో ఇరుజట్ల మధ్య మంగళవారం నాటి రెండో టీ20లో డెవాల్డ్ బ్రెవిస్ పరుగుల విధ్వంసం సృష్టించాడు.కేవలం 41 బంతుల్లోనే శతకం సాధించిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. మొత్తంగా 56 బంతులు ఎదుర్కొని 12 ఫోర్లు, ఎనిమిది సిక్సర్ల సాయంతో 125 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ క్రమంలో డెవాల్డ్ బ్రెవిస్ తన పేరిట పలు రికార్డులు లిఖించుకున్నాడు.

**వాట్సన్‌ప్రపంచ రికార్డు బద్దలు**

ఆస్ట్రేలియా గడ్డ మీద అంతర్జాతీయ టీ20లలో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాళ్లు

1. డెవాల్డ్ బ్రెవిస్ (సౌతాఫ్రికా)– ఆస్ట్రేలియాపై 2025లో డార్విన్ వేదికగా 125 పరుగులు నాటౌట్
2. షేన్ వాట్సన్ (ఆస్ట్రేలియా)– టీమిండియాపై 2016లో సిడ్నీ వేదికగా 124 నాటౌట్
3. గ్లెన్ మాక్స్వెల్ (ఆస్ట్రేలియా)– వెస్టిండీస్పై 2024లో అడిలైడ్ వేదికగా 120 నాటౌట్.

తొలి ప్లేయర్గా అరుదైన రికార్డులు

సౌతాఫ్రికా తరఫున పురుషుల అంతర్జాతీయ టీ20లలో అత్యంత పిన్న వయసులో శతకం బాదిన క్రికెటర్గా డెవాల్డ్ బ్రెవిస్. 22 ఏళ్ల 105 రోజుల వయసులో ఈ ఘనత సాధించాడు. అంతకు ముందు ఈ రికార్డు రిచర్డ్ లెవి (24 ఏళ్ల 36 రోజులు) పేరిట ఉండేది.??ఆస్ట్రేలియాపై టీ20లలో ఫాస్టెస్ట్ సెంచరీ సాధించిన ఆటగాడిగా డెవాల్డ్ బ్రెవిస్. 2018లో మార్టిన్ గప్టిల్ 49 బంతుల్లో సెంచరీ చేయగా.. బ్రెవిస్ 41



బంతుల్లోనే ఈ ఫీట్ అందుకున్నాడు.సౌతాఫ్రికా తరఫున పరుషుల టీ20 క్రికెట్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా బ్రెవిస్ రికార్డు. గతంలో ఫాఫ్ డుప్లెసిస్ (119) వెస్టిండీస్పై 2015లో ఈ ఘనత సాధించాడు. ??మెన్స్ టీ20 క్రికెట్లో ఆస్ట్రేలియాపై ఓ మ్యాచ్లో అత్యధిక సిక్సర్లు బాదిన సౌతాఫ్రికా ప్లేయర్గా డెవాల్డ్ బ్రెవిస్. 2016లో ఫాఫ్ డుప్లెసిస్, 2023లో డొనావన్ ఫెరీరా ఐదేసి సిక్సర్లు బాదగా.. తాజాగా బ్రెవిస్ 8 సిక్సర్లు బాదడం విశేషం.

# టీమిండియా కొత్త హెడ్ కోచ్‌గా ఖాలిద్ జమీల్

మిడ్ఫీల్డర్గా భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఖాలిద్ జమీల్ తదనంతరం కోచ్గా క్లబ్ జట్లపై ప్రభావం చూపాడు. అరకొర నిధులతో సరిపెట్టినా జట్టును మేటిగా నిలిపేందుకు గట్టి ప్రయత్నమే చేశాడు. అలా తక్కువ బడ్జెట్లో విజయవంతమైన కోచ్గా నిరూపించుకున్నాడు. అందుబాటులో ఉన్న రూ. 2 కోట్ల నిధులతో 2016–17 సీజన్ ఐలీగ్లో ఐజ్వాల్ ఫుట్బాల్ క్లబ్ (ఎఫ్సీ)ని విజేతగా నిలబెట్టాడు. అదే విధంగా.. మోహన్ బగాన్, ఈస్ట్ బెంగాల్, ముంబై ఎఫ్సీ, నార్త్ఈస్ట్ యునైటెడ్, జంషెడ్పూర్ ఎఫ్సీ క్లబ్లకు కోచ్గా సేవలందించాడు. ఇక ఐఎస్ఎల్లో నార్త్ఈస్ట్ యునైటెడ్ ప్లేఆఫ్కు చేర్చిన తొలి భారత కోచ్గా జమీల్దే ఘనత! తాజాగా మనొలో (స్పెయిన్) స్థానంలో భారత హెడ్ కోచ్గా నియమితుడైన 49 ఏళ్ల ఖాలిద్ తొలిసారిగా ఓ అంతర్జాతీయ జట్టుకు సేవలందించేందుకు సిద్ధమయ్యాడు.

**జమీల్కు కలిసొచ్చిందిలా :** చాలా ఏళ్లుగా క్లబ్, ఫ్రాంచైజీ జట్లకు కోచింగ్ ఇచ్చిన ఖాలిద్ జమీల్కు ఇదే తొలి అంతర్జాతీయ స్థాయి నియామకం. అయితే ఇదేమీ గాలివాటంగా రాలేదు. ఇండియా లీగ్ (ఐ%–%లీగ్)లో ప్లేయర్గా విజయవంతమయ్యాడు. 2005లో మహీంద్ర యునైటెడ్ విజేత జట్టు సభ్యుడైన జమీల్ తదనంతరం మేనేజర్గా ఐజ్వాల్ ఎఫ్సీ తరఫున కమాల్ చేశాడు. ఐజ్వాల్ను విజేతగా నిలబెట్టడంలో కీలకపాత్ర ఖాలిద్దే!

కేవలం పరిమిత నిధులతోనే తక్కువ బడ్జెట్లోనే జట్టును విజయపథాన నిలిపాడు. ఆ తర్వాత ముంబై ఎఫ్సీకి కోచ్గా వెళ్లాడు. తదనంతరం ఐఎస్ఎల్లో నార్త్ఈస్ట్ యునైటెడ్ను సెమీఫైనల్ చేర్చిన కోచ్గా పేరు తెచ్చుకున్నాడు. జంషెడ్పూర్ ఎఫ్సీ కోచ్గాను పనిచేశాడు. టైటిళ్లు సాధించకపోయిన జట్టును సానబెట్టిన తీరుతో ఏఐఎఫ్ఎఫ్ ‘కోచ్ ఆఫ్ ద ఇయర్’గా రెండు సీజన్లపాటు అవార్డు గెలుచుకున్నాడు. ఇవన్నీ కూడా టీమిండియా కోచ్ అయ్యేందుకు సోపానంలా పనిచేశాయి.

అద్భుతాలు కాదు... కానీ!

ఇప్పటికిప్పుడు జమీల్ నుంచి అద్భుతాలను ఆశించడమంటే అది అత్యాశే అవుతుంది. అయితే ఆచరణీయ సాధన సంపత్తితో జట్టును తీర్చిదిద్దుతాడని గత ఫలితాలను బట్టి చెప్పొచ్చు. స్వయంగా ప్లేయర్ అయిన ఖాలిద్ జట్టు లోటుపాట్లపై తక్షణం విశ్లేషించగలడు. డిఫెన్స్ వైఫల్యంతో ఇటీవల దిగువ ర్యాంక్ జట్లతోనూ ఓడిన భారత్ జట్టును ఓ మెట్టుపైనే నిలబెట్టేందుకు తన వంతు కృషి చేయగలడు. డిఫెన్స్, ఫార్వర్డ్లపై తనకున్న అపారమైన అనుభవం జట్టుకు మేలు చేస్తుంది.ముఖ్యంగా ఆటగాళ్లపై వ్యక్తిగత శ్రద్ధ పెట్టి తీర్చిదిద్దే సామర్థ్యం అతనిలో ఉంది. సీనియర్లు, యువ ఆటగాళ్లను సమన్వయం చేసుకుంటూ ఫలితాలు సాధించే నైపుణ్యం జమీల్లో ఉంది. కానీ ఇవన్నీ కూడా ఒక్క సిరీస్తో, ఒక్క ఏడాదితో జరిగేది కాదు. అఖిల భారత ఫుట్బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) కొత్త కోచ్కు తగినంత సమయం ఇవ్వాలి. దీర్ఘకాలిక లక్ష్యాలు చేరాలంటే మాత్రం ప్రణాళికబద్ధంగా శ్రమించాలి. కాబట్టి కోచ్గా కుదిరేందుకు, జట్టును మార్చేందుకు కచ్చితంగా సమయం పడుతుంది.

**పెను సవాళ్లకు సిద్ధం** : భారత కోచ్ పదవి కోసం సుమారు 170 మంది పోటీపడ్డారు. వీరిలో పేరున్న విదేశీ కోచ్లు కూడా ఉన్నారు. వారందరిని వెనక్కినెట్టిన ఖాలిద్ జమీల్ కొత్త హెడ్ కోచ్ అయ్యాడు. 2011%–%2012 తర్వాత స్వదేశీ కోచ్ ఈ బాధ్యతలు చేపట్టాడు. ఆ వెంటనే జమీల్ ముందున్న సవాళ్లపై దృష్టి పెట్టాడు. ఈ నెలలోనే సీఏఎఫ్ఏ నేషన్స్ కప్ జరుగనుంది. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 8 వరకు జరిగే టోర్నీతో టీమిండియాకు అతని కోచింగ్ మొదలవుతుంది.తజికిస్తాన్తో జరిగే తొలిపోరులో భారత్ సాధించే సానుకూల ఫలితం అతన్ని ఆత్మవిశ్వాసంతో నడిపించనుంది. ఇటీవల హాంకాంగ్ చేతిలో 0%–%1తో ఓడిపోయిన భారత్... 2027 ఆసియా కప్ రేసులో ఉండాలంటే సింగపూర్తో తదుపరి జరిగే మ్యాచ్లో కచ్చితంగా గెలవాల్సి ఉంది. తద్వారా ‘ఫిఫా’ ర్యాంకింగ్స్లో భారత్



ఎగబాకేందుకు అవకాశముంటుంది. ఇంటాబయటా జరిగే ఫ్రెండ్లీ మ్యాచ్లు, ఆసియా క్వాలిఫికేషన్ పోటీల్లో భారత్ రాణించాలంటే వెంటనే చేయాల్సింది సమీక్ష ఆ తర్వాతే సన్నద్ధతపై పూర్తి అవగాహన వస్తుంది.

**తన శిష్యులకు కలిసొచ్చేనా...**

సుదీర్ఘ కాలంపాటు క్లబ్, ఫ్రాంచైజీ జట్లతో ఉన్న అనుబంధంతో ఎంతో మంది శిష్యులు జతయ్యారు. వీరిలో అపూయా రాల్తే, సందేశ్ జింగాన్, మో సనన్లతో ఖాలిద్కు చక్కని బంధమేర్పడింది. ఇప్పుడు వీరందరికి అనుకూలమైన కోచ్ రావడం కాస్త అనుకూలించనుంది. నార్త్ఈస్ట్, జంషెడ్పూర్, ముంబై ఎఫ్సీ ఇలా క్లబ్ జట్లలో విశేషంగా రాణించిన వారికి తప్పకుండా భారత జట్టులో చోటు లభిస్తుంది. సీనియర్లతో పాటు యువ ఆటగాళ్లకు స్వేచ్ఛనిచ్చే కోచ్ వల్ల తప్పకుండా కుర్రాళ్లకు కలిసిరానుంది. భారత జట్టు కోసం తన దృష్టిలో ఉన్న కోర్ గ్రూప్ ప్లేయర్లను సానబెడతాడనడంలో ఎలాంటి అతిశయోక్తి ఉండదు. తద్వారా జమీల్ జట్టులో తన ‘మార్క్’ చూపించే ప్రయత్నమైతే గట్టిగానే చేస్తాడు.

# 19 నుంచి 64వ సుబ్రతో కప్ ఫుట్‌బాల్‌టోర్నీ

ఆగస్టు 19న ఇక్కడ ప్రారంభమయ్యే 64వ సుబ్రతో కప్లో నాలుగు అంతర్జాతీయ జట్లు సహా మూడు విభాగాల్లో మొత్తం 106 జట్లు గౌరవాల కోసం పోటీపడతాయి. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్లో జూనియర్ బాలురు జూనియర్ బాలికలు మరియు సబ్–జూనియర్ బాలురు అనే మూడు విభాగాల్లో ఆటగాళ్ళు పోటీపడతారు. ఎయిర్ ఫోర్స్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో సుబ్రతో ముఖర్జీ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 25 వరకు ఢిల్లీ %చీజ=% మరియు బెంగళూరులోని వేదికలలో జరుగుతుంది. “శ్రీలంక మరియు నేపాల్ నుండి అంతర్జాతీయ జట్లు పాల్గొంటాయి, ఇది టోర్నమెంట్ యొక్క ప్రపంచ పరిధి మరియు పెరుగుతున్న స్థాయి గురించి చాలా చెబుతుంది” అత్యంత డిమాండ్ ఉన్న ఇంటర్–స్కూల్ టోర్నమెంట్లలో ఒకటిగా మారింది.ఈ టోర్నమెంట్ ఆగస్టు 19న ఢిల్లీ %చీజ=%లో జూనియర్ బాలికల విభాగంలో ప్రారంభమవుతుంది, ఆ తర్వాత సెప్టెంబర్ 2 నుండి బెంగళూరులో సబ్–జూనియర్ బాలుర విభాగంలో పోటీలు జరుగుతాయి. జూనియర్ బాలుర విభాగంలో పాల్గొనే చివరి దశ సెప్టెంబర్ 16 నుండి ఢిల్లీ %చీజ=%లో ప్రారంభమవుతుంది.ఢిల్లీ చీజ=లో, అంబేద్కర్ స్టేడియం, తేజస్ ఫుట్బాల్ గ్రౌండ్, సుబ్రోటో పార్క్ ఫుట్బాల్ గ్రౌండ్ మరియు పింటో పార్క్ ఫుట్బాల్ గ్రౌండ్లలో మ్యాచ్లు జరుగుతాయి. బెంగళూరులో, ఎయిర్ ఫోర్స్ స్కూల్ జలహల్లి, ఎయిర్ ఫోర్స్ స్కూల్ యలహంక మరియు %నా% ట్రైనింగ్ కమాండ్ ఫుట్బాల్ గ్రౌండ్లలో మ్యాచ్లు జరుగుతాయి.పాల్గొనే 106 జట్లు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మరియు విద్యా సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తాయి, అలాగే నాలుగు అంతర్జాతీయ జట్లు ఉంటాయి. మూడు విభాగాలలో 200 కంటే ఎక్కువ మ్యాచ్లు ఆడటానికి షెడ్యూల్ చేయబడింది.బెంగళూరులో సబ్–జూనియర్ బాలుర విభాగానికి న్యాయమైన ఆట మరియు పారదర్శకతను నిర్ధారించడానికి వయో నిర్ధారణ పరీక్ష నిర్వహించబడుతుంది.”ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ మార్గదర్శకాల ప్రకారం అని ఎయిర్ మార్షల్ ఎస్ శివకుమార్ విలేకరులతో అన్నారు.”యువ ప్రతిభను పెంపొందించడం అనే మా అంతిమ లక్ష్యాన్ని మేము కొనసాగిస్తున్నందున, ఈ టోర్నమెంట్ పాఠశాల పిల్లలు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, బహిర్గతం పొందడానికి మరియు సీనియర్–స్థాయి ఫుట్బాల్లో పురోగతికి సిద్ధం కావడానికి ఒక ఆదర్శవంతమైన వేదికను అందిస్తుంది.” “ఇండియన్ టైగర్స్ అండ్ టైగ్రెస్సెస్” ప్రతిభ గుర్తింపు ప్రచారంలో భాగంగా, జర్మనీలో అధునాతన శిక్షణ కోసం టోర్నమెంట్ సమయంలో ఏడుగురు క్రీడాకారులను ఎంపిక చేస్తారు.భారతీయ మహిళా ఫుట్బాల్ క్రీడాకారిణి దలీమా చిబ్బర్ ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరయ్యారు.”నా ప్రయాణం 2011లో ఇక్కడే ప్రారంభమైంది మరియు దీనిలో భాగం కావడం నాకు అదృష్టం మరియు ఇక్కడ కూర్చున్న జీవితం నాకు పూర్తి వృత్తంలోకి వచ్చింది” అని ఆమె అన్నారు.”మనం బంగారు భవిష్యత్తు వైపు పయనిస్తున్నాము. ఇటీవల,



మా ఖ20 జట్టు కూడా ఆసియా కప్కు అర్హత సాధించింది. ఇది ప్రతి దేశం ఆడే క్రీడ, మనం సరైన దిశలో అడుగులు వేస్తున్నాము మరియు మనం విజయం సాధించడం కాలానికి సంబంధించిన విషయం.” 1960లో మొదట జరిగిన ఈ టోర్నమెంట్ను భారతదేశంలో గ్రాస్రూట్ ఫుట్బాల్ను ప్రోత్సహించడానికి ఎయిర్ మార్షల్ సుబ్రోతో ముఖర్జీ రూపొందించారు. దశాబ్దాలుగా, ఇది దేశంలో అత్యంత డిమాండ్ ఉన్న ఇంటర్–స్కూల్ టోర్నమెంట్లలో ఒకటిగా మారింది.ఈ టోర్నమెంట్ ఆగస్టు 19న ఢిల్లీ %చీజ=%లో జూనియర్ బాలికల విభాగంలో ప్రారంభమవుతుంది, ఆ తర్వాత సెప్టెంబర్ 2 నుండి బెంగళూరులో సబ్–జూనియర్ బాలుర విభాగంలో పోటీలు జరుగుతాయి. జూనియర్ బాలుర విభాగంలో పాల్గొనే చివరి దశ సెప్టెంబర్ 16 నుండి ఢిల్లీ %చీజ=%లో ప్రారంభమవుతుంది.ఢిల్లీ చీజ=లో, అంబేద్కర్ స్టేడియం, తేజస్ ఫుట్బాల్ గ్రౌండ్, సుబ్రోటో పార్క్ ఫుట్బాల్ గ్రౌండ్ మరియు పింటో పార్క్ ఫుట్బాల్ గ్రౌండ్లలో మ్యాచ్లు జరుగుతాయి. బెంగళూరులో, ఎయిర్ ఫోర్స్ స్కూల్ జలహల్లి, ఎయిర్ ఫోర్స్ స్కూల్ యలహంక మరియు %నా% ట్రైనింగ్ కమాండ్ ఫుట్బాల్ గ్రౌండ్లలో మ్యాచ్లు జరుగుతాయి.పాల్గొనే 106 జట్లు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మరియు విద్యా సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తాయి, అలాగే నాలుగు అంతర్జాతీయ జట్లు ఉంటాయి. మూడు విభాగాలలో 200 కంటే ఎక్కువ మ్యాచ్లు ఆడటానికి సబ్–జూనియర్ బాలురు అనే మూడు విభాగాల్లో ఆటగాళ్ళు పోటీపడతారు. ఎయిర్ ఫోర్స్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో సుబ్రతో ముఖర్జీ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 25 వరకు ఢిల్లీ మరియు బెంగళూరులోని వేదికలలో జరుగుతుంది. “శ్రీలంక మరియు నేపాల్ నుండి అంతర్జాతీయ జట్లు పాల్గొంటాయి, ఇది టోర్నమెంట్ యొక్క ప్రపంచ పరిధి మరియు పెరుగుతున్న స్థాయి గురించి చాలా చెబుతుంది” అత్యంత డిమాండ్ ఉన్న ఇంటర్–స్కూల్ టోర్నమెంట్లలో ఒకటిగా మారింది.ఈ టోర్నమెంట్ ఆగస్టు 19న ఢిల్లీ %చీజ=%లో జూనియర్ బాలికల విభాగంలో ప్రారంభమవుతుంది,షెడ్యూల్ చేయబడింది.బెంగళూరులో సబ్–జూనియర్ బాలుర విభాగానికి న్యాయమైన ఆట మరియు పారదర్శకతను నిర్ధారించడానికి వయో నిర్ధారణ పరీక్ష నిర్వహించబడుతుంది.”ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ మార్గదర్శకాల ప్రకారం ఈ సంవత్సరం మేము అస్థిపంజరం వయస్సు–నిర్ధారణ పరీక్షను నిర్వహిస్తాము” అని ఎయిర్ మార్షల్ ఎస్ శివకుమార్ అన్నారు.

గత ఎడిషన్లో, జూనియర్ బాలుర విభాగంలో టిజి ఇంగ్లీష్ స్కూల్, బిష్ణుపూర్ (మణిపూర్) ఛాంపియన్లుగా నిలిచింది. మదర్ ఇంటర్నేషనల్ స్కూల్, రాంచీ (జార?ండ్) జూనియర్ బాలికల విభాగంలో తమ టైటిల్ను నిలబెట్టుకోగా, నోన్గిరి ప్రెస్బిటేరియన్ సెకండరీ స్కూల్, మేఘాలయ బెంగళూరులో సబ్–జూనియర్ బాలుర ట్రోఫీని గెలుచుకుంది.

## వన్డే ప్రపంచకప్‌తో ఐసీసీ ట్రోఫీ నిరీక్షణ ముగించాలన్న హర్మన్‌ప్రీత్ కౌర్




ముంబయి: వన్డే ప్రపంచకప్ నెగ్గి ఐసీసీ ట్రోఫీ కోసం నిరీక్షణకు తెరదించుతామని భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్ తెలిపింది. సోమవారం ప్రపంచకప్ ట్రోఫీని ముంబయిలో ఆవిష్కరించిన సందర్భంగా హర్మన్ప్రీత్ ఈ వాఖ్యలు చేసింది. ఐసీసీ ఛైర్మన్ జై షా, మాజీ ఆల్రౌండర్ యువరాజ్సింగ్, మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్లతో పాటు భారత మహిళల క్రికెట్ జట్టు సభ్యులు స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హర్మన్ మాట్లాడుతూ.. ప్రపంచకప్నకు ముందు టైటిల్ ఫేవరెట్ ఆస్ట్రేలియాతో సిరీస్ భారత జట్టు ప్రదర్శనపై స్పష్టత ఇస్తుందని చెప్పింది. భారత మహిళల జట్టు వన్డేలు, టీ20ల్లో ప్రపంచకప్ విజయానికి దగ్గరగా వెళ్లినప్పటికీ.. ఇప్పటి వరకు ఐసీసీ ట్రోఫీని గెలుచుకోలేదు. 2017లో ఇంగ్లాండ్లో జరిగిన ప్రపంచకప్లో భారత్ రన్నరప్గా నిలిచింది. సెప్టెంబరు 30 నుంచి నవంబరు 2 వరకు జరిగే వన్డే ప్రపంచకప్నకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. అంతకుముందు సెప్టెంబరు 14 నుంచి 20 వరకు మూడు మ్యాచ్ల వన్డే సిరీస్ కోసం భారత్లో ఆసీస్ పర్యటించనుంది. “భారతీయులంతా ఎదురుచూస్తున్న ఆ అడ్డంకిని మేం బద్దలు కొట్టాలనుకుంటున్నాం. ప్రపంచకప్ల ఎల్లప్పుడూ ప్రత్యేకమే. యువరాజ్ను చూసినప్పుడల్లా నాకు చాలా ప్రేరణ లభిస్తుంది. ఆసీస్తో ఆడటం ఎప్పుడూ సవాల్తో కూడుకున్నదే. వారితో వన్డే సిరీస్ మాకెంతో ఆత్మవిశ్వాసాన్నిసుంని ఆశిస్తున్నా. శిక్షణ శిబిరాల్లో చాలా కష్టపడుతున్నాం. ఫలితాలు అందుకు నిదర్శనం. 2017 ప్రపంచకప్ సెమీస్లో ఆసీస్తో ఆడిన మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ (171) నాతో సహా మహిళల క్రికెట్కు ఎంతో ప్రత్యేకం. ఆ ఇన్నింగ్స్ తర్వాత చాలా విషయాలు మారిపోయాయి. ఫైనల్లో ఓడిపోయి భారత్కు తిరిగొచ్చినా మాకు ఘన స్వాగతం లభించింది. అభిమానులు ఎంతగానో ఉత్సాహపరిచారు” అని హర్మన్ వివరించింది.

స్థాయిని పెంచే టోర్నీ: మరో 50 రోజుల్లో ప్రారంభంకానున్న మహిళల వన్డే ప్రపంచకప్కు సన్నాహాలు జోరుగా సాగుతున్నాయని ఐసీసీ ఛైర్మన్ జై షా తెలిపాడు. “ఐసీసీ ప్రపంచకప్– 2025 భారత్కు తిరిగి రావడం మహిళల క్రికెట్లో ముఖ్యమైన ఘట్టం. ప్రపంచ మహిళల క్రికెట్ స్థాయిని మరింతగా పెంచే నిజమైన టోర్నీ ఇది. మరో 50 రోజుల్లో టోర్నీ ప్రారంభంకానున్న నేపథ్యంలో సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. అన్ని వైపులా ఉత్సాహం పెరుగుతోంది. సవాల్కు సిద్ధమవుతున్న అన్ని జట్లకు శుభాకాంక్షలు” అని జై షా పేర్కొన్నాడు.

## జాతీయ క్రీడా పరిపాలనా బిల్లుకు లోక్‌సభఆమోదం




జాతీయ క్రీడా పరిపాలనా బిల్లు–2025 కి లోక్సభ సోమవారం ఆమోదం తెలిపింది. అదే విధంగా.. జాతీయ యాంటీ–డోపింగ్ (సవరణ) బిల్లుకు కూడా ఈరోజే ఆమోదం లభించింది. అయితే, విపక్షాలు మాత్రం ఇందుకు సహకరించలేదు. అయినప్పటికీ నిరసనల నడుమే క్రీడా పరిపాలనా బిల్లుకు ఆమోదం లభించింది.ఈ సందర్భంగా కేంద్ర క్రీడా శాఖా మంత్రి మన్సుఖ్ మాండవీయ సభలో మాట్లాడుతూ.. “స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత క్రీడా రంగంలో ప్రవేశపెట్టిన అతిపెద్ద సంస్కరణ ఇది. జవాబుదారీతనం తీసుకురావడం ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుతుంది. క్రీడా సమాఖ్యలన్నీ అత్యుత్తమంగా పరిపాలన చేసేందుకు ఇది తోడ్పడుతుంది” అని పేర్కొన్నారు.స్పోర్ట్స్ ఎకోసిస్టమ్లో దీనికి అత్యంత ప్రాముఖ్యత ఉంటుందన్న మాండవీయ.. దురదృష్టవశాత్తూ ప్రతిపక్షాలు ఈ బిల్లు ఆమోదంలో పాలు పంచుకోలేకపోయాయన్నారు. “1975లో మేము ఈ బిల్లుకు సంబంధించి తొలి డ్రాఫ్ట్ తయారుచేశాము. కానీ క్రీడలు కూడా వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజకీయ రంగు పులుముకున్న కారణంగా ఇది సాధ్యం కాలేదు.అయితే, కొంతమంది మంత్రులు ఈ బిల్లును ప్రవేశపెట్టగలిగారు కానీ.. దీనికి ఆమోదం లభించేలా చేయలేకపోయారు. 2011లో మనకు జాతీయ స్పోర్ట్స్ కోడ్ వచ్చింది. దానిని బిల్లుగా మార్చేందుకు మేము కృషి చేశాం.అనంతరం క్యాబినెట్లో చర్చల్లో భాగంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అందుకే ఇది పార్లమెంట్ వరకు చేరుకోలేకపోయింది. ఏదేమైనా నేసషల్ స్పోర్ట్స్ బిల్ గవర్నెన్స్ బిల్ ఒక సంచలనాత్మక మార్పునకు నాంది.అతి పెద్దదైన మన దేశంలో ఒలింపిక్స్లో, అంతర్జాతీయ స్థాయిలో స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోవడం నిజంగా విచారకరం. క్రీడా రంగ సామర్థ్యాన్ని పెంచడానికి ఈ బిల్లు దోహదం చేస్తుంది” అని మన్సుఖ్ మాండవీయ చెప్పుకొచ్చారు.కాగా క్రీడా సంస్థలకు స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే వీలు కల్పించడం నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు ద్వారా సాధ్యమవుతుంది. క్రీడా పరిపాలనా విభాగాన్ని మెరుగుపరచి, ఎవరి పాత్ర ఏమిటన్న అంశాలపై స్పష్టతనివ్వడం ద్వారా ఒలింపిక్స్ వంటి హై ప్రొఫైల్ ఈవెంట్లు నిర్వహించడం కాస్త సులువుగా మారుతుంది. అయితే, అన్నింటికీ మించి ఆటగాళ్లకు సురక్షిత వాతావరణం కల్పించడం.. అంటే.. అన్ని రకాల వేధింపుల నుంచి ఉపశమనం కలిగించడం ఈ బిల్లు ముఖ్య ఉద్దేశం. ఇదిలా ఉంటే.. భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%)కి మాత్రం ఈ బిల్లులో ఉపశమనం లభించింది. బోర్డు వ్యవహారాల గురించి ఆర్టీఐ నుంచి సమాచారం కోరేందుకు మాత్రం అనుమతి ఉండదు. బీసీసీఐ ప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారం తీసుకోవడం లేదు.. కాబట్టి అందుకే ఈ మేరకు మినహాయింపు ఇచ్చారని సమాచారం. అదే విధంగా.. అడ్మినిస్ట్రేటర్లకు ఏజ్ రిలాక్సేషన్ ఇచ్చారు. ఇంటర్నేషనల్ బాడీ అనుమతించినట్లయితే.. 70– 75 ఏళ్ల వ్యక్తులు కూడా క్రీడా సమాఖ్యల ఎన్నికల్లో పాల్గొనవచ్చు.

## రోహిత్, విరాట్ వన్డే భవిష్యత్తుపై గంభీర్ స్పందన



ఇంటర్నెట్ డెస్క్: టీమ్ఇండియా దిగ్గజ క్రికెటర్లైన రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ వన్డే భవిష్యత్తుపై సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది. ఈ విషయంలో టీమ్ఇండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ స్పందనపై కూడా అభిమానులు సామాజిక మాధ్యమాల్లో పలు విశ్లేషణలు చేస్తున్నారు. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే కెరీర్ గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు గౌతమ్ గంభీర్ నేరుగా సమాధానం ఇవ్వలేదు. 2027 వన్డే వరల్డ్ కప్నకు ఇంకా చాలా సమయం ఉందని, అంతకంటే ముందు 2026లో టీ20 వరల్డ్ కప్ ఉందని చెప్పాడు. తమ ముందున్న లక్ష్యం ప్రస్తుతం అదేనన్నాడు. ఫామ్లో ఉండి, పరుగులు చేసినంత వరకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి ఏ ఢోకా లేదని తెలుస్తోంది.టీమ్ఇండియా అక్టోబర్లో ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. తర్వాత నవంబర్లో దక్షిణాఫ్రికాతోనూ మూడు వన్డేల సిరీస్లో పాల్గొననుంది. మొత్తంగా ఈ ఆరు మ్యాచ్లో ప్రదర్శన ఆధారంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ‘వన్డే వరల్డ్ కప్ కంటే ముందు.. టీ20 వరల్డ్ కప్ జరగనుంది. ఇది చాలా పెద్ద టోర్నమెంట్. కాబట్టి మా దృష్టంతా దీని మీదే ఉంది. 2027లో జరగనున్న వన్డే వరల్డ్ కప్నకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. మరో విషయం ఏంటంటే.. సరైన ప్రదర్శనలు చేస్తున్నంత వరకు వయసు అనేది కేవలం సంఖ్య మాత్రమే’ అని గౌతమ్ గంభీర్ పేర్కొన్నాడు.

# ఆర్ నారాయణమూర్తి యూనివర్సిటీ పేపర్ లీక్ - త్రివిక్రమ్ శ్రీనివాస్



స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్ లో ఆర్ నారాయణ మూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం యూనివర్సిటీ (పేపర్ లీక్). ఈ చిత్రం ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా ప్రసాద్ ల్యాబ్‌లో ప్రత్యేకంగా వీక్షించిన స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మీడియా తో మాట్లాడారు. స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ: ఒకమాట మనం ఖచ్చితంగా మాట్లాడాలి ఆ మాట వినపడాలి. అంటే నొక్కబడే గొంతుల గురించి మాట్లాడడానికి ఒక గొంతు ఉంది. ఆ గొంతుఅందరికీ వినపడాలి. అది మనకి నచ్చ వచ్చు నచ్చకపోవచ్చు. దానితో ఏకీభవించొచ్చు ఏకీభవించకపోవచ్చు. కానీ వాళ్ళు మాట్లాడాల్సిన అవసరం వుంది. అది మనం వినాల్సిన అవసరం వుంది. లేకపోతే ఏమీ జరుగుతుంది అంటే ప్రపంచంలో ఏక పక్ష ధోరణి రావడం వలన రాబోయే జనరేషన్స్ చాలా సంకుచితంగా తయారై పోతారు. అందుకని విభిన్నమైన గొంతుకలు విభిన్నమైన అభిప్రాయాలు వీటిల్లోనే బ్యూటీ వుంది. అలాంటి ఒక పార్శ్వం, అలాంటి ఒక అందం ఆర్. నారాయణమూర్తి సొంతం. అది ఆయన తాలూకు శైలి. అది ప్రత్యేకం. ఈ సినిమాకి వచ్చినప్పుడు కూడా నేను ఈ యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా ఎలా వుంది అని చెప్పాలి అంటే కార్డు పడిన వెంటనే రెండున్నర గంటలపాటు సినిమా చూడాలా అని భయపడ్డాను. ఎందుకంటే కరోనా తరువాత అందరూ కూడా ఏ సినిమా అయిన ఇరవై నిమిషాలు ముప్ఫై నిమిషాలు చూడలేకపోవడం అనే ఒక ఆసహనం లో వుంది ప్రపంచం. అలాంటి సినిమా రెండు గంటలు చూస్తే అలా పరిగెత్తుకెళిపోయింది. పేపర్ లీక్ లు యూనివర్సిటీలు లేదంటే కాలేజీ రోజులు నుంచి విద్యాబోధన ఇంగ్లీషులో జరగాలా? తెలుగులో జరగాలా? విద్యార్థులు ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్స్ కోసం వెయిట్ చేయడం, అక్కడ కూడా లంచాలు ఇచ్చిన వాళ్ళకే ఉద్యోగాలు వస్తుంటే మిగతా వాళ్ల తాలూకు స్టూడెంట్స్ నిస్పృహఇందులో ఏది కూడా మనల్ని ఇమిడేట్ గా ఉత్తేజ పరిచే అంశాలు కాదు. ఆలోచింప అంశాలు లేకపోతే నిరాశ పరిచే అంశాలు అయినప్పటికీ కూడా సినిమాని బలంగా పట్టుగా నడిపించారు. నేను అనుకోవడం నారాయణ మూర్తి సిన్సియారిటీ అనుకుంటున్నా. కేవలం మీ సిన్సియారిటీ మూలంగానే దాన్ని మేము దాన్ని మాట అనలేకపోతున్నాము. నారాయణమూర్తి గారిని అందరం ఎందుకు గౌరవిస్తారు అంటే వారి అభిప్రాయం నచ్చే నచ్చకో ఈ రెండు కాదు. ఆయన చెప్పే తీరు. మీ అభిప్రాయాన్ని మీరు ముందుకు తీసుకెళ్లడంలో మీకున్న నిబద్ధత మీకున్న సిన్సియారిటీ దాన్ని మాత్రం ఎవ్వరు ప్రశ్నించలేరు. అది మాత్రం నారాయణ మూర్తి సొంతం. అలాంటి వాటి కోసమే నేను ఇపుడు వచ్చి మీ పక్కన నుంచున్నాను.

# "మ్యానిప్యూలేటర్" ఫస్ట్ లుక్ పోస్టర్



టాలీవుడ్ సినిమా పరిశ్రమ కొత్తవారికి ఎప్పుడు స్వాగతం పలుకుతూ ఉంటుంది. "ఏ స్టార్ ఈజ్ బార్న్" టైటిల్ మార్చి ఇప్పుడు "మ్యానిప్యూలేటర్"గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మ్యానిప్యూలేటర్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను ప్రముఖ దర్శకులు బి.గోపాల్ ఆవిష్కరించారు. వీజే సాగర్ కథ, కథనం, మాటలు, దర్శకత్వం అందిస్తున్న ఈ సిని మాకు సి.రవి సాగర్ వి. జె. సాగర్ నిర్మాణ సారథ్యంలో సి. ఆర్. ప్రొడక్షన్స్, వి జె ఫిల్మ్ ఫ్యాక్టరీ నుంచి తెరకెక్కుతున్న ఈ సినిమా ద్వారా కళ్యాణ్, ప్రియా పాల్, సోఫియా ఖాన్, ఊహ రెడ్డిలను తెలుగు తెరకు పరిచయం చేస్తూన్నారు. క్యారెక్టర్ ఓరియంటెడ్ కాన్సెప్ట్ తో పక్కా కల్ట్ కమర్షియల్ ఎంటర్ టైన్మెంట్ సినిమాగా "మ్యానిప్యూలేటర్" రాబోతోంది. ఈ సందర్భంగా దర్శకుడు బి.గోపాల్ మాట్లాడుతూ... "మ్యానిప్యూలేటర్ టైటిల్ యువతకు కనెక్ట్ అయ్యేలా ఉందని అన్నారు, ఈ సినిమా విజయం సాధించి చిత్ర యూనిట్ సభ్యులందరికి మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను, ప్రస్తుతం కంటెంట్ ఉన్న సినిమాల వైపే ప్రేక్షకులు మొగ్గు చూపిస్తున్నారు, ఈ మ్యానిప్యూలేటర్ సినిమా కూడా అదే వరుసలో ఉంటుందని" అన్నారు. ఈ సినిమాలో దర్శకుడు విజె సాగర్... 43 మంది కొత్త నటీనటులు పరిచయం చేయడం విశేషం. ప్రముఖ సంగీత దర్శకుడు సునీల్ కశ్యప్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాలో మొత్తం 5 డిఫరెంట్ సాంగ్స్ ఉన్నాయి, తనికెళ్ళ శంకర్, వరికుప్పల యాదగిరి, విశ్వనాథ్ ఈ సినిమా కోసం సాహిత్యం అందించారు.

# 'రావు బహదూర్' మెజెస్టిక్ ఫస్ట్ లుక్

సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రతా శిరోద్కర్ జిఎంబి ఎంటర్‌టైన్‌మెంట్, కేరాఫ్ కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య చిత్రాలతో పేరు తెచ్చుకున్న డైరెక్టర్ వెంకటేష్ మహా తాజా చిత్రం 'రావు బహదూర్'ను గర్వంగా ప్రజెంట్ చేస్తున్నారు. వర్సటైల్ యాక్టర్ సత్య దేవ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఎంఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్నాయి. ఇవి తెలుగు సినిమాలోని అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థలు. ఎంఎస్ మూవీస్ ఇంతకుమందు పాన్-ఇం డియా బ్లాక్‌బస్టర్ మేజర్‌లో జిఎంబి ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి పనిచేశాయి, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ విమర్శకుల ప్రశంసలు పొందిన 'క' కి మద్దతు ఇచ్చాయి. రావు బహదూర్ కథ నచ్చి మహేష్‌బాబు, నమ్రత ప్రొడక్షన్‌లోకి వచ్చారు. మంచి కంటెంట్ ఉన్న కథలకు వీరి మద్దతు ఎప్పుడూ వుంటుంది. సక్సెస్ ఫుల్ బ్యానర్స్ కలిసి రావడంతో ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో, అద్భుతమైన ప్రొడక్షన్ విలు వలతో, వరల్డ్ క్లాస్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో రూపొందిస్తున్నారు. రావు బహదూర్ ఓ సైకలాజికల్ డ్రామా. ఓ రాజవంశం నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం, ఎడిటింగ్ వెంకటేష్ మహా. గొప్ప విజువల్స్, భావోద్వేగాలు, చరిత్రా-సంస్కృతి కలిపిన ప్రపంచాన్ని చూపించబోతున్నారు. తెలుగు కథ గ్లోబల్ ఆడియెన్స్ కోసం రెడీ అవుతోంది. రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సత్యదేవ్‌ను అరిస్టోక్రాటిక్ డ్రెస్‌లో, చుట్టూ నెమలి పింఛాలు, తీగలు, చిన్న చిన్న బొమ్మల మధ్య కనిపించడం చాలా క్యూరియాసిటీని పెంచింది. ఆగస్టు 15న థియేటర్స్‌లో "నాట్ ఈవెన్ ఎ టీజర్" అనే స్పెషల్ వీడియో రిలీజ్ అవుతుంది. ఆ తర్వాత ఆగస్టు 18న డిజిటల్‌లో వస్తుంది.



# 'ది ప్యారడైజ్' నుంచి నాని ఫెరోషియస్ అవతార్

నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ గ్లోబల్ యాక్షనర్ 'ది ప్యార డైజ్'లో ఇంతకు ముందు ఎన్నడూ చేయని ఇంటెన్స్ క్యారెక్టర్ చేస్తున్నారు. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్టా త్మక ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. రా స్టేట్మెంట్, రెండు పవర్ ఫుల్ ఫస్ట్-లుక్ పోస్టర్లతో ఈ చిత్రం ఇప్పటికే సంచలనం సృష్టించింది. తాజాగా బిహైండ్ ది సీన్స్ 'స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్' గ్లింప్స్ ని రిలీజ్ చేశారు మేకర్స్. జైల్ బ్యాక్ డ్రాప్ లో సాగే స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్ వీడియోలో, రామోజీ ఫిలిం సిటీలో 15 రోజుల పాటు షూట్ చేసిన పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌కి ఎక్సైటింగ్ గ్లింప్స్ కనిపించాయి. కత్తులు పట్టుకున్న ఖైదీలు చుట్టుముట్టినప్పటికీ, నాని పాత్ర ఒంటరిగా, చేతిలో ఆయుధం లేకుండా, ఏమాత్రం భయపడకుండా, సీట్లో కూర్చొని ధైర్యంగా వారిని సవాలు చేస్తూ కనిపించడం అదిరిపోయింది. రెండు జడలు, ముఖం మీద గాట్లు, రఫ్ టఫ్ లుక్‌తో నాని పవర్ ఫుల్‌గా కనిపించారు. చుట్టూ గందరగోళం జరుగుతున్నా, సీట్లో కూర్చొని, కత్తులు పట్టుకున్న గుంపుని కూల్‌గా గమనించడం ఫెరోషియస్‌గా వుంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల బోల్డ్ విజన్‌ని ఈ వీడియో ప్రజెంట్ చేస్తోంది. క్యారెక్టర్ డిజైన్ నుంచి ప్రతి ఫ్రేమ్ వరకూ తన బ్రిలియన్స్‌ని చూపించారు. సుధాకర్ చెరుకూరి ప్రొడక్షన్ వ్యాల్యూస్ అద్భుతంగా వున్నాయి. సినిమాకి రా, రియలిస్టిక్ టోన్‌ని రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్తుంది. ప్రతి ఫ్రేమ్‌కి థ్రిల్‌ని జోడించి, పల్స్ పెంచే మ్యూజిక్ అందించారు.



# ప్రభాస్ లాంచ్ చేసిన 'సుందరకాండ' ట్రైలర్



హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ' ఆగస్టు 27న విడుదలకు సిద్ధమవుతోంది. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. టీజర్, పాటలు స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ సుందరకాండ ర్యాప్ ట్రైలర్ లాంచ్ చేశారు. ట్రైలర్ హిలేరియస్ ఫన్ లవ్ రైడ్ ని ప్రామిస్ చేసింది. ఓ మిడిల్ ఏజ్ బ్యాచిలర్ తన లైఫ్ పార్ట్‌నర్‌లో ఉండాల్సిన అయిదు క్వాలిటీస్ కోసం సెర్చ్ చేయడం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఈ జర్నీలో అతని కాలేజి డేస్ లవ్ స్టోరీ, ప్రజెంట్ లవ్ స్టోరీ.. ఇలా రెండు ప్రేమకథలతో హిలేరియస్ గా సాగుతుంది. ట్రైలర్‌లో ఈ రెండు టైమ్‌లైన్‌ల మధ్య లవ్ టగ్-ఆఫ్-వార్‌ని ఫన్, మనసుని హత్తుకునే ఎమోషన్‌తో అద్భుతంగా చూపించారు. ర్యాప్ స్టైల్లో కట్ చేసిన ఈ ట్రైలర్ ఫ్రెష్‌గా, సినిమా లైట్-హార్టెడ్ వైబ్‌ని ప్రజెంట్ చేసింది. నారా రోహిత్ కామెడీ టైమింగ్ అదిరిపోయింది. ఆయనకి తోడు నరేశ్, సత్య, వీటీవీ గణేష్, అభినవ్ గోమటం స్క్రీన్ మీద ఎంటర్‌టైన్‌మెంట్ పుష్కలంగా పండించారు. డైరెక్టర్ వెంకటేశ్ రాసిన సీన్‌లు క్రిస్పగా, సిట్యుయేషనల్ కామెడీ, ఎమోషనల్ బీట్స్‌కి స్మార్ట్ బ్యాలెన్స్ చేశాయి. ట్రైలర్ హిలేరియస్‌గా వుంది. ప్రదీప్ ఎం. వర్మ సినిమాటోగ్రఫీ కలర్ ఫుల్‌గా వుంది, లియాన్ జేమ్స్ మ్యూజిక్‌లో రాప్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి స్పె షల్ ఫీల్ ఇచ్చింది. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్యాలిటీలో వున్నాయి. రాజేష్ పెంటకోట ఆర్ట్ డైరెక్టర్‌గా, సందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేశారు.

# 'అన్నపూర్ణ తల్లి బువమ్మ' లాంటి ఆదర్శమైన చిత్రాలు మరెన్నో రావాలి

సముద్ర, శివిక, కుసుమ, సుప్రియ, నవీన్ మట్టా, రోహిల్, ఆదిల్, రూపేష్, కీలక పాత్రధారులుగా తెరకెక్కుతున్న చిత్రం 'అన్నపూర్ణ తల్లి బువమ్మ'. గోరి బ్రదర్స్ మీడియా, బ్లాక్ అండ్ వైట్ మూవీ మార్క్ పతాకాలపై సిరాజ్ ఖాదరన్ గోరి నిర్మిస్తున్నరు. సురేష్ లంకలపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్



పూర్తయింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలినేని శ్రీనివాసరెడ్డి, రాధికాపతి దాస్ ప్రభు, సాయి విజయేందర్ సింగ్ తదితరులు హాజరయ్యారు. బాలినేని శ్రీనివాసరెడ్డి టీమ్ అందరికీ షీల్డ్‌లు అందజేశారు. "అన్నపూర్ణమ్మ అయిన డొక్కా సీతమ్మ గురించి ఇంతకు ముందు ఎవరికీ పెద్దగా తెలీదు. పవన్ కల్యాన్ వల్ల ఆమె పేరు ఇప్పుడు అందరికీ తెలిసింది. ఏ సమయంలో అయిన ఆమె వండి వార్చి వడ్డించేదని చెబుతుంటారు. అలాంటి వ్యకి కథతో సినిమా చేయడం ఆనందంగా ఉంది. ఆంధ్రాలో మధ్యాహ్నం పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం హర్షించదగ్గ విషయం. పవన్‌కల్యాణ్‌గారి స్ఫూర్తితో నేను కూడా ఒంగోలులో డొక్కా సీతమగారి పేరున అన్నదానం మొదలుపెడతారు. ఈ సినిమా విషయానికొస్తే.. ఇలాంటి మంచి వ్యక్తి కథలు జనాలకు తెలియాలి. పవన్‌కల్యాణ్ స్ఫూర్తితో చక్కని సందేశంతో తీసిన ఈ సినిమా విజయవంతం కావాలి. ఇలాంటి ఆదర్శవంతమైన చిత్రాలు నేటి సమాజానికి అవసరం" అని అన్నారు.

# ఆగస్టు 27న 'కన్యా కుమారి'



ప్రముఖ నటి మధు శాలిని ప్రెజెంటర్‌గా రూరల్ లవ్ స్టోరీ "కన్యా కుమారి" చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 27న వినాయక చవితి సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. రిలీజ్ డేట్ పోస్టర్ లో శ్రీచరణ్ గీత్ సైనీని ప్రేమగా ఎత్తుకుంటూ, ఆమె చేతులకు సీతాకోకచిలుక రెక్కలు అలంకరించినట్టుగా డిజైన్ చేయడం ఆకట్టుకుంది. "అన్ ఆర్గానిక్ ప్రేమ కథ" అన్న ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా టీజర్ ఇప్పటికే ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచింది. రిలీజ్ దగ్గరపడటంతో టీమ్ మరింత జోరుగా ప్రమోషన్స్‌కి సిద్ధమవుతోంది. శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్‌లో సహజ వాతావరణంలో నడిచే ఈ లైఫ్ ఫీల్ కథ సినిమాటిక్ టచ్‌తో ఒక కొత్త ఫీల్‌ని అం దించనుంది. రవి నిలమర్తి అందించిన ఆకట్టుకునే సంగీతం, శివ గాజుల, హరి చరణ్ కె అద్భుతమైన సినిమాటో గ్రఫీ, నరేష్ అడుపా ఎడిటింగ్ ఇవన్నీ ఈ ప్రేమకథను మరింత అందంగా మలిచాయి. పల్లె అందాలు, ఆకట్టుకునే ప్రేమకథ, పండుగ వాతావరణంతో కన్యా కుమారి ఈ సీజన్‌లో మనసులను కట్టిపడేయడానికి సిద్ధంగా ఉంది.

# త్రిప్తి డిమ్రీ ఆ తప్పు చేయదు

రణబీర్ కపూర్, సందీప్ వంగ కాంబోలో వచ్చిన 'యానిమల్' సినిమాలో చిన్న పాత్రలో నటించిన త్రిప్తి డిమ్రి ఓవర్ నైట్ స్టార్‌గా నిలిచింది. ఆ సినిమాలో ఉన్నది కొంత సమయం అయినా బోల్డ్ పాత్రలో నటించి గుర్తింపు తెచ్చుకున్న నేపథ్యంలో ఏడాదికి మూడు నాలుగు సినిమాల చొప్పున చేసుకుంటూ దూసుకుపోతుంది. యానిమల్ సినిమాతో వచ్చిన పాపులారిటీతో వరుస సినిమాలు చేస్తున్న త్రిప్తి డిమ్రికి ఆశించిన స్థాయిలో కమర్షియల్ విజయాలు దక్కడం లేదు. ఇప్పటి వరకు యానిమల్ స్థాయి విజయం దక్కలేదు. ఎట్టకేలకు మళ్లీ సందీప్ రెడ్డి వంగ నుంచి త్రిప్తికి పిలుపు వచ్చింది. ప్రభాస్ హీరోగా రూపొందుతున్న స్పిరిట్ సినిమాలో హీరోయిన్‌గా త్రిప్తి డిమ్రిని ఎంపిక చేసినట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. త్వరలో షూటింగ్ ప్రారంభం కాబోతుంది. ధడక్ 2తో నిరాశ పరచిన త్రిప్తి డిమ్రి గత రెండేళ్లుగా త్రిప్తి డిమ్రి చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరుస్తూనే ఉన్నాయి. ఇటీవల వచ్చిన ధడక్2 సినిమా సైతం అంతంత మాత్రమే అన్నట్లుగా నిలిచింది. ఆ సినిమా కాకుండా రోమియో సినిమాతో రాబోతుంది.ఆ సినిమా పైనా ఈమె ఆశలు పెట్టుకుంఉది. కనీసం ఆ సినిమా అయినా ఆకట్టుకుంటుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు ఎంపిక అయిన నేపథ్యంలో త్రిప్తి కొత్తగా ఎక్కువ సినిమాలకు కమిట్ కావడం లేదు. ప్రభాస్ తో సినిమా తర్వాత ఖచ్చితంగా త్రిప్తి మరింత బిజీ కావడం ఖాయం అనే నమ్మకం వ్యక్తం అవుతోంది. అందుకే ఆమె హిందీతో పాటు ఇతర భాషల్లోనూ త్రిప్తి కొత్త సినిమాలకు దూరంగా ఉండాలని చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సూర్య, వెంకీ అట్లూరి కాంబో మూవీ ఈ సమయంలో త్రిప్తి తమిళ్ హీరో సూర్య సినిమాలో నటించేందుకు ఓకే చెప్పింది. వరుస సక్సెస్‌లతో జోరు మీదున్న తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య హీరోగా ఒక సినిమా రూపొందుతోంది. ఆ సినిమాకు విశ్వనాథన్ అండ్ సన్స్ టైటిల్‌ని పరిశీలిస్తున్నట్లు సమాచారం అందుతోంది. త్వరలోనే సినిమా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది విడుదల కాబోతున్న ఈ సినిమాలో హీరోయిన్‌గా మమితా బైజును ఎంపిక చేయడం జరిగింది. ఇప్పటికే షూటింగ్ ప్రారంభం అయింది. త్వరలోనే సినిమా నుంచి కీలక అప్‌డేట్ వస్తుందని మేకర్స్ నుంచి ప్రకటన వచ్చింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో ఈ సినిమా రూపొందుతున్న విషయం తెల్సిందే. స్పిరిట్ సినిమాలో త్రిప్తి డిమ్రి ఇప్పటికే ఒక హీరోయిన్ ఉన్న ఈ సినిమాలో మరో హీరోయిన్‌గా త్రిప్తి డిమ్రి ఎంపిక అయిందనే వార్తలు వస్తున్నాయి. త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా అయితే ఓకే కానీ సెకండ్ హీరోయిన్‌గా సినిమా చేయడం ఏంటి అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. ప్రభాస్ వంటి సూపర్ స్టార్‌తో స్పిరిట్ సినిమాను చేయబోతున్న ఈ అమ్మడు ఎందుకు సూర్య సినిమాకు ఓకే చెప్పింది అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి వరకు త్రిప్తి డిమ్రి ని ఎంపిక చేసినట్లు వెంకీ అట్లూరి లేదా సితార ఎంటర్‌టైన్మెంట్స్ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. కనుక ఈ వార్తల్లో నిజం ఉండక పోవచ్చు అంటున్నారు. ఒక వేళ ఈ సినిమాలో త్రిప్తి నిజంగా ఉంటే ఖచ్చితంగా ఈ నిర్ణయంను చాలా మంది తప్పుబడుతారు. స్పిరిట్ సినిమాలో నటించే ముందు ఇలాంటి చిన్న సినిమాను, సెకండ్ హీరోయిన్ పాత్రను చేయడం అనేది అతి పెద్ద తప్పుడు నిర్ణయం అవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044